THE ANDHRA PATRIKA, MADRAS.



పంచమ ముద్రణము
వెల రు 4-0-0
పోస్టేజి రు 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER DESOPHARAKA K NAGESWARA RAO

317783

దీపావళి ప్రకటన
హింద్ జెబీ బ్రాండ్
పంతాబు నిప్పుపెట్టెలు
ఎరుపు, పచ్చ
ఇంకా, సర్ప్లస్, పూల్ పేపి నిప్పుపెట్టెలకు
మాత్రమే వ్రాయండి.
హింద్ మాచెస్ లిమిటెడ్.,
Telegrams: HIMALL
పో బా నం 88, శివకాశి

Regd No M 1118 | సంపుటం 37. సంచిక నెం 155 | వికృతి సం॥ శ్రావణ బ॥ అష్టమి సోమవారం 4-9-1950 | విడిపత్రిక వెల 1 అణా.

ధరలపెరుగుదలనిరోధానికిభారతప్రభుత్వప్రత్యేకఆర్డినెన్సుఅమలు

జూన్ 15 ధరలేఖాయమైనవనిరిపబ్లిక్ అధ్యక్షునిఉత్తర్వుప్రకటన

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు భవిష్యత్తును నిర్ణయించడానికి కార్యవర్గ చర్చ

ఢిల్లీకి కాంగ్రెసు అధ్యక్షులు డా॥పట్టాభిగారి ప్రయాణ

చెన్నపట్నం, ఆగస్టు 3: ఆంధ్రకాంగ్రెసు కార్యదర్శి తీయ పరిక్షర్త అయిన పాటిల్ గారి నివేదికను చర్చించుటకును, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు భవిష్యత్తును నిర్ణయించుటకును నేడు ఢిల్లీలో జరుగబోవుచున్న కాంగ్రెసు పర్యింగు కమిటీ సమావేశమునకు అధ్యక్షత వహించుటకు కాంగ్రెసు అధ్యక్షులు డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు ఉదయం విమానంలో ప్రయాణమై ఢిల్లీ వెళ్లిరి. పర్యింగు కమిటివారికి రాష్ట్ర కాంగ్రెసుపై ఆరోపణలు గావించి ఢిల్లీకి చేరిన రాయబారవర్గమునకు అధ్యక్షుడు వహించుటకు అల్లూరి సత్యనారాయణరాజుగారు నిన్న రాత్రి విమానంలో ఢిల్లీ వెళ్లిరి. రాష్ట్ర కాంగ్రెసు పక్షమున, రాష్ట్ర కాంగ్రెసుకు వ్యతిరేకముగను పర్యింగు కమిటీకి తమ వాదములను వినిపించ బయలుదేరిన రాయబారవర్గ సభ్యులందరు నేటికి ఢిల్లీ చేరుచున్నారు

పాటిల్ గారు తమ నివేదికలో ఆంధ్రదేశములో జరిగిన ప్రతినిధుల ఎన్నికలు ఏవియూ చెల్లవనియు, బోటీ లేకుండా ఎన్నుకోబడినవారన్న ప్రతినిధుల సందర్భమునగూడా అక్రమములు ఉన్నవనియు, ఎన్నికలు ఎంత అక్రమముగా జరిగినదో తెలుపుటకు, జ్యాతీయల రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి పమత్తుమువలే కర్నూలులో జరిగిన 12 మంది ఎన్నికయూ కాకానుమనియు, తెలిసిఉండిరి విజయవాడలో ఎన్నికల ఉపద్రష్టగా వ్యవహరించిన మహాలక్ష్మిగారు తమపై కొందరు కాంగ్రెసువారి దౌర్జన్యము జేయబడినదనియు, తమ ప్రమేయము లేకుండా తమ ఉత్తర్వులకింద రాష్ట్రకాంగ్రెసు అధికారులు కొన్ని ఉత్తర్వులు జారీచేసినారనియు ఎన్నికలలో భారీ అక్రమములు జరిగెననియు నివేదికను సమర్పించిరి

3 వ పేజీ చూడుడు

ఉల్లంఘించే వ్యాపారస్థులకు కఠినశిక్ష, జరిమానా

ప్రతి దుకాణదారూ సామగ్రి నిల్వ, కిమ్మతులజాబితా ప్రకటించాలని ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2 కొన్నివస్తువుల ధరలను కంట్రోలు చేయునట్టియు, వాటిసరఫరాయిని, పంపకమును కంట్రోలు చేయునట్టియు ఆర్డినెన్సు నొకదానిని నేడు భారతపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాద్ గారు జారీచేసిరి.

ప్రారంభమున ఈ క్రింది వస్తువులు యీ ఆర్డినెన్సు వ్యాప్తి క్రిందికి తీసికొనిరాబడును

ఇనుము మిపహా తక్కిన లోహములు ఇత్తడి, ముడియిత్తడి, ఇత్తడితో చేసిన వస్తువులు దీనిలో చేరియుండును సైకిళ్లు, సైకిళ్ల విడిభాగములు; ఎలెక్ట్రిక్ బల్బులు, కాస్టిక్ సోడా; సోడా ఏష్, తోళ్లు

ప్రారంభమున ఈ క్రింది వస్తువులు యీ ఆర్డినెన్సు వ్యాప్తి క్రిందికి తీసికొనిరాబడును

ఇనుము మిపహా తక్కిన లోహములు ఇత్తడి, ముడియిత్తడి, ఇత్తడితో చేసిన వస్తువులు దీనిలో చేరియుండును సైకిళ్లు, సైకిళ్ల విడిభాగములు; ఎలెక్ట్రిక్ బల్బులు, కాస్టిక్ సోడా; సోడా ఏష్, తోళ్లు

ఈ ఆర్డినెన్సులో పహా జారీయైన ఒక ప్రకటనలో తేలిన మిపహా తక్కిన వస్తువుల గరిష్ఠ ధరలను నిర్ణయించుచున్నది ఈ పరుపుల గరిష్ఠ ధరలు జూన్ 15 తేదీన లేదా జారీయైన యుద్ధమునకు 10 రోజులు పూర్వముండిన ధరలకన్నా హెచ్చుపరచెనని ప్రకటన తెలుపుచున్నది. లోహముల ధరలు త్వరలో ప్రకటితమగును. అవసరమైన యెడల భారత ప్రభుత్వ గజెటు ప్రకటనద్వారా ఈ వస్తువుల పట్టికలో యితర వస్తువులను చేర్చవచ్చును "1950 సం॥పు పరుపుల సప్లయి, ధరల ఆర్డినెన్సు" అనునామమును ఈ ఆర్డినెన్సు వహించుచున్నది. వెంటనే అమలులోనికి వచ్చు ఈ ఆర్డినెన్సు జమ్మూ, కాశ్మీరు మిపహా తక్కిన భారతదేశమున కంటికీర్తించును

ఈ ఆర్డినెన్సు కేంద్ర ప్రభుత్వమునకు ఈ క్రింది అధికారము లొసంగుచున్నది (1) ఉత్పత్తిదారు, లేక వర్తకుడు పుచ్చుకొనదగిన గరిష్ఠధర నిర్ణయము (2) వర్తకుడుగాని, ఉత్పత్తిదారుగాని ఒక కాలమున తనవద్ద నుంచుకొనదగిన ధనము గరిష్ఠ ప్రమాణము లేక ఒక సమయమున ఎవ్వరికైనను అమ్మదగిన పరుపు గరిష్ఠ ప్రమాణము (3) ఈ గరిష్ఠ ప్రమాణముకంటె తనవద్ద యెంత పరుపు యెక్కువగా నున్నదో ప్రకటించవలసిన విధిని వర్తకులపైనను, ఉత్పత్తిదారులపైనను పెట్టుట (4) తగిన కారణము లేకుండా పరుపులు అమ్మ నిరాకరించినవారికి శిక్షలు విధించుట (5) ధరలను ముద్రించుట ధరల పట్టికలను ప్రకటించుట, పరుపుల విషయమై ప్రకటించుట (6) అనేక రకములైన వస్తువులను కలిపి అమ్మిన యెడల వాటి ధరను విడివిడిగా తెలుపుకర్తవ్యమును వర్తకునిపైనా లేదా ఉత్పత్తిదారుపైన పెట్టుట (7) దుకాణములు మూయుటను నిషేధించుట (8) వస్తువుల ఉత్పత్తిని, పంపకమును క్రమబద్ధీకరించుట

శిక్ష జరిమానా

ఈ ఆర్డినెన్సు పంపని పరుపులను ఉల్లంఘించినచో మూడు సంవత్సరముల వరకు కారాగార శిక్ష జరిమానా లేక రెండూ విధించుటకు ఆర్డినెన్సులో యేర్పాటు కలదు యీ ఆర్డినెన్సులోని పరుపులనుగాని, ఈ ఆర్డినెన్సుక్రింద జారీయగు ఉత్తరువులను గాని ఉల్లంఘించు సంస్థలకు, సంస్థలకు శిక్ష విధించు యేర్పాటుగూడ ఆర్డినెన్సులో కలదు 1898 సం॥ క్రిమినల్ ప్రొసీజరు కోడు 260 సెక్షనులో నేమి యున్నప్పటికి ఆ సెక్షనుక్రింద దర్యాప్తుకాను అధికారముగల మేజిస్ట్రేటు ఈ ఆర్డినెన్సు క్రింద శిక్ష విధించిన నేరమును పదరుక్రిమినల్ ప్రొసీజరు కోడు 22 అధ్యాయము ననుసరించి కేసును వెంటనే విచారించి శిక్ష విధింపవచ్చునని ఆర్డినెన్సు చెప్పుచున్నది.

ఈ ఆర్డినెన్సులోనికి కొన్ని వస్తువుల గరిష్ఠధరలను నిర్ణయించు ప్రకటనలు జారీయైనవి ప్రతిధర్తకుడు, లేక ప్రతి ఉత్పత్తిదారుడు భాధ్యమైనంతత్వరలో 1950 సం॥ము సెప్టెంబరు 10 తేదీ వాటికి పూర్వమే మరియు తనకు వర్తక ప్రతిపత్తి మొదటి రోజున తన దుకాణములో

2-వ పేజీ చూడుడు

'ఐదేళ్లలో పరాధీన దేశమంటూ వుండదు'

—(o)—

ఢిల్లీ దైవజ్ఞుని జోస్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: అక్టోబర్ నెలాఖర్లో జవహర్ మెకార్థర్ అగారం వంచబడి పనినుంచి తొలగించబడాడని ఇండియన్ ఎస్ట్రో నామికల్ అండ్ ఎస్టలాజికల్ రీసర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ పండితరావు స్వయాశర్మ జోస్యం చెపుతున్నాడు

"అయిదు సంవత్సరాలలోపుగా ప్రపంచంలో పరాధీనదేశం అంటూ ఉండదు కమ్యూనిజం బాహుమాత్రంగా మిగులుతుంది. 1952 58 సం॥లో బిట్రాజ్య సమితి అంతరిస్తుంది. పశ్చిమ జర్మనీలోనూ, తూర్పున జపాన్ లోనూ ప్రపంచయుద్ధం వచ్చి 1953-54 సం॥లకి పూర్తి అవుతుంది ప్రజాస్వామ్యాలు పూర్తిగా గెలుస్తవి.

ప్రధాని నెహ్రూ ప్రపంచ అగ్రనాయక పరిషత్తులో ఒకరుగా పరిగణించ బడతాడు సుభాష్‌బోస్ జీవించే ఉన్నాడు. చర్చిల్ మళ్లీ బ్రిటిష్ ప్రధాని అవుతాడు.

ఈ అక్టోబర్‌లో కశ్యారాసిలో ఆరుగ్రహాలుకూడిన గోళయోగాన్ని కలిగించి యుద్ధ కారణాలు కలిగిస్తవి." అని ఆయన జోస్యం చెప్పాడు. (స్టార్)

'తూర్పు బెంగాలులో అల్పసంఖ్యాక వర్గాలకుపూర్తిగావిశ్వాసంకలుగలేదు'

పర్యటనానంతరం శ్రీ విశ్వాస్‌గారి అభిప్రాయ ప్రకటన

కలకత్తా, సెప్టెంబర్ 3 తూర్పు బెంగాలు పరిస్థితిని మంత్రిమండలి విచారించినయెడల తూర్పు బెంగాలులో మైనారిటీలకు తిరిగి విశ్వాసము కల్పించినదని చెప్పదగిన సమయమింకను రాలేదని అద్భుత కరోలులు ప్రస్తావించి పోలీసాను మైనారిటీల మంత్రితోపాటు యిద్దరిని తిరిగిరచ్చిన భారత మైనారిటీ మంత్రి శ్రీ విశ్వాస్ గారు నేడు చెప్పారు.

ఇప్పటికన్నా తమకి విశ్వాసము కలుగుచున్నదని, త్రికరణశుద్ధిగా ప్రయత్నించినయెడల ఉభయ దేశములందలి మైనారిటీలకు సౌఖ్యము సుహృద్భావము యేర్పడ వీలున్నదని ఆయన ఒక ప్రకటనలో చెప్పుచున్నారు ఢిల్లీలో ఒకటిబడిన విషయమై దేశమంతట ముఖ్యముగా గ్రామసీమలలో ప్రచారము చేయుటవల్ల మంచి ఫలితములు కలుగునని ఆయన చెప్పెను తన పర్యటనలో రెండు ముఖ్యవిషయములంస్పష్టమైనవని ఆయనచెప్పెను 1, ముస్లిములు, తమకు కలగు ఆపదలను లెక్కచేయక హిందువులను రక్షణయొనంగ వనందర్శనముల శేకములు కలవు, 2. శే అమ్యాకర్శైన హిందూస్త్రీలను, బాలికలను చెరమందిని విడిపించి, వారి బంధువులకు చేర్చెదరని హిందువులద్వారా తెలిసెను

కొరియాలో 120 మైళ్ల పొడవునా యుద్ధజ్వాలలు

టోక్యో, సెప్టెంబర్ 3 ఈ వేళ కొరియాలో 120 మైళ్ళ రంగం పొడవునా భయంకర యుద్ధ జ్వాలలు రేగుతున్నది వాయవ్య రంగంలో మహోధృతంగాసాగుచున్న పోరాటం,వ్యవసాయ సమితిబలాలకు ఉపద్రవకరంగా పరిణమిస్తున్నట్లు వార్తలు వస్తున్నవి.

పడమటి రంగంలో కమ్యూనిస్టు సేనలు నాక్టాంగ్ క్రేణిని ఛేదించుకొని 3 మైళ్లు ముందుకు త్రోసుకొని వస్తున్నవి. చిన్న చిన్న కమ్యూనిస్టు జట్లు ఒకటి యిప్పుడు 9 మైళ్ల దూరంలోకి వచ్చి చేరినవట

అట్లాంటిక్ సమితి డిప్యూటీలసమాలోచనలసమాప్తి

లండన్, సెప్టెంబరు 3: అట్లాంటిక్ ఒడంబడిక కాలపు 12 రాజ్యాల డిప్యూటీల సమాలోచనలు, నేటితో పూర్తి అయినవి. సమాలోచనల సమాప్త్యనంతరం అధికార ప్రకటన యేదీ వెలువడలేదు.

డిప్యూటీల సమావేశానికి అత్యుత్తమ పరిశీలించిన అమెరికన్ డిప్యూటీ, స్పాటోర్డు పోమవారం వాషింగ్టాను బయలుదేరి వెళ్లి యీలోగా, సమావేశాలలో చర్చించిన విషయాలను, పర్యవసానంగా జరిగిన నిర్ణయాలను గురించి ఒక ప్రకటన చేస్తానని తెలుపుచున్నాడు.

డిప్యూటీల సమావేశం ఆగస్టు 30 వ ప్రారంభమై యిరవైటివరకూ జరుగుతూనే ఉన్నవి. ఈ సమావేశపర్యవసానం అధికార రీత్యా తెలుపుటకుగాను, ఒక కమిటీ కేటాయించి ఒక ప్రకటన తయారు చేస్తుంది.

అట్లాంటిక్‌పక్షాల్లో విదేశాంగమంత్రులు సెప్టెంబరు 15 వ న్యూయార్కులో సమావేశమౌతున్నారు

అమెరికాలో 1670 కోట్ల డాలర్ల రక్షణ వ్యయం

వినియోగించవలెననిట్రూమన్ ఆదేశం

వాషింగ్టన్, సెప్టెంబరు 2 అత్యవసర మిలిటరీ ఖర్చులకింద కేటాయించిన 1,670 కోట్ల డాలర్లలోంచి వెంటనే కావలసినదంతా తీసివాడుకోడానికి రక్షణశాఖకు అనుజ్ఞ ఇస్తూ అధ్యక్షుడు ట్రూమన్ ఈవేళ ఒక ఉత్తర్వు జారీ చేశాడు ఈ మిలిటరీ వ్యయాన్ని సెనేటు ఇంకా ఆమోదించకపోయినా దీన్ని తీసి వాడుకోడానికి ట్రూమన్ ఈ ఉత్తర్వుమూలంగా అధికారం ఇచ్చాడు

డబ్బు జరూరుగా అవసరమని ఎప్రోప్రియేషన్ కమిటీల అధ్యక్షులకు తెలియ చెప్పినమీదట కాంగ్రెసు ఈ తీర్మానాన్ని ఆమోదించింది ఎనిమిది ఆమోదంకూడా పొంది ఈ అత్యవసర మిలిటరీ వ్యయపు బిల్లు వచ్చే మాసం మధ్యకు కాపడం కాగలదని తెలుస్తున్నది

విదేశాలకు అయిన సహాయంకింద యీ బిల్లులో 400 కోట్లు ప్రత్యేకించబడింది సెనేట్‌లో ఇంతవరకు ఈ అంశంమీద చర్చ తగుల్గాని ఉంది

ఈ మొత్తంలో సగభాగం కరవు కరువాడిని ఎగుమతి చేయడానికి ఉపయోగించే టాంకులు, కరకుగుండ్లు, అనుమతి విమానాల లాంటి యుద్ధ పరికరాలను ఉత్పత్తి చేయటంలో వ్యయపరచబడుతుంది అయితే ఆ సొమ్ములను సరిగ్గా ఏ పద్ధతిని పంపకం చేసేదీ చెప్పలేదంద లేదు. 400 కోట్ల డాలర్లలో ఉత్తర అట్లాంటిక్ దేశాల వంతు 850 కోట్ల 40 లక్షల డాలర్లు పశ్చిమ, తక్కిన మొత్తం గ్రీసు, టర్కీ, ఇరాన్ దూరప్రాచ్యాలమీద పంపకం చేయబడుతుందనీ మూత్రం రక్షణశాఖామంత్రి లూయిస్ జాన్సన్ సెనేట్ ఎప్రోప్రియేషన్స్ కమిటీలో చెప్పాడు.

బాబు పురుషోత్తమదాస్ టాండన్

న్యూఢిల్లీ, సెప్టె 3: కాంగ్రెసు అధ్యక్షుడనికి కొత్తగా ఎన్నికలయిన బాబు పురుషోత్తమదాసు టాండన్‌గారు ఈ వేళ లక్నోనుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు కాంగ్రెస్ కార్యదర్శి కర్నూ వెంకట్రావు, ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు రాజా రామన్ గార్లు చాలామంది కాంగ్రెసువారులు విమానాశ్రయందగ్గర స్వాగతమిచ్చారు.

న్యూగినీ సమస్యపై ఇండొనీషియా ప్రకటన

న్యూయార్కు, సెప్టెంబరు 3: పశ్చిమ న్యూగినీవిషయమైఇండొనీషియాకు పెట్టాలాం డ్సుకు వచ్చిన వివాదలో ఆస్ట్రేలియా జోక్యంపుచ్చుకోటం గర్హణీయం అంటూ ఇండొనీషియా విదేశాంగశాఖ ఈ వేళ ఒక ప్రకటన జారీచేసింది. ఇండొనీషియాకూ న్యూగినీకి చారిత్రికంగా దృఢమైన అనుబంధాలు ఉన్నాయనీ అదీగాక పరపరిపాలనలో ఉన్నదానికన్న స్వయంపరిపాలనలో ఉంటేనే దేశం దుర్గాక్షుణను ప్రతిఘటించడానికి సమర్థం అవుతుందనీ, ఆస్ట్రేలియా యోగక్షేమాలదృష్ట్యా కూడా తాము సూచించిన మార్గమే ఉత్తమమైనదనీ ఆ ప్రకటనలో నిస్పష్టపరచబడమైనది

'అదనపు సైనిక సహాయం అత్యవసరంగా కావాలి'

మండలికి మెకార్థర్ తృతీయ నివేదిక

లేక్‌సక్సెస్, సెప్టెంబరు 2 ఐక్యరాజ్య సమితి సర్వసేనాని జనరల్ డగ్లస్ మెకార్థర్ భద్రతామండలికి ఈ వేళ కొరియా యుద్ధగతి గురించి తన తృతీయ నివేదికను సమర్పిస్తూ, తన నాయకత్వంకిందనున్న భూతల సైన్యాల సంఖ్య ఎదిరిపక్షం సైన్యాలతో పోలిస్తే బహు స్వల్పమనీ, కనక సైన్యాన్ని అభివృద్ధిచేయటం చాలాప్రాణావసరమైన తక్షణ కర్తవ్యమనీ ఉద్ఘాటించాడు

ఆగస్టు 1-వ తేదీ మొదలుకొని 15-వ తేదీ వరకు జరిగిన యుద్ధకలాపాలను ఈనివేదికలో సమీక్షించడమైంది. నివేదిక భద్రతా మండలి అధ్యక్షుడు సర్ గ్లాడ్విన్ జెసుప సమర్పించబడింది.

"శాంతి పరంపరకు ప్రపంచరాజ్యాలన్నిటికలసి పనిచేసి గా బాధ్యత వహించాలనే సమితి ఆశయం తప్పకుండా ఆచరణసాధ్యమే అనడానికి నా నాయకత్వంకింద వివిధ రాజ్యాలసైన్యాలు కనపరచిన సంఘీభావమే తార్కాణం" అని మెకార్థర్ వ్రాశాడు

వివిధసైన్య శాఖల కార్యకలాపాలను ఆయన ఈవిధంగా సమీక్షించాడు:

"భూతలసైన్యాలు: ఎదిరిపక్షం సైన్యాలతో పోలిస్తే సమితి సైన్యాల సంఖ్య అప్పటికి బహుస్వల్పంగానే ఉంది. అందువల్ల యుద్ధతంత్ర దృష్ట్యా కొన్ని ప్రాంతాల్లో తిరోగమనం అనివార్యం అయింది. అయితే యుద్ధరంగం కుంచించుకుపోవడంవల్ల సైన్యాలు గట్టిగా కాలూది నిల్వదొక్కడానికి సావకాశం ఏర్పడింది యుద్ధక్షేత్రాలకు జెనీవా ఒడంబడికను అనుసరించి దయాదాక్షిణ్యాలతో కనిపెట్టిచూచిడం అవుతుంది

నౌకాశాఖ నౌకాదళాలు తమ కార్యకలాపాలు సమన్వయంతో నిర్వహిస్తున్నవి. మిలిటరీ ప్రాధాన్యం లేని ప్రాంతాలతోలికి పోకుండా అమూయక పౌర జనానికి అవసరమైన మేని కల్గించకుండా నౌకా దళాలు విమాన దళాలు తమ కార్యకలాపాలు జయప్రదంగా నిర్వహిస్తున్నవి.

వైమానికశాఖ ఈశాఖయొక్క అందులో

3 వ పేజీ చూడుడు

నైరృతి ఆఫ్రికా ఎన్నికలవల్ల సభ్యతాప్రపంచానికిఆశాభంగం

మలాన్ మూర్ఖవిధానాని కికఎదురు లేదని న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్య

న్యూయార్కు, సెప్టెంబర్ 3: నైరుతి ఆఫ్రికా ఎన్నికల ఫలితంపై న్యూయార్క్ టైమ్సు పత్రిక సంపాదకీయం వ్రాస్తూ, యీ ఎన్నికలు, పొరబాట్లకు యెక్క గొరకము, జాతి విద్వేష విధానంపట్ల అసహ్యము కలవారందరికి తీవ్ర ఆశాభంగం కల్గించాయని అన్నది. మలాన్ ప్రభుత్వం సుస్థిరమైంది మూలిపోతుందేమోనన్న భయం తీరింది. ఇక, మలాన్ ప్రభుత్వం తన మూర్ఖపు జాతి విద్వేష విధానాలను, యిదివరకుకంటె తీవ్రంగా నిర్బంధంగా అమలుజరుపుకొంటూ సాగిపోతుంది అయితే మలాన్ ప్రభుత్వం ఎగుతోర్కెలనిక ప్రమాదం అంతా ముందే ఉన్నది కేపియులతోనూ, భారతీయులతోనూ, కామన్వెల్తుతోనూ సంఘర్షణ పెంచివేసి అంతర్జాతీయ న్యాయసూత్రాన్ని దక్షిణాఫ్రికా ధిక్కరిస్తే, వివాదంలో తన కేమీ ప్రమేయ లేదని బ్రిటన్ చేతులు అవలేగు జాతి విద్వేష విధానాలకు తమ ప్రజలు గురియైనా జాతి దురభిప్రాయాలు పొలుపుకుండిగా ఇండియా పాకిస్థాన్‌లు చేతులు దులుపుకొని తూర్పు. అంతర్జాతీయ న్యాయసూత్రాన్ని దక్షిణాఫ్రికా ధిక్కరించడాన్ని బ్రిటిష్ రాజ్య సమితి ఎలా ఉపేక్షించగలదు?

అస్సాంకు సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: అస్సాం భూకంప బాధితులకు సహాయం పంపుతామని బ్రిటిష్ రాజ్య సమితి కార్యదర్శి పాంక్రిడ్జ్ సంస్థ ఈ వేళ ప్రతిపాదన చేసింది

ఆర్థిక సాంస్కృతిక సంస్థ డైరెక్టరు జనరల్ టోర్స్ తోడెస్ సందేశం పెట్రాంపు ఈ విషయమై ఈ విధంగా తంతివార్త పంపాడు

అస్సాంలో సంభవించిన దారుణ భూకంపం గురించి అందువల్ల ప్రజలకు కలిగిన కష్టనష్టాల గురించిసంస్థ కార్యకర్తలవారు విని చాలా చింతించారు భూకంపబాధితులకు సహాయంచేసి పునర్నిర్మాణ కార్యక్రమాలపంలో ఆర్థిక సాంస్కృతిక సంస్థ సముచిత పాత్ర వహించాలని కార్యవర్గం తీర్మానించింది. అస్సాం ప్రజలకి అవసరంలో ఈ సంస్థ చేయదగినంతటా అంతటినీ చేయనగిలినంతటినీ సహాయం ఏమిటో పరిశీలించవలసినదిగా డైరెక్టరు జనరలు విజ్ఞప్తి చేయుట అయింది. ఈ కార్యక్రమాలపంలో పశ్చిమరాజ్యాల సంపూర్ణ సహకారాన్ని అర్థిస్తేనే దానికికూడా విశ్వసనీయత సమకూరుతుంది."

మద్రాసువార్తలు

బొబ్బిలి - సాలూరు రైలుమార్గ పునరుద్ధరణ

1952-53 లో జరిగే సూచన

చెన్నపట్నం, సెప్టెం 3. బొబ్బిలి-సాలూరు రైలు మార్గం 1952-53 లో పునరుద్ధరింప బడుగలదని చెన్నరాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ వర్క్స్‌వాఖ కార్యదర్శి మన్నవాథన్ నేడు తెలియచేశారు వీరు ఇటీవల ఢిల్లీలో జరిగిన రైల్వే బోర్డు సమావేశాలలో పాల్గొని వచ్చారు

కిరసనాయిలు

మదరాసు నగరంలో కిరసనాయిలు బుడ్డీ 0-8-0, గాలను రూ 1-3-0 ధరకు విక్రయించాలని కలక్టరు ధర నిర్ణయించిరి.

బిరుదులవాడకం

మహామహోపాధ్యాయ, మాయ ఉలామా జాలులుల్లుల్లు, షీఫా ఉములుల్లు వైద్యరత్న, చికిత్సాక్రతవంటి బిరుదులు విద్యను బట్టి యిచ్చినవికావు, రాజ్యాంగ చట్టంలో 18 వ ఆర్టికలులో నిర్వచింపబడినటు వంటి గౌరవబిరుదులు కనక వాటిని ప్రభుత్వ రికార్డులలో యికముందు వాడరాదని ప్రభుత్వం నిశ్చయించెను.

శాసనసభా కాంగ్రెసుపార్టీ

శాసనసభల కాంగ్రెసుపార్టీ కార్యవర్గ సభ రేపు తే ఉ 8-30 గం పార్టీ కార్యాలయమున జరుగును.

మౌనం

చంద్రను బాబురు (30) అను మాజీ మిలిటరీ ఉద్యోగి 1 వ తరగతి రైల్వేటిక్కెట్టు ఎక్సెసు ఫేరు పుస్తకముండి చించి, యితరులకు నిక్రయించుచు, తాను అట్టి టిక్కెట్టుతో కాచినుండి మదరాసురాగా సెంట్రలుస్టేషను పోలీసులు 2 రో ఉదయం అరెస్టుచేసిరి

యునైటెడ్ ప్లాంటర్సు సంఘాధ్యక్షుడు

దక్షిణఇండియా యునైటెడ్ ప్లాంటర్సు సంఘమునకు అధ్యక్షుడుగా శ్రీ డి. సి కోశారి గారు కూనూరులో ఎన్నికగావచ్చినట్లు అక్కడనుండి యీవాళ అందినవార్త తెలుపుతున్నది అర్థశతాబ్ది కాలములో యీ సంఘమునకు భారతీయుడు అధ్యక్షుడుగా ఎన్నుకోబడుటకు వీరే ప్రథములు.

మేకలకు లైసెన్సు

కార్పొరేషను పరిధిద్వారులలో మేకలు చెట్టును దడులను తినకుండా వారించుటకు మేకలను పెంచువారు లైసెన్సు పుచ్చుకోవలసినదిగా నిర్ణయించాలని, చెట్ల పాటు పౌరసంఘ సభయందు నిన్న పాయింకాలం తీర్మానించబడెను

డా॥ పట్టాభిగారు

చెన్నపట్నం, సెప్టెంబరు 3: నేడు ఢిల్లీ జర్నల్ డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు కాకినాడ కాంగ్రెసు సమావేశానంతరం సెప్టెంబరు 26 వ తేదీని మద్రాసు చేరగలరు.

శ్రీ ప్రకాశంగారు

చెన్నపట్నం, సెప్టెంబరు 3 శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు 5 వ తేదీ పొయింత్రం కొచ్చివాడవల్లి, ఆంధ్రజిల్లాలలో సంచారం చేసెదరు.

జమీందారీల రద్దు ట్రిబ్యునల్ సంచారం

జమీందారీరద్దు ట్రిబ్యునల్ వారు సెప్టెంబరు 10 వ తేదీన తిరుపతిలో 13 నుంచి 16 వరకు తిరుపతిలో ఉండెదరు 18 తెనాలి చేరుట, 19, 20 తెనాలి, 21, 22 రాజమహేంద్రవరం, 23 కాకినాడ, పర్యటించెదరు. అక్టోబరు 7 తేదీ, 8 తేదీలు పలంచేరుట, 9 నుంచి 12 వరకు పలంలో విచారణ, 24 నెల్లూరు 26 నుంచి 27 వరకు నెల్లూరులో సమావేశాలు జరిపెదరు

దక్షిణఇండియా జర్నలిస్టుసంఘం

దక్షిణభారత పత్రికా రచయితల సంఘ కార్యవర్గంవారు రఘు నాథ అయ్యర్ గారి అధ్యక్షతన నిన్న సమావేశమై దినపత్రికలు అరుదోజులూ ప్రకటించబడవలెనని 7 రోజులు ప్రకటింపబడటంవల్ల పత్రికా రచయితల ఆరోగ్య కార్యక్రమాలు దెబ్బతింటున్నవనీ, ఆరుదోజుల పత్రికలు వడిపి తే ప్రత్యేకం ఆదివారం నే పత్రికలను ప్రోత్సహించరదానికి వీలుఉండునదనీ తీర్మానించిరి కొరియాలో మరణించిన కల్నల్ ఉన్నికృష్ణన్ స్మృతికి సానుభూతి తీర్మానం చేసిరి.

ప్రభుత్వం హైకోర్టును లక్ష్య పెటలేదు"

హైకోర్టు జడ్జి విమర్శ విశ్వనాథంగారి ప్రకటన

మదరాసు, సెప్టెం 1 శ్రీ టి విశ్వనాథం గారు ఎం ఎల్ ఎ యిచ్చు వ్రాయుచున్నారు

క్రిమినలులా సవరణచట్టం ప్రకారం జరుగుచున్న కేసు విచారణలో హైకోర్టు న్యాయమూర్తి సత్యనారాయణ రావు గారు యీ దిగువరీతి నుడివినట్లు ఆగస్టు 26 పత్రికలలో ప్రకటింపబడినది

"ఇతర దటాలలో యిట్టి లోపాలు జరిగినా హైకోర్టు సూచించినప్పటికి యీ చట్టంలో తిరిగి ఆ తప్పే అగపడుచున్నది ప్రభుత్వంవారు హైకోర్టు చెప్పినదాన్ని లక్ష్యపెడుతున్నట్లు లేదు ఆగ నెలలు గడచినా నిర్బంధకారణాలు చెప్పటలేదని మాకు తెలియచెప్పకుండా అట్టి ఆవశ్యం ఉండరాదని ఎన్నోసార్లు చెప్పియుంటిమి"

గౌరవనీయులైన హైకోర్టుజడ్జి పడినిన యీ వాక్యములను ప్రభుత్వంవారు గమనించి రక్షకొందును. ప్రభుత్వానికిది గొప్ప అపనింది. యిట్టి నిందరాకుండా చూచుటకు లీ ఇటీవల అనేక కారణాలవల్ల ప్రభుత్వం అనేక రీతుల విమర్శింపబడుచున్నది హైకోర్టుమండి యిట్టి నిందలకు యే ప్రభుత్వము ముఖ్యంగా కాంగ్రెసు ప్రభుత్వం, గురికాకూడదు ప్రభుత్వం హైకోర్టును లక్ష్యం చేయలేదనే భావం కలిగేటటువంటి విమర్శలకు గురికాకుండుటకై వివిధశాఖల ఉద్యోగులు సరిగా పనిచేయునట్లు ప్రభుత్వం ఒత్తిడి కలుగచేయునని నమ్ముచున్నాను

చిలువూరు పంచాయితీ కేసు

తెనాలి తాలూకాలో చిలువూరు పంచాయితీబోర్డును రద్దు చేయదలచి లోకల్ బోర్డు ఇన్‌స్పెక్టరు పంపిన ఉత్తరువు నిలుపుచేయవలసినదిగా మదరాసు హైకోర్టులో న్యాయవాదులు వేదాంతం సుబ్రహ్మణ్యం, ఎం రాధాకృష్ణయ్య గార్లు దాఖలుచేసిన రిటుఆఫ్ పర్టియొరారయి దరఖాస్తును న్యాయమూర్తులు పి వి రాజమన్నారు వి విశ్వనాథశాస్త్రి గార్లు 29 వ తేదీ స్వీకరించి ప్రభుత్వానికి నోటీసు యిచ్చుటకు 2 వారాలు వాయిదా వేసిరి

జగ్గంపేట జమీందారీ

తూర్పు గోదావరి జిల్లాలో జగ్గంపేట జమీందారీని జమీందారీ రద్దుచట్టం ప్రకారం ప్రభుత్వం స్వాధీనపరచుకొని ఉత్తరువు తాత్కాలికంగా నిలుపుచేయాలని జగ్గంపేట జమీందారుగారు దాఖలుచేసిన అర్జీని హైకోర్టు న్యాయమూర్తి కృష్ణస్వామియాయుడు గారు శుక్రవారం అంగీకరించి, 7 వ తేదీలోగ ప్రభుత్వంవారు జవాబు చెప్పాలని కోరిరి.

జమీందారీ ప్రభుత్వం తీసుకొనదలచినట్లు ఆగస్టు 11 తేది ప్రకటించగానే కాకినాడ సబుకోర్టులో జమీందారు దావా దాఖలు చేసెను. ఆదావాను హైకోర్టుకు మార్చాలని కోరుచు హైకోర్టులో అర్జీ పెట్టెను తుదిగా సెప్టెంబరు 7 తేదీలోగానే ఎస్టేటును, రికార్డులు బదలీ చేయాలని రెవన్యూబోర్డువారు కోరినందున, హైకోర్టులో అర్జీ విచారణ పూర్తి అయ్యేవరకు రెవన్యూ బోర్డు ఉత్తరువు నిలుపు చేయమని, జమీందారు కోరెను

"పట్టాభి. ప్రకాశంగారలు ఏకం కావలెను

మద్రాసు, సెప్టెంబర్ 3: బెజ్వాడగంటి రాఘవయ్యగారు ఇటుల వ్రాయుచున్నారు:

గడచిన మూడు సంవత్సరాలుగండి ఇంట బైట తగవులాడుకొని రద్దుకొక్క కావలసిన సంతతి అరవాన్ని ఆంధ్రదేశానికి తెచ్చుకున్నది చాలక మరికొందరు జట్టు ఢిల్లీకి పిలుపని పేరంటానికి పోతున్నవని విని అవేదన పొందని ఆంధ్రుడుండడు. దేశానికి ఒక పెద్దు అవసరము. తెలుగుదేశంలో ఇటీవల జరిగిన ఎన్నికల కోలాహలంలో కొంగపభ్యులను చేర్చకుండా, అక్రమ మార్గములను త్రొక్కకుండా, కాంగ్రెసు మూలసిద్ధాంతములను కాలరాచకుండా ఉంటే మూడాశే మేలేదు. ఒకరు మరియొకరిని అక్షేపించే స్థితిలో లేనపుడు దొంగకు తేలకపుట్టినట్లు ఊరకున్నా బాగుండేది ఒకరిపైన నేరారోపణలు చేసుకొనుచు దుమ్మెత్తిపోసుకోవడం మూలనే విషాదము, అసహ్యము సామాన్య ప్రజలలో కాంగ్రెసుయెడల కలుగుచున్నవి

ఇట్టి దుఃఖకరమైన పరిస్థితులలో కమ్యూనిస్టులు ప్రజలలో చొచ్చుకొని కాంగ్రెసు పంపబడిన చాలవరకు తగ్గించవలసినారు. కాంగ్రెసు వాయకులు నీరోవలె దేశం తగులబడుచున్నపుడు ఎన్నికల కోలాహలంలో సంచులు క్రమ్మరించుకొను చున్నారు

ఇంతేకాక ఈ జాతర ఎందుకొచ్చినట్లో రాబోయే కాపనపభ్యులను ఎన్నుకొనే హక్కుకొరకే కదా! ఇచుపార్టీల వాయకులైన శ్రీ పట్టాభి ప్రకాశం పంతులుగార్లను చేర్చి వారికోసం శ్రీ వల్లభాయి పటేలు గారోకేక అంతటి గొప్పవాయకులు మరొకరోకూర్చుని ఆంధ్రదేశానికి ఇచ్చుబడిన 180 ప్రతినిధులను ఒకటి రెండు దినాలలో ఎన్నుకొనవచ్చు వచ్చే ఎన్నికలు శాంతియుతంగా వరకు తెలుగుదేశంలో కాంగ్రెసు సంస్థలు ఉండవనవసరంలేదు. ఆపైన అవసరముంటే మాడవచ్చు.

ఈ పలహారు ఉభయపార్టీలవారు అంగీకరించరచ్చును. ఇంకను కలహానికి కొలదు వ్యక్తులొడుసు వాయకులెవ్వరైనా ఉంటే ప్రజలే వారిని పట్టిమాడగలరు"

ఇస్రేలుకు పత్రికా రచయితల సుహృద్భావ రాయబారం

చెన్నపట్నం, సెప్టె 2 ఇస్రేలీ పత్రికా సంఘపు కోరికపై అఖిలభారత వార్తా పత్రికల సంఘాధ్యక్షుడు కొత్త సుహృద్భావరాయబారమును ఇస్రేలుకు పంపుచున్నాడు.

ఈ రాయబారంలో దక్కన్ హెరాల్డు పత్రికా సంపాదకుడు శ్రీ బోదన్ కోస్ పయనీర్ పత్రికా సంపాదకుడు శ్రీ యస్ యస్, ఘోష్ గార్లు సభ్యులుగా నుండెదరు వారు 6 వ తేదీని కరాచీ నుండి బయల్దేరి ఒక పక్షంరోజులు పర్యటింపగలరని ఎంచబడుచున్నది.

పీపిల్సుఎడ్యుకేషన్ సొసైటీ అక్రమ సంఘం

మదరాసులోని పీపిల్సు ఎడ్యుకేషను సొసయిటీ క్రిమినలులా సవరణచట్టంప్రకారం అక్రమసంఘంగా ప్రకటింపబడినదనియు, కమ్యూనిస్టు పార్టీకొరకు పదరుపార్టీ ద్రవ్యంతో అది నిర్వహింప బడుచున్నందున అట్టు చేసినదనియు, ఆక్షేపణలున్నవారు 30 రోజులలోగా తెలుపుకోవచ్చునదనియు ఆగ 28 వ తేదీన ప్రభుత్వంవారు ప్రకటించిరి.

విశాఖపట్నం సెప్టెంబరు 3: ఈ నగరంలో వున్న బర్మాస్ వైస్ కాన్సులేట్ బర్మా ప్రభుత్వాజ్ఞాను సారంగా కేపటి నుంచీ మూసివేయ బడుతుంది. ఇక్కడి వైస్ కాన్సులే పోయి స్వదేశం వెళ్లి పోతాడు. మద్రాసులో ఉన్న వైస్ కాన్సులేట్ ఇక మీద విశాఖపట్నం లోని వైస్ కాన్సులేట్ వ్యవహారాలను కూడా చూస్తూవుంటుంది.

క్రీడారంగం

ఇండియాలో క్రికెట్టు శిక్షణ

బొంబాయి, సెప్టెంబరు 1 ఇండియా క్రికెటు కంట్రోలుబోర్డు వి హోల్లాక్ ఎడ్డీ పెన్‌టర్ (లంక మైర్) అను వారి చే క్రికెటు శిక్షణ చేయించాలని నియమించింది వీరుమన దేశంలో పర్యటించనున్న కామన్వెల్తు క్రికెటుజట్టులో కలసి సెప్టెంబరు 80 వ వస్తారు.

లయోలాకాలేజి టేబుల్ టెన్నిసు టూర్నమెంటు

మద్రాసు, సెప్టెంబరు 2 లయోలా కాలేజి నడిపిన టేబుల్ టెన్నిసు టూర్నమెంటులో సింగిల్సులోను, డబుల్సులోను కూడ పద్మయప్ప కాలేజికి విజయము లభించింది. నిన్న పాయంత్రముతో పోటీలు ముగిసినవి. ఫలితాలు సింగిల్సు. ఎం. ఎస్. రామన్ (పద్మయప్ప), ఎం. ఎస్. లక్ష్మణ్ (పద్మయప్ప) సు ఓడించారు

డబుల్సు. ఎం ఎస్ రామన్ ఎం ఎస్ లక్ష్మణ్ (పద్మయప్ప) ఎస్ పి దండా, టి వీరరాఘవన్. (మద్రాసు మెడికల్) కోడించారు

ఇంటర్ రైల్వే ఫుట్ బాల్ టూర్నమెంటు

ఖర్గపురం, సెప్టెంబరు 1 ఇంటర్ రైల్వే ఫుట్ బాల్ టూర్నమెంటులో ఎం. ఎస్ ఎం. రైల్వే జట్టు కలకత్తా పోర్టు కమిషనర్స్ రైల్వే జట్టును ఓడించి సెమీ ఫైనల్సుకు వచ్చారు ఈ జట్టు సెమీ ఫైనల్సులో కోథ్ పూరు రైల్వేతో 6 వ తేదీన ఆడుతుంది. కేరు నిజాంస్టేటు రైల్వేజట్టుకు జి. ఐ. పి. రైల్వేజట్టుకు ఆట జరుగుతుంది.

ఐ. ఎఫ్. ఎ. షీల్డు టోర్నమెంటు

కలకత్తా, సెప్టె 1 ఐ ఎఫ్. ఎ షీల్డుటోర్నమెంటులో భవానిపూరు జట్టు, డల్హౌసీ జట్టును ఓడించి క్వార్టరుఫైనల్సుకు వచ్చింది

ఇంటర్నేషనల్ చెక్కీసు ఛాంపియన్ షిప్

బెర్లిను, ఆగస్టు 31. బెర్లిన్ ఇంటర్నేషనలు ఛాంపియనుషిప్ పోటీలో కలకత్తా చెక్కీసు అటగాడు డి పీ పుపోసు నేడు అతి నైపుణ్యం చూపించాడు. సింగిల్సులో అతడు హోన్సుబాల్జు (జర్మనీ)ని ఓడించాడు అనంతరం బిల్లీ సిడ్వెల్‌తో కలసి డబుల్సు పోటీలో బాల్జు, ఆల్బ్రిడ్ట్ జర్మన్ ఓడించాడు ఈ టూర్నమెంటులో 7 దేశాలు పాల్గొంటున్నవి.

మైసూరు ఓపెన్ బిలియర్డ్సు ఛాంపియన్‌షిప్

బెంగుళూరు, సెప్టెంబరు 1 మైసూరు స్టేటు ఓపెన్ బిలియర్డ్సు ఛాంపియన్ షిప్ పోటీలో నేడు ఆర్. స్టీవెన్సు, హెచ్ కె సుబ్బయ్యను ఓడించాడు తుంగర్ పోటీలో పీటర్ లోబన్, రషీద్‌సు ఓడించాడు.

లాహోరుకు ఇండియా హాకీ జట్టు ఆగమనం

లాహోరు, సెప్టెంబర్ 1 ఆఫ్ఘనిస్థాన్‌లో 11 రోజులపాటు ఆటలు ఆడిన ఇండియా హాకీ ఫుట్ బాల్ జట్టు రెండు ఇండియా నడుమా నేడు లాహోరు వచ్చినది గా జట్టుకు పాటిదీ వారు వాయ పడు తమన్నాడు అఫ్ఘనిస్థాన్‌లో ఇండియా హాకీ జట్టు ఆడిన రెండు ఆటలను గెలిచింది ఫుట్ బాల్ జట్టు ఒక ఆట గెలిచి, ఒకటి ఓడిపోయింది

రింపరచ్చును. ఇంకను కలహానికి కొలదు వ్యక్తులొడుసు వాయకులెవ్వరైనా ఉంటే ప్రజలే వారిని పట్టిమాడగలరు"

ఇస్రేలుకు పత్రికా రచయితల సుహృద్భావ రాయబారం

చెన్నపట్నం, సెప్టె 2 ఇస్రేలీ పత్రికా సంఘపు కోరికపై అఖిలభారత వార్తా పత్రికల సంఘాధ్యక్షుడు కొత్త సుహృద్భావరాయబారమును ఇస్రేలుకు పంపుచున్నాడు.

ఈ రాయబారంలో దక్కన్ హెరాల్డు పత్రికా సంపాదకుడు శ్రీ బోదన్ కోస్ పయనీర్ పత్రికా సంపాదకుడు శ్రీ యస్ యస్, ఘోష్ గార్లు సభ్యులుగా నుండెదరు వారు 6 వ తేదీని కరాచీ నుండి బయల్దేరి ఒక పక్షంరోజులు పర్యటింపగలరని ఎంచబడుచున్నది.

టాండన్‌కు అభినందన పరంపర

(1-వ పేజీ తిరువాయి)

కుంభోట్లిచ్చి, తివరియోల నిశ్వాసము ప్రకటించిన వారందరికీ ఆయన కృతజ్ఞత వల్లించెను "కాంగ్రెసుకు ఒక సంప్రదాయ మీర్పడినది ఈ సంప్రదాయమును ఎవ్వరు అతిక్రమింపగలరు? ఈ సంప్రదాయపుజాలలో కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు నడువ వలసియున్నది" అని టాండన్ గారు చెప్పారి

కుంధ్రుప్తి కురిసుచున్నను గూడు వందలకు పైగా కాంగ్రెస్ వాదులు, ఉత్తర ప్రదేశ్ మంత్రి పత్తులలోపలా త్వరితగతిని శ్రీ పురుషోత్తమ దాస్ టాండన్ గారి చెంతకు వల్లి ఎన్నికలో విజయము గాంచినందులకు ఆయనను అభినందించి పుష్పహారాలలంకృతిగా చేసిరి టాండన్ గారిని అభినందించు తంతివార్తను, సభా కాంతులు చెలుపు తంతివార్తను ఎన్నికలో ఓడిపోయిన అధ్యక్షి ఆచార్య కృపాలని గారు శ్రీ టాండన్ గారికి పంపిరి.

కాశీనుండి ఢిల్లీ వెళ్లుచుండిన భారత ప్రభుత్వ వాణిజ్య శాఖామాత్యులు లక్నోలో దిగి స్వయముగా టాండన్ గారిని అభినందించి, భారత ప్రభుత్వ ఆహార శాఖా మాత్యుడు శ్రీ కె ఎమ్ మున్షీ గారు టాండన్ గారిని అభినందించుచు, శుభాకాంక్షలు చెలుపుచు టెలిఫోను వార్త పంపిరి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడగు శ్రీ ఎస్ గా పాటిల్ గారును, పార్లమెంటు సభ్యుడగు శ్రీ దేశభింధ్లు గుప్తా గారును శ్రీ టాండన్ గారికి అభినందన తంతివార్తలంపిరి

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడగు శ్రీ యన్. జి. రంగా గారు ఢిల్లీ నుండి టెలిఫోనులో టాండన్ గారిని అభినందించిరి

ఆచార్యరంగా గారు టాండన్ గారికి ఒక తంతివార్తకూడ పంపిరి ఈ తంతివార్తలో ఆచార్యరంగా గారు టాండన్ గారి అభినందించి యిట్టు చెప్పుచున్నారు. "దురదృష్టవశమున అధ్యక్షత ఎన్నికలో పోటుచేయు భాగ్యము ఆంధ్రదేశ మునకు కలుగలేదు. ఆ కలంకమును, అభ్యుదయ దాయకమును అగు ప్రజాప్రభుత్వ స్థాపనమునకై మీ నాయకత్వమున యిప్పుడు ఏకీకృతమును, సమర్థమును అగు కృషి జరుగునని దేశము ఆశించదగ్గదని నేను హృదయ పూర్వకముగా ప్రకటించెదను"

సం॥ రా॥ కాంగ్రెస్ సంఘాధ్యక్షులను, సభ్యులను టాండన్ గారిని పత్కరించిరి గత రెండు సంవత్సరములుగా వారు ఈ సంఘ అధ్యక్షులుగా నుండిరి ఈ సత్కార సభలో ముఖ్యమంత్రి పండిత్ గోవింద వల్లభ పంత్, ఇతర మంత్రులు శ్రీ మోహన్‌లాల్ గౌతమ్ గారలు పాల్గొనిరి

శ్రీ టాండన్ గారిని అభినందించు తంతివార్త నొకదానిని ఆస్సాము ముఖ్య మంత్రి శ్రీ విష్ణురామ్ మేధీదిగారు శ్రీ టాండన్ గారికి పంపిరని షిలాంగ్ వార్త తెలుపుచున్నది.

శ్రీ టాండన్ గారి అఖండ విజయమునకు అభినందించు తంతివార్త నొకదానిని పేవాదళ అగ్రగణ్యుడైన డా॥ హార్డికర్ పంపెనని బెంగుళూరు వార్త తెలుపుచున్నది. భారత దేశమంతటా కాంగ్రెసును సంఘటించుటకు తాను హృదయ పూర్వకముగా తోడ్పడుదునని ఈ తంతివార్తలో హార్డికర్ వాగ్దానము గావించుచున్నారు

మహారాష్ట్ర రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ పేజ్ గోవిందదాసు గారు టాండన్ గారిని హృదయపూర్వకముగా అభినందించు తంతివార్త పంపెనని బ్బుల్ పూరు వార్త తెలుపుచున్నది "ఉదారమైన మీ మూర్తిత్వము, ఆకర్షణీయమైన మీ మూర్తిత్వము కాంగ్రెసుకు నూతన జీవముపోయు నమటకును, దేశమును సరియైన మార్గమున నడుపుచునుటకును, యోగ్యత పరిపక్వమైనదనియు నున్నది" అని తంతివార్త చెప్పుచున్నది.

ప్రకాశంగారి అభినందనలు

చెన్నపట్నం, సెప్టెంబరు 3: కాకినాడ కాంగ్రెసు మహాసభాధ్యక్షులుగా ఎన్నుకోబడిన శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ గారికి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు అభినందనల తెలుపుచూ ఈ విధముగా తంతి నిచ్చిరి "మీరు కాంగ్రెసు అధ్యక్షులుగా యెన్నుకోబడినందుకు నా హృదయపూర్వక శుభాభినందనలను అందజేయుచున్నాను"

మెమొర్ండం నివేదిక

(1-వ పేజీ తరువాయి)

సుళ్ళుగా బాంబు దిళాలయొక్క జలసామర్థ్యాలు ఆరోగ్యకరాలు అభివృద్ధి అవుతున్నవి 1953 సెప్టెంబరుకాంగల మన్యి పనకారం కాలక్రమేణ పరిపూర్ణం అవుతున్నది

కమ్యూనిస్టులు దౌర్జన్యంచేత బిభీషణులు పెట్టి ప్రజల్ని లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తున్నప్పటికీ, బహుళరాజ్యసమితి తరఫున జరుగుతున్న ప్రచారం ఫలప్రదం అవుతున్నది"

ఉత్తరకొరియా ఉత్తర పరిమాన్దు సమీపంలో సైనిక నిరసనలు అనేకం కొత్తగా సంఘటితపరచ బడుతున్నట్లు తెలియవచ్చినదనీ, ఆగ్నేయ మంచూరియాలోనుండి కొరియన్లను పోలించు కొనివచ్చి వారితో ఈ పటాలాలను నిర్మిస్తున్నట్లు అనుమానించవలసి అవుతుందనీ, మెమొర్ండం తన నివేదికలో తెలియచేశాడు.

కొరియా రిపబ్లిక్ సైన్యాలు స్వదేశ పరక్షణలో శ్లాఘనీయమైన ధైర్య సాహసాలు ప్రదర్శిస్తున్నవనీ క్రమంగా యుద్ధ తంత్రంలో శక్తిసామర్థ్యాలు కూడా అలవర్చుకున్నవనీ, మెమొర్ండం తెలియ జేశాడు.

రాష్ట్రకాంగ్రెస్ తగాదాలు; కార్యవర్గం చర్చ

1-వ పేజీ తరువాయి

రాష్ట్ర కాంగ్రెసువారు ఎన్నికలలో పాల్గొనుటకు వర్తించినంగున రాష్ట్రకాంగ్రెసును రద్దుచేయుటలే నివియు, ప్రత్యేకోద్యోగిని నియమించి గాని, ఒక అడ్‌హాక్ కమిటీని వేసి గాని ఆంధ్రదేశంలో ఎన్నికలను నిర్వహించవలెనని ఒక వర్గమువారు వర్కింగు కమిటీకి నేడు సమర్పించనున్న విజ్ఞప్తిలో తెలుపుకొనుచున్నారు రాష్ట్ర కాంగ్రెసువారికి పాల్గొనుటకు అర్హతలను ఆరోపించు తాత్కాలికులను జిల్లావారీగా అందు పేర్కొనినారు.

ఆంధ్రదేశంలో 18 వ ఎన్నికలు ఆపివుండవలెనో రాష్ట్ర కాంగ్రెసువారు ఎన్నికలను కొనసాగించెదరనియు, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు నే మరల ఎన్నికలు జరిపించి నిర్వహించవలెనియు రాష్ట్ర కాంగ్రెసు పక్షమున వర్కింగుకమిటీవారికి నివేదింపబడుచున్నది రాష్ట్ర కాంగ్రెసువారు రద్దుచేయుటకు తగిన కారణములు జరుపలేదనియు, ఒకవేళ లోపము లేకపోయినట్లయితే రాష్ట్రకాంగ్రెసు నే రద్దుచేయుట న్యాయముగాదనియు తెలుపుచున్నారు. ఒకవేళ నిర్వర్గకాంగ్రెసు నెంచినను ఇట్టి అధ్యక్షులు, కార్యదర్శి ఉండుగా చేయరాదనియు నూతన అధ్యక్షులు అధికారమును ఒప్పగింతచేసుకొనిన మీదట కే చేయవలెననియు తెలుపుచున్నారు.

ప్రతినిధుల ఎన్నికలు సాంతంగాని రాష్ట్ర కాంగ్రెసు భవిష్యత్తును నిర్మించుకమిటీవారు నిర్ణయించవలెనను సూత్రము ప్రకారము అఖిల భారత కాంగ్రెసు వర్కింగుకమిటీవారు నేడు కర్తవ్యమును నిర్ణయించనున్నారు.

వారికి కాంగ్రెసుకు వర్కింగుకమిటీ వారే ప్రతినిధులను నిర్ణయింపవలెనని గూడా కొందరు వర్కింగుకమిటీకి నివేదింపనున్నారని తెలియుచున్నది.

అధికధరలను అరికట్టే ఆర్డినెన్సు

(1-వ పేజీ తరువాయి)

అందరు చూచుటకు వీలుగానుండు ప్రదేశములో తవవద్దనున్న సరుకుల ధరల పట్టీ, తమవద్దనున్న మొత్తం సరుకు ప్రకటన ప్రదర్శింపవలెనని యీ ప్రకటనలు నిర్దేశించుచున్నవి కొన్ని సరుకుల విషయము, వర్తకులు, ఉత్పత్తిదారులు తమవద్ద యెంత సరుకున్నదో 1950 సం॥ సెప్టెంబరు 1 తేదీ కేంద్రప్రభుత్వమువారికి తెలియజేయవలెను.

ఆర్డినెన్సు 9 వ సెక్షను ననుసరించి వర్తకులు, ఉత్పత్తిదారులు 10 రూపాయల సరుకు లేదా అంతకంటె యెక్కువ సరుకు అమ్మి రొక్కం పుచ్చుకొన్నప్పుడు వారు కొనిన యెడల రసీదు వ్రాయవలెను. ప్రతి రసీదులోను కొనువారిపేరు, చిరునామా యుండవలెనని ఈ సెక్షను క్రింద చేయబడిన ఒక నిబంధన నిర్దేశించుచున్నది.

పరిశ్రమల, సప్లయిశాఖ ప్రకటన

ధరలు తగ్గించుటకును, సరుకు దాచకుండా, విశేషలాభములు పొందకుండా చేయుటకును అవలంబించవలసిన విధానము విషయమై యిటీవల ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సభవారు ప్రకటించిన ఏకగ్రీవాభిప్రాయమునకు ఈ ఒపందబడిన అనుసరణము నున్నదని భారత ప్రభుత్వ పరిశ్రమల, సప్లయిశాఖవారు గావించిన ప్రకటన తెలుపుచున్నది సరుకు దాచకుండా చేయుటకు, విశేషలాభములు పొందకుండా చేయుటకు కఠిన దర్యాప్తులు, శీఘ్ర దర్యాప్తులు కావలసిన అవశ్యకతను, ఇట్టివారికి కఠిన శిక్షలు విధించవలసిన అవశ్యకతనుముఖ్యమంత్రుల సభవారు గుర్తించి యుండిరి ధరలకంట్రోలువిషయమునను ప్రధాన వస్తువులసప్లయిల విషయమునను, ఇతర వర్గల విషయమునను దేశమంతటను ఒకే విధానము నవలంబించు టవసరమని, అందరు ఒకరి మార్గదర్శకత్వమున నడుచు టవసరమని ముఖ్యమంత్రుల సభవారు తెలిపిరి

ఆర్డినెన్సుక్రింద ప్రథమచర్య

కాశీ, సెప్టెంబరు 2. కాశీలోను, మొగల్ సరైలోను జిల్లా అధికారులు నేటి పాయంకాలము ఏకకాలమున పెద్ద దుకాణములలోని కిని, గిడ్డంగులలోనికిని ప్రవేశించి వాటిలో నున్న పైళ్లను, పేర్లు, బ్యూజ్లు, ఎలెక్ట్రిక్ బల్బులు, రెజిస్టర్లేను యున్నవానిని బట్టపరచుకొనిరి ఈ వస్తువుల ధరలు పెరుగకుండా నియంత్రణకు గాను భారత ప్రభుత్వమువారి ఆదేశము ననుసరించి ఈ వస్తువులను వారు సీలు చేసిరని విశ్వసింపబడుచున్నది కాశీ, గోరఖ్పూరు డివిజన్లయందలి అన్ని జిల్లాలలోను అధికారులు యిట్టి చర్యకే పైకొనిరని తెలియవచ్చినది.

కొత్త కార్డులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2 ఆక్టోబరు 3 వ తేదీనుండి అణ్ణార కార్డులు అమ్మకానికి పెడతారు. ఈ కార్డులు 3 రకాలుగా ఉంటయి, 3 వ రకం కార్డులమీద అణ్ణార చీటీలు అంటించి ఉంటము రెండోరకం వాటిమీద చీటీలస్థానే ఉచ్చెత్తుగా ముద్రలు వేసి ఉంటయి.

ఈ పైబడి చీటీగాని ముద్రగాని వెయ్యని పాడాకార్డులు కావాలంటే 7½ రూకు వెయ్యవలసుకొనుకోవచ్చును.

64 గురు హైద్రాబాదు సోషలిస్టుల అరెస్టు

145 వ సెక్షన్‌ను ధిక్కరించిన కారణంగా

హైదరాబాదు, సెప్టెంబరు 2 ఆగస్టు 26 నుండి హైదరాబాదు, సికిందరాబాదు నగరాలలో కనుగొని, అంతకుముందుగాని జరుగు సమావేశం కొరకు 145 వ సెక్షనును ధిక్కరించినందుకు ఇప్పటివరకు పోలీసులు 64 గురు సోషలిస్టులను అరెస్టు చేశారు

వీరిలో ఇప్పటికి 30 మందిని మేజిస్ట్రేటు వద్ద హాజరుపరచగా జైలు శిక్షలు విధించబడినవి

నల్గొండ, అదిలాబాదు జిల్లాలలో కొంత భాగంలోను, ఔరంగాబాదు, బాల్కొట్టు తాలూకాలలోను, కూడా హైదరాబాదు ప్రభుత్వం 145 వ సెక్షనును (హైకోర్టు ప్రా. కోడ్) విధించింది.

సోషలిస్టుపార్టీ వారు ఆకలి యాత్రలు జరిగించటానికి నిశ్చయించినదినుండి, ప్రభుత్వంవారి గాదెలను బద్దలుకొట్ట నిశ్చయించారని తెలిసినందువల్లను ప్రభుత్వం పెలకోజల పాటు ఈ జిల్లాలలో 145 వ సెక్షనును విధించినది

హైదరాబాదులో, వి, పి. మీనన్

సికిందరాబాదు సెప్టెంబరు 2 భారత సంస్థానాల కార్యదర్శి వి, పి మీనన్ నేడు పూంజిల్లా జరిగిన జాగీర్దార్ల సమావేశానికి హాజరయ్యారు పోలీసు ఐ జి మేనప్పగారు మీనన్‌తో నేటి ఉదయం గోష్టి జరిపారు తిరువాన్కూరు-కొచ్చిన సమాఖ్య ఆర్థిక మంత్రి, ఆర్థిక కార్యదర్శి, ప్రధాన కార్యదర్శినికూడా మీనన్ కలుసుకున్నారు హైదరాబాదు ముఖ్యమంత్రి వెల్లోడీగారు మీనన్ గౌరవార్థం విందు చేశారు. దీనికి డి జి విందూ హాజరయ్యారు. కాంగ్రెసు నాయకులు కూడా హాజరయ్యారు.

ఒకేరోజున 4 గురిహత్య

సాయుధ దుండగీడుల దారుణచర్య

ఖమ్మంపట్టు సెప్టెంబరు 3 నందిపాడు గ్రామంలో పరం జగ్గయ్య, మాదిచర్లయ్య, అతనిభార్య నిన్నటి ప్రభాతసమయాన సాయుధ దుండగీడులచే వధింపబడ్డారని తెలుస్తున్నది వీరు ముగ

నాక్టాంగ్ నది మలుపులో తిరిగి ప్రచండ యుద్ధ ప్రజ్వలన

కొరియా దక్షిణరంగంలో కమ్యూనిస్టు సేనల పునర్వ్యూహీకరణ

అమెరికన్ రక్షణ శ్రేణికి అనేక గండ్లు

పూసాన్, సెప్టెంబరు 3. కొరియా దక్షిణరంగంలో, కమ్యూనిస్టులు ఈ ఉదయం తిరిగి దండయాత్ర ప్రారంభించి, 30 మైళ్ల పొడుగున ఉన్న అమెరికన్ రక్షణ శ్రేణికి అనేకచోట్ల గండికొట్టారు. అదనపు బలాలను రప్పించుకొని, విమానబలాలతోను, టాంకులతోను, ఈ రంగంలో కమ్యూనిస్టు సేనలు తీవ్రంగా విజృంభిస్తున్నాయి

అమెరికన్ రక్షణ శ్రేణిలో కమ్యూనిస్టులు కొట్టిన గండ్లలో అతి ప్రమాదకరమైన గండి, నాం, నాక్టాంగ్ నదీ సంగమ ప్రాంతంలో. ఇక్కడ ఒక అమెరికన్ సైనిక పటాలము, ఒక శతఘ్నిదళము, ప్రధాన సైన్యంతో సంబంధంలేకుండా వేరుచేయబడినట్టు తెలియవచ్చింది

హామాన్‌పట్టణ ప్రాంతంలో, కమ్యూనిస్టు సేనలు, ముందు భీకరంగా గాలిత్రిప్పి కాల్పులు జరిపించి, ఆ మిమ్మట ముందుకు పొగిపచ్చాయి, కమ్యూనిస్టు అగ్రగామి దళాలు, తిరిగి హామాన్ పట్టణం వెనుక ఉన్న అమెరికన్ రక్షణ శ్రేణిలోకి చొచ్చుకుని వచ్చారని తెలుస్తున్నది

రక్షణశ్రేణి పొడుగునా కమ్యూనిస్టులతో అమెరికన్ దళాలు తీవ్రంగా పోరాడుతున్నవి. విశ్వరాజ్యసమితి విమానాలు విశేషంగా యీ పోరాటంలో పాల్గొంటున్నవి.

ఈ రంగంలో కమ్యూనిస్టుల విజృంభణ బలంగా ఉండగా, నాక్టాంగ్ నది మలుపులో యివాళ ప్రచండ సంగ్రామం ప్రారంభమైంది. అమెరికన్లు, యిక్కడ తీవ్రంగా దెబ్బతీయడానికి ప్రారంభించారు 2 వ అమెరికన్ దళం తాలూకు పదాతి సైనికులు, టాంకు సైనికులు, ఉత్తరకొరియన్లను నువదిలివలి పట్టుకు పెట్టి వేయాలనే దృఢసంకల్పంతో మా యోధులు దాడి మొదలు పెట్టారు. కమ్యూనిస్టు సేనలకండి పునర్వ్యూహమైన యోంగ్సాన్ పట్టణంనుండి అమెరికన్ సైనికులు శతఘ్ని కాల్పులు జరిపించి కొంటూ, పశ్చిమ దిశాముఖంగా కొట్టుకొని పోయారు. 2 వ అమెరికన్ దళం, వాయువ్యాభిముఖంగా మరవి, నాక్టాంగ్ వైపు పురోగమించింది.

మెకార్థర్ ప్రకటన

"విశ్వరాజ్య సమితి బలాల ఉత్తర రక్షణ శ్రేణిపొడుగునా, కమ్యూనిస్టు సేనలు క్రితం రాత్రి దాడి ప్రారంభించి, అమెరికన్ సేనలను, వాయువ్యమూలగా 8500 గజాలు వెనుకకు నెట్టి వేశారు.

దక్షిణంగా కమ్యూనిస్టులు కొంత భూభాగాన్ని ఆక్రమించుకొన్నారు. ఇది తప్ప కమ్యూనిస్టులకు లభించిన విజయమేమీ లేదు. పడమటి రంగంలో, దక్షిణ పార్శ్వాన కమ్యూనిస్టులను అమెరికన్ సేనలు నిలువరించాయి. రెండవ అమెరికన్ దళమున్న రంగంలో పోరాటం యిందుమిందు స్థిరపడింది. అమెరికన్ పటాలములు సుస్థిరమైన తావులలో ఉండి ఎదురు దాడులు జరిగిస్తున్నాయి.

శుక్రవారం వాడు శత్రుసేనల చేతుల్లో పట్టి నలిగిన అమెరికన్ సైనికజట్లు, మెల్లమెల్లగా తమ దళాన్ని చేరుకున్నాయి." అని మెకార్థర్ కార్యాలయం ప్రకటించింది

ఉత్తర కొరియన్ల ప్రకటన

కొరియా దక్షిణరంగంలో హామాన్‌పట్టణం తమ వైపరమైనట్లు ఉత్తర కొరియా సైనిక కార్యాలయం ప్రకటించింది. ఇదియుద్ధవ్యూహాంద్రష్ట్యా చాల ప్రధానమైన పట్టణమని యీ ప్రాంతంలో అమెరికన్ రాకపోకల కిది కూడలి అని అనుకొంటున్నాను. హామాన్ పూసాన్‌కు 9 మైళ్ళ దూరంలో ఉన్నది. 4 వ మరియు 25 వ అమెరికన్ దళాలను, 5 వ పటాలాన్ని విశేషంగా పట్టపరిచామని, ఆయుధసామగ్రిసూడా చాలా ఎక్కువగా పట్టబడిందని ఉత్తర కొరియా ప్రకటన తెలియజేసింది.

పదిని దాటడానికి ప్రయత్నిస్తున్న అమెరికన్ సైన్యంలో 200 మందిని పాతిమార్చామని, వాలుగు వాహనాలు పట్టుబడినవి. వాలుగు టాంకులను ధ్వంసంచేశాము,అని ఉత్తర కొరియా సైనిక కార్యాలయం ప్రకటించింది.

తొలివార్తలు

టోక్యో, సెప్టెంబరు 3: నాక్టాంగ్ ప్రాంతంలో 50 మైళ్ళ పొడవున అమెరికన్లు నిర్మించుకొన్న రక్షణలపై కమ్యూనిస్టులు, చాలా తీవ్రంగా దాడి ప్రారంభించారు, ఒక్కచోట తప్ప అన్ని చోట్ల యీ దాడిని అమెరికన్లు నిలువరించగలిగినట్లు తొలివార్తలలో తెలియవచ్చింది కమ్యూనిస్టు సేనలకు అమెరికన్లు, నాక్టాంగ్ మలుపులో, నాక్టాంగ్, హామన్ పదుల సంగమ ప్రదేశంలో, నిలువరించాయి వారు ఇక్కడే కమ్యూనిస్టు అమెరికన్ రక్షణశ్రేణిలో ప్రమాదకరమైన గండికొట్టారు. ఈ గండిద్వారా వారు ముందుకు తోసుకొని పోవాలని కమ్యూనిస్టులు విశ్వప్రయత్నం చేస్తున్నారట.

యోంగ్సాన్ ప్రాంతంలో 2 వ అమెరికన్ దళం విశేషంగా శత్రువుల వత్తిడికి గురి అవుతున్నది. కమ్యూనిస్టులు నాక్టాంగ్ నది గట్లవెంబడిగా, యోంగ్సాన్‌కు వడక పాగిం చేందుకు బలా సమాజక్రమం చేస్తున్నట్లు న్న అమెరికన్ సైనికోద్యోగి ఒకడన్నాడు. యోంగ్సాన్‌ను అమెరికన్లు యీ వేళ కమ్యూనిస్టులనుండి పునరాక్రమించుకొన్నారు. యోంగ్సాన్‌కు ఉత్తరంగా 8 మైళ్లు దూరంలో చాంగ్యాంగ్ వద్ద ఉన్న అమెరికన్ సేనలు, పగలల్లా తీవ్రపోరాటాన్ని కాల్పులకు గురి అవడమేగాక, మూర్యాస్తమయం తరువాతిసూడా, ఎడతెగని శత్రుదాడులెదుర్కొంటున్నవి. దక్షిణ రంగాన కమ్యూనిస్టులు పూసాన్ రేవుకు ముఖద్వారమునదిగల మాసాన్ రేవుకు 5 మైళ్ల దూరంలోకి వచ్చారని తెలియవచ్చింది వాక్టాంగ్ నదిమలుపు పోరాటంలోకి, అమెరికన్లు అదనంగా సైన్యాలను ఉరికించవచ్చునని తెలుస్తున్నది.

కమ్యూనిస్టులు అన్నిరంగాలలోనూ టాంకులను ఉపయోగిస్తున్నారు కాని, మొదటో ఉపయోగించినంత ఎక్కువగాగాదు ఉత్తర కొరియా టాంకులను విశేషంగా, అమెరికన్ బాంబర్లు ధ్వంసంచేశాయి. యుద్ధరంగంలో దాడులకు తొట్టుపడుగలిగింది 20 టాంకులు మాత్రమే.

విశ్వరాజ్యసమితి విమానబలాలు కమ్యూనిస్టులపై యివాళంతా తీవ్రంగా దెబ్బతీయగలిగాయి. విమానాల గోడుగులు యుద్ధరంగమంతటా విస్తరించి, శత్రువులపై దెబ్బతీసు పిరివి హోరంచేశాయి. కొంబట్టు శత్రుశ్రేణుల వెనుకకు వెళ్లి దాడిచేశాయి యుద్ధాన్నుముత్యేపరికి బ్రిటిష్, అమెరికన్, ఆస్ట్రేలియన్ విమానాలు, 440 సార్లుదాడులు చేశాయి

కమ్యూనిస్టు, విశ్వరాజ్యసమితి బలాల పురోగామి స్థానాన్ని ఎంత ఎక్కువగా కుంటింపచేస్తాయో, సమితిబలాలతో పోరాటం వాళ్లకు అంతఎక్కువ కష్టంగా ఉంటుంది రాకపోకల మార్గాలు దూరమైపోతుండడము, అనివిత్యమూ, సమితి విమానాల దాడులకు గురిఅవుతుండడం మూలంగా, సైన్యాలకు ఆహారపదార్థాలు అని చేరవేయడం చాలా దుర్భటమవుతుందో అని అమెరికన్ ఉద్యోగి ఒకరు అన్నారు.

74 ఏళ్ల జపాన్ వృద్ధ సేనాని పెళ్లి మురిపెం

టోక్యో, సెప్టెంబరు 2 జపాన్ మాజీసేనాని కెంకిచి ఉయేడా, 74 ఏళ్ల వయస్సులో, మొదటిసారిగా ఈ వేళ పెళ్లి పీటలెక్కాడు 57 సంవత్సరాల వధువుకూడా ఇదిమొదటి పెళ్లే విశ్వ ప్రేమకలాపం కొన్నేళ్ల కిందట ఆమె అతనికి ఒక బహుమతిని పంపటంతో ప్రారంభమయింది

వివేకగలవు ఆయన్ను కలుసుకుని మీరు స్త్రీలంటే ద్వేషించే వాళ్లు కదా అంటే ఆ మనిషి పెళ్లికాడుకు మండిపడ్డాడు.

"నేనెన్నడూ స్త్రీలను ద్వేషించలేదు ఇంతవరకూ నాకు వచ్చిన స్త్రీ కనిపించలేదు అంతే" అని జవాబిచ్చాడు.

కొరియా యుద్ధరంగానికి 7 వేల కెనడియన్ సైన్యం

ఆట్టవా, సెప్టెంబరు 1: కెనడాలో సమీకరింపబడిన ప్రత్యేక వాలంటీర్ దళము, కొరియాలో గాని, మరెక్కడ సైనికగాని, విశ్వరాజ్యసమితి బలాలతోకలసి పోరాడుటకు యుద్ధరంగానికి వెళుతుందని, యీ వలంటీర్ దళంలో 6775 మంది సైనికులుంటారని, కెనడా రక్షణమంత్రి నేడు కామన్సుసభలో ప్రకటించాడు.

ఈ వలంటీర్ దళానికి అదనంగా మరి 8 వేల సైనికులు పంపబడుతారని, వీరిలో వెయ్యిమంది రెగ్యులర్ సైనికులని చెప్పాడు ఈ మొత్తంసైన్యంలో మూడు పదాతిపటాలములు, ఒక ఫీరంగిదళమూ, ఒక వైద్యదళమూ ఉంటాయని తెలియచేశాడు.

రష్యాదురాక్రమణ: ప్రతిఘటనకు కెనడా సంసిద్ధత

ప్రపంచంలో యెక్కడైనా సోవియట్ రష్యా దురాక్రమణ ప్రారంభిస్తే ఆ దురాక్రమణ ప్రతిఘటిస్తూ, సమక్షిరక్షణలో కెనడా తన వంతు భారాన్ని తాను మోస్తుందని, విదేశాంగ మంత్రి లెస్టర్ పియర్సన్ చెప్పాడు.

కామన్సు సభలో ప్రభుత్వ విదేశాంగ విధానం గురించి ఒక ప్రకటన చేస్తూ, కొరియాలోవలె, అంతకంటె భారీయెత్తున, జర్మనీలో యుద్ధం ప్రజ్వలించవచ్చునని, ఆత్మరక్షణ నిమిత్తం, పడమటి జర్మనీని సాయుధం చేయడం అవసరమని, పియర్సన్ అన్నాడు! భారోజ్ఞ రక్షణనిమిత్తంలో కెనడాకు దేనిపట్ల కేదన్నాడు శాంతిరక్షణ కోసం యుద్ధంప్రారంభించాలనడం కెనడాకు సమ్మతంగాదని చెప్పాడు

అమెరికన్ నష్టాలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 1: కొరియా యుద్ధంలో అమెరికన్ నష్టాలనూ, యుద్ధవ్యయాన్నీ వారాలకొకసారి ప్రకటించటం జరుగుతుందని అమెరికన్ రక్షణశాఖ నేడు ప్రకటించింది యుద్ధం మొదలైనప్పటినుంచీ ఆగస్టు 25 అర్ధరాత్రిరకూ 448 మంది అమెరికన్ సైనికులు మరణించారనీ 3889 మంది గాయపడ్డారనీ, 2554 మంది కనిపించటంలేదని తెలుస్తున్నది. వైమానిక నిబ్బందిలో 98 మంది, నౌకాదళ సైనికులలో 194 మందీ, నావికులలో 27 మంది దెబ్బతిన్నారు.

కెనడా రక్షణ వ్యయం

ఒట్టావా సెప్టెంబరు 3: రక్షణవ్యయం కింద ఇదివరకు టోటాయించబడిన 42½ కోట్ల డాలర్లు గాక అదనంగా మరో 14కోట్ల 22లక్షల డాలర్లు మంజూరు చేయవలసిందని కెనడా ప్రభుత్వం పార్లమెంటును ఈ ప్రత్యేక సమావేశంలో కోరుతుందని తెలుస్తున్నది. శాంతికాలంలో ఇదివరకెన్నడూ రక్షణకు కెనడా ఇంత పెద్ద మొత్తం ఖర్చు చెయ్యలేదు దీర్ఘకాల రక్షణ పథకాల కింద ఇదివరకు మంజూరు చేసిన 14 కోట్ల 40 లక్షలకు తోడు మరో 40 కోట్ల 90 లక్షలు మంజూరు చేయవలసిందని కూడా కోరడం అవుతుంది.

పశ్చిమ యూరప్ దేశాల సాయుధబల సన్నాహాలు

స్ట్రాస్‌బర్గ్, సెప్టెంబర్ 2: ఫ్రాన్స్‌లో జాతీయసైనిక సేవా పరిమితి 18 నెలలకు పెంచబడుతుందని ఫ్రెంచి ప్రధాని ప్లెవెన్ నేడిక్కడ ప్రకటించాడు. శాంతి సమయంలో పశ్చిమరాజ్యాల ఆయుధ సన్నాహ కార్యక్రమ నిమిత్తం ఫ్రాన్స్ 20 సైనిక దళాలను, దానికితగిన విమానబలాన్నీ నిర్మిస్తుందని అతడు వెల్లడించాడు.

అందువల్ల ఆ ప్రయత్నాలకు కావలసిన అంగబలాన్ని సమకూర్చటంకోసం పౌరుల సైనిక సేవ కనిష్టపరిమితి 18 నెలకు పెంచటం అవసరమని అతడు హెచ్చరించాడు.

స్ట్రాస్‌బర్గ్‌లో ప్రారంభమైన యూనిటుల సంతను ప్రారంభిస్తూ ఫ్రెంచిప్రధాని ఈ అంశాలను వెల్లడించాడు.

"ఈ ఆయుధ సన్నాహాలకు కావలసిన అధికారాలను ప్రభుత్వం పార్లమెంటును కోరగలదు తూర్పు జర్మనీలో పోలీసుదళం పెంచబడినది కనుక దానిని చూస్తూ ఫ్రెంచి ప్రభుత్వం ఊరుకోలేదు. జర్మనీకి ఏది ప్రమాదం కలిగిస్తుందో అది ఫ్రాన్సుకుకూడా ప్రమాదం కలిగిస్తుంది కేంద్రప్రాంతాలన్నిటిలోనూ పశ్చిమరాజ్యాల విమానబలాలుఉంటేనే దురాక్రమణ దారులకు భయకారణంగా ఉంటుంది బ్రిటన్ తన ఆయుధ సన్నాహాలను ఎక్కువచేయటానికి ఇటీవల చేసిన నిర్ణయం, యీ సందర్భంలో చాలా ప్రాధాన్యతనుసంతరించుకున్నది" అని ఫ్రెంచి ప్రధాని రివరించాడు

కొరియాలో విశ్వరాజ్యసమితి ఒక సిద్ధాంతంకోసమే, గురాక్రమణమీద న్యాయాన్ని నిలిపించటానికి, పోరాడుతున్నదని అతడు వర్ణించాడు.

బెల్జియం

బ్రుసెల్స్, సెప్టెంబరు 3: బెల్జియంలో నిర్బంధసైనిక సేవాపరిమితి ఏడాదినుంచి రెండు ఎంపర్సరాలకు పెంచబడుతుందని బెల్జియంరక్షణశాఖ నేడు ప్రకటించింది అంతర్జాతీయ ఒప్పందాల బసమరించి సమష్టి రక్షణలో పాల్గొనటానికీ, సాయుధ బలాలను రెట్టింపు చేయటానికీ, 20 సం॥ లకు బదులుగా 19 సం॥ వయస్సులో సే యువకులను సైన్యంలోకి రప్పించటానికీ ప్రభుత్వం ఒక బిల్లును ప్రజల పెట్టబోతున్నది.

'ప్రత్యేక ఒప్పందం లేకుండా పసిఫిక్ రక్షణ సాధ్యం'

బ్రిటిష్ మంత్రి గార్డన్ వాకర్ అభిప్రాయం

బొంబాయి, సెప్టెంబరు 2: పసిఫిక్ దేశాలు ప్రత్యేక రక్షణ ఒడంబడిక అంటూ చేసుకోకుండానే ఆ ప్రాంతాన్ని రక్షించుకోగలవని తన అభిప్రాయం. అని బ్రిటిష్ కామన్వెల్తుశాఖా మంత్రి పాట్రిక్ గార్డన్ వాకర్ ఈ వేళ ఇక్కడ ప్రకటించాడు.

కొరియాలో జరుపుతున్న ప్రతిఘటనే దీనికి తార్కాణం అని ఆయన అన్నాడు.

కొలంబోనుండి లండన్‌కు తిరిగివెళ్తూ ఆయన దార్లో ఇక్కడ దిగాడు.

ఆయన ఇంకా ఇలా చెప్పాడు — పసిఫిక్ రక్షణ ఒడంబడిక అంటూ ఒకటి జరుగుతుందో లేదో కాకు తెలియదు అది ఆ ప్రాంతంలోని దేశాల ఇష్టా ఇష్టాలమీద ఆధారపడి ఉంటుంది అయితే ఒకటిమాత్రం స్పష్టం అట్లాంటిక్ ప్రాంతంలోని దేశాలకు ఇక్కడి దేశాలు అన్నీ వరూన ఫాయాలోని సామరూపమైనవి కాపు కాబట్టి అట్లాంటిక్ ఒడంబడికను కుదుర్చుకున్న దానికన్న ఈ ఒడంబడికను కుదుర్చుకోటం కష్టతరం అవుతుంది

ఆగ్నేయ ఆసియాలోని చెదరబడిన కళాలకు సాంకేతిక సహాయం చేయడానికి సిడ్నీలో చేసిన పథకాన్ని సవిస్తరంగా చర్చించి ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని తయారు చేయడానికి లండన్‌లో సైనరం మళ్లీ సమావేశం జరుగుతుంది. కామన్వెల్తు దేశాలనేగాక బర్మా ఇండోనేషియాలాంటి దేశాలనుకూడా ఈ పథకంలోకి చేర్చడానికి ఈ సమావేశంలో ప్రయత్నం జరుగుతుంది"

కొరియా యుద్ధంవల్ల జపాన్‌పంట పండింది

టోక్యో, సెప్టెంబరు 3: కొరియా యుద్ధములో పోరాటం సాగిస్తున్న విశ్వరాజ్యసమితి బలాలకు కావలసిన సామగ్రి సప్లయి చేసేందుకు జపాను పరిశ్రమలు విశేషంగా ఆర్డర్లిచ్చబడుతున్నవి ఆగస్టు 28 వ తేదీ వరకూయిలా యిచ్చిన ఆర్డర్లు విలువ మొత్తము 1440 కోట్ల ఎన్నులు (142524 పౌన్లు) ఇంగాక, జపాను ఉద్యోగుల కైతేనేం, తదితరుల కైతేనేమి 540 కోట్ల ఎన్నులు జపానుకు ముట్టినవి అని జపాను ప్రభుత్వ పునర్నిర్మాణ సంఘం నేటిరాత్రి ప్రకటించింది.

ఇంకా 800 కోట్ల ఎన్నుల విలువగల కొత్త ఆర్డర్లు, జపాను పరిశ్రమలకు అందవచ్చునని తెలుస్తున్నది. ఈ ఆర్డర్ల నందుకొని జపాను పరిశ్రమలు ఉత్పత్తిచేసి సప్లై చేసిన వాటన్నింటిలోకి విశేషించి చెప్పతో దగినది 8600 లారీలు

బ్రిటిష్ ఖజానా మంత్రి క్రిప్స్‌కి అనారోగ్యం

లండన్, సెప్టెం 1 కనీసం 3 నెలల వరకయినా సంపూర్ణవిశ్రాంతిని తీసుకోవలసినదని బ్రిటిష్ ఖజానామంత్రి క్రిప్స్‌కి వైద్యులు సలహాఇచ్చారు జబరకోళానికి సంబంధించిన ఒక వ్యాధికి ఇప్పుడాయన చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం ఆయన పనులను ఆర్థిక మంత్రి హ్యూగేట్ స్కెల్ చూస్తున్నాడు.

ఉత్తర కొరియా ప్రతినిధిని ఆహ్వానించరాదనిమండలిలో భారత ప్రతినిధి వాదన: జాకబ్ మాలిక్ విమర్శ

లేక్‌సక్సెస్, సెప్టెంబరు 2 ఉత్తర కొరియా ప్రతినిధిని ఆహ్వానించాలా వద్దా అన్న విషయమై మండలిలో చర్చ జరిగినప్పుడు,రష్యా ప్రతినిధి వాదాన్ని పూర్వపక్షం చేయడానికి తీవ్రంగా ప్రయత్నించి విఫలుడైనాడు భారత ప్రతినిధి బలిచ్చిన బలమైన అభిప్రాయాన్ని తీసుకొని దాన్ని ఖండించడానికి జాకబ్ మాలిక్ ఇంతి పొడుగున వాదించటం ఇదే ప్రథమం ఉత్తర కొరియా ప్రతినిధిని ఆహ్వానించకూడదంటూ బి జన్ రావుగారు అందుకు ఈ క్రింది కారణాలు పేర్కొన్నారు విశ్వరాజ్యసమితి ధర్మప్రణాళికలోని 82 వ సూత్రం ప్రస్తుత సమస్యకు వర్తించదు. రష్యాప్రతినిధి తన వాదాన్నంతా ఈ సూత్రం మీదనే నిర్మించుకొన్నాడు ఉత్తర కొరియా,దక్షిణ కొరియా రెండూ రెండు స్వతంత్రరాజ్యాలై వుండి వాటిమధ్య వచ్చిన ఒక వివాదాన్ని భద్రతా మండలి పరిశీలిస్తూ ఉన్నట్లయితే అప్పుడు 82 వ సూత్రం అన్వయిస్తుంది ఉత్తరకొరియా దక్షిణ కొరియాల హోదామాట అల్లావుంచి మనం ఇప్పుడు చర్చిస్తున్నది కేవలం వాటిమధ్య వచ్చిన ఒక "వివాదం" కాదు ప్రపంచశాంతికి ప్రమాదం ఏర్పడితే దాన్ని నివారించడానికి విశ్వరాజ్యసమితి ఇప్పుడు పూనుకొని ఉంది 6 వ అధ్యాయంకింద వివాదాలను పరిశీలించడానికీ, 6 వ అధ్యాయం కింద శాంతి సంరక్షణకై చర్యలు తీసుకోడానికి భద్రతామండలికి అధికారం ఉంది ఇప్పుడు 6 వ అధ్యాయం ప్రకారం రాజీగు, గనుక 82 వ సూత్రం ఈ సందర్భంలో పట్టనే పట్టదు.

"యుద్ధచర్యలను విరమించి ఉత్తరకొరియా సైన్యాలు మరలి పోయిన తర్వాతగాని ఉత్తరకొరియా ప్రతినిధిని ఆహ్వానించకూడదని భారతి ప్రభుత్వం అభిప్రాయం" దీనికి జాకోబ్ మాలిక్ ఈ విధంగా సమాధానమిచ్చాడు - "ఏ రాజుగారంటి ప్రతిభావంతుడైన వ్యాయవాది తప్పుడుకేసు పట్టి వాదించటం చాలా విచారకరం

82 వ సూత్రం కేవలం 7 వ అధ్యాయం కింద వచ్చిన వివాదాలకు మాత్రమే వర్తిస్తుంది తిక్కనవాటికి వర్తించదనట అసమంజసం 40 సూత్రంకింద భద్రతామండలి ఇటువంటి సందర్భాలలో సైనికేతర చర్యలు కూడా తీసుకో వచ్చును. ఇటువంటి సందర్భంలో ఆ దేశ ప్రతినిధిని ఆహ్వానించకూడదనినిషేధం ఎక్కడాలేదా? ఉంటే చూపించమని అడుగుతున్నారు మొదట్లో, ఏసూత్రం కింద ఈ వివాదము పరిశీలించాలి అన్న సందేహం భద్రతామండలికి కలిగింది అందుచేత నే తనవిమయాన్ని ఇంత కాలం అనిశ్చితంగా వదలి వేశారు

జూన్ 27 వ తేదీన మండలి చేసిన తీర్మానం పోటింగులో భారత ప్రతినిధి పాల్గొనలేదు. అమెరికా ఆక్రమంగా సాయుధ చర్యలు జరుగుతున్నదని తెలుసుండబట్టే భారత ప్రతినిధి అప్పుడు అవిధంగా తిచ్చాడాడు."

బ్రిటిష్ ప్రతినిధి సర్ గ్లాడ్విన్ జెబ్ భారత ప్రతినిధి వాదంలో ప్రతి అక్షరంతో ఏకీభవిస్తున్నానని అన్నాడు.

బ్రిటిష్ రక్షణ శాఖాధికారుల సమాలోచనలు

అట్లీ అధ్యక్షతను సభ

లండన్ సెప్టెంబరు 1: ఉన్నత బ్రిటిషు రక్షణ శాఖాధికారులు నేటిరాత్రి ప్రధాని అట్లీ అధ్యక్షతను పరూ వేళ మైరి ఇది మంత్రి వర్గ రక్షణోపసంఘ మాయూలు సభియుని అధికారులు చెప్పుచున్నప్పటికి ప్రధాని క్రొత్త రక్షణ సూచనలను ప్రకటించిన తరువాతి జరుగుచున్న ప్రథమ సభియనుటచేత దానికి ప్రాముఖ్యము కలిగినది వైదేశిక శాఖమంత్రి ఎర్నెస్టు బెవిన్, రక్షణశాఖమంత్రి ఎమాన్యుయల్ షిన్‌విల్ సామ్రాజ్య పర్యవసానికాధికారి ఫీల్డుమార్షల్ సర్ విలియమ్ స్లిమ్, సభకు హాజరైరి యుద్ధమంత్రి, విమాన శాఖమంత్రి నాకా పర్యవసానాలు, కార్మిక శాఖ మంత్రి కూడ సభలో పాల్గొనారి కొంతమంది పార్లమెంటరీ కార్యదర్శులు గూడా పాల్గొనారి.

ఆయన ఇంకా ఇలా చెప్పాడు — పసిఫిక్ రక్షణ ఒడంబడిక అంటూ ఒకటి జరుగుతుందో లేదో కాకు తెలియదు అది ఆ ప్రాంతంలోని దేశాల ఇష్టా ఇష్టాలమీద ఆధారపడి ఉంటుంది అయితే ఒకటిమాత్రం స్పష్టం అట్లాంటిక్ ప్రాంతంలోని దేశాలకు ఇక్కడి దేశాలు అన్నీ వరూన ఫాయాలోని సామరూపమైనవి కాపు కాబట్టి అట్లాంటిక్ ఒడంబడికను కుదుర్చుకున్న దానికన్న ఈ ఒడంబడికను కుదుర్చుకోటం కష్టతరం అవుతుంది

ఆగ్నేయ ఆసియాలోని చెదరబడిన కళాలకు సాంకేతిక సహాయం చేయడానికి సిడ్నీలో చేసిన పథకాన్ని సవిస్తరంగా చర్చించి ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని తయారు చేయడానికి లండన్‌లో సైనరం మళ్లీ సమావేశం జరుగుతుంది. కామన్వెల్తు దేశాలనేగాక బర్మా ఇండోనేషియాలాంటి దేశాలనుకూడా ఈ పథకంలోకి చేర్చడానికి ఈ సమావేశంలో ప్రయత్నం జరుగుతుంది"

తూర్పు జర్మన్ అధ్యక్షుని ప్రకటన

బెర్లిన్, సెప్టెంబరు 2 యుద్ధంలో జర్మనీ రష్యాతోనూ, ఇతర అభ్యుదయప్రజలతోనూ కలిసి శాంతికోసం పోరాడుతుందని తూర్పు జర్మనీ అధ్యక్షుడు విల్హెల్మ్ పీక్ నేడిక్కడ ప్రకటించాడు.

ఆంగ్లో అమెరికను సామ్రాజ్యవాదులు శాంతినిశోకి ప్రభావర్గానికి పాడి చేసినప్పటికీ మరోకయుద్ధం వస్తుందని ఆయన అన్నాడు.

'జర్మనీ ఐక్యయూరపుతో మాత్రమే సహకరిస్తుంది'

మాజీ సైనికోద్యోగి హెచ్చరిక

బాయ్ బ్యూనస్టర్, (పశ్చిమ జర్మనీ) సెప్టెంబర్ 3: పశ్చిమ జర్మన్ చాన్సెలర్ అడినౌవర్ ప్రతిపాదించినట్లుగా పశ్చిమ జర్మన్ రక్షణ పోలీసు దళాన్ని పెంచటం చాలా ప్రమాదకరమని జర్మన్ సహోదర సంఘాన్యాయుడు హెల్ ముట్ వెక్ బ్రోయ్ షిటర్ నేడు హెచ్చరించాడు. మాజీ సైనికుల సంస్థఅయిన దీని "అధిపతి ఇదివరకు హిట్లర్ యొక్క మెరుపు సైనిక దళాధిపతిగా ఉండేవాడు.

"రక్షణ పోలీసు దళాన్ని ఏర్పాటు చేసిన మరుక్షణమే రష్యన్లు ప్రచన్న యుద్ధాని పశ్చిమజర్మనీలోకి తీసుకొని రాగలరు ఆయుధాలు తయారుచేసి ప్రతిచోటా సమ్మెలు, కల్లోలాలు బయలు దేరగలవు పశ్చిమ జర్మనీ పరిహద్దుల వెంట రష్యన్ టాంకులు పహారాకాయబడి, పశ్చిమ జర్మనీలోకి పశ్చిమ రాజ్య వ్యతిరేక కరపత్రాలు వస్తేచాలు. పశ్చిమ జర్మనీ ఆర్థిక వ్యవస్థ అంతా తలకిందులవుతుంది పశ్చిమ రాజ్యాల ఆధ్వర్యం కింద జర్మన్ సైన్యం ఏర్పడటానికి మేము ఎప్పుడూ అంగీకరించం ఐక్య యూరప్ రక్షణ పేరట్లో జర్మనీ సైన్యం ఉండాలని అంటాం ఇది జర్మనీ స్వాతంత్ర్యం పొందిన తరువాతనే జరగాలి

తూర్పు పశ్చిమ రాజ్యాల పెత్తనం ఎంత మాత్రమూలేకుండా ఉభయ ప్రాంతాలూ, స్వేచ్ఛగా ఎన్నుకోబడ్డ ప్రభుత్వంకింద ఏకం కావాలి జర్మనీ, అట్లాంటిక్ ఒప్పందంలో చేరకూడదు తూర్పురాజ్యాలలోగాని, పశ్చిమ రాజ్యాలలోగాని చేరకూడదు ఐక్య యూరప్ ఫెడరేషన్ మాదో స్వతంత్ర ఉజ్జీగాఉండాలి" అని హెల్మడ్ వెక్ బ్రోయిషిటర్ వివరించాడు

తూర్పు జర్మన్ అధ్యక్షుని ప్రకటన

బెర్లిన్, సెప్టెంబరు 2 యుద్ధంలో జర్మనీ రష్యాతోనూ, ఇతర అభ్యుదయప్రజలతోనూ కలిసి శాంతికోసం పోరాడుతుందని తూర్పు జర్మనీ అధ్యక్షుడు విల్హెల్మ్ పీక్ నేడిక్కడ ప్రకటించాడు.

ఆంగ్లో అమెరికను సామ్రాజ్యవాదులు శాంతినిశోకి ప్రభావర్గానికి పాడి చేసినప్పటికీ మరోకయుద్ధం వస్తుందని ఆయన అన్నాడు.

రష్యాతో వ్యాపారం బ్రిటనుకు లాభదాయకమని అట్లీ

రక్షణ సన్నాహాలకు భంగం కలగదని చర్చిల్ కు బ్రిటిష్ ప్రధాని జవాబు

లండన్, సెప్టెంబర్ 3: "తూర్పు, పశ్చిమ యూరోపుల వ్యాపారాన్ని ఆటంకం పరిచే ఇనప తెరను తగిలిందటమన్నది మాప్రభుత్వ విధానమేకాదు రష్యాకు బ్రిటన్ పంపుతున్న యంత్ర సామగ్రి ఉత్పత్తులకూ అనుకూలమైన ఒక వాణిజ్య ఒప్పందాన్నమపరించి సంపదుడుతున్నది రష్యా మనకు ఆహారపదార్థాలనూ, కలపనూ ఒప్పందంప్రకారం పంపి తీవమాట నిలుపుకుంటున్నది కనుక మనంకూడా మనమాటను నిలుపుకోవటం అవసరం" అని బ్రిటిష్ ప్రధాని అట్లీ కన్సర్వేటివ్ నాయకుడు చర్చిల్ ఇటీవల చేసిన ప్రశ్నకు సమాధానంగా పార్లమెంటు సభ్యులకు రేడియో ప్రసంగం చేస్తూ హెచ్చరించాడు.

బ్రిటన్ పంపుతున్న యంత్ర సామగ్రులు టాంకుల ఉత్పత్తితోడ్పడుతున్నదనీ, ఆ సామగ్రుల ఉత్పత్తిని పరిశీలిస్తున్న రష్యన్ ఇన్స్‌పెక్టర్లు సైనిక రహస్యాలను పేకరిస్తున్నారనీ చర్చిల్ ఆరోపించాడు. బ్రిటన్ ఎగుమతులవల్ల బ్రిటిష్ రక్షణ సన్నాహాలకు ఎటువంటి చిక్కూ కలక్కుండా జాగ్రత్త తీసుకోబడుతున్నదనీ, రష్యన్ ఇన్స్‌పెక్టర్లకు సైనిక రహస్యాలు అందే అవకాశం లేకుండా చూడవలసినదని ఉత్తరువులు ఇవ్వబడినవనీ అట్లీ తెలియచేశాడు.

చర్చిల్ ధోరణినీ, పోలియట్ యూనియన్ చర్యలను విమర్శిస్తూ అట్లీ ఈ క్రింది విధంగా ప్రసంగించాడు.

"ఇప్పుడు బ్రిటిష్ రక్షణ సన్నాహాలను పెంచవలసి రావటానికి సోవియట్ ప్రభుత్వ వైఖరి కారణం బ్రిటనుకు దురాక్రమణోద్దేశాలు లేవు, అయితే మా జీవితి నిధానాన్ని రక్షించుకొనటానికి మేము సిద్ధంగానే ఉన్నాము రష్యన్ నాయకులు శాంతినినురించి ఎంతో మాట్లాడినారు కాని వారి చర్యలు మాగ్రాంప్రపంచం అంతటికీ అందోళనను కలిగిస్తున్నవి. ఇప్పటికయినా వారు అందరినీ సమానరీతిని పరిచయిస్తామని అన్న విధేదాలనుగురించి రష్యాతో చర్చించటానికి మేము మెప్పుడూ సిద్ధమే.

మేము రష్యా అంతరంగికి వ్యతిరోధాల్లో జోక్యం కలిగించుకోదలచలేదు. రష్యన్ వస్తువు వ్యవస్థ ఉత్తమంగా భావించుకుంటే దాని ఉత్తమ ఫలితాలను ప్రపంచానికి చూపుచక్కుకు ఒకరితో పోల్చబడటానికి మాకెప్పుడూ భయంలేదు.

అయితే బ్రిటన్ రష్యాకు చేస్తున్న ఎగుమతులు బ్రిటన్‌యొక్క ఇతర అవసరాలకు ఇబ్బందికలిగిందవు రష్యాత

"ఈ నెల ఆహార పరిస్థితి కొంత మెరుగైనది"

అసెంబ్లీలో అవ్యవధి ప్రశ్నపై ఆహారమంత్రి సమాధానం

చెన్నపట్నం, సెప్టెంబరు 2: చెన్నరాష్ట్రంలో గతమాసంకన్న ఈ నెల పరిస్థితి కొంత మెరుగుపడినదనియు, ఈ ఏడాది అనుభవంతో వచ్చే ఏడు మద్రాసు ప్రభుత్వం బాగా జాగ్రత్త పడగలదనియు, ఆహారమంత్రి శ్రీ కె. విశ్వనాథయ్యగారు నేడు మద్రాసు అసెంబ్లీలో ఎం. ఎ. ముత్తయ్యచెట్టిగారి ప్రశ్నకు సమాధానముగా తెలిపిరి.

ఆహారమంత్రి ఇటుల తెలిపిరి: "1950 లో 2 లక్షల 80 వేల టన్నుల బియ్యములో లక్ష 73 వేల టన్నులే చేరినవి. ఇంకా 56 వేల, 827 టన్నుల బియ్యం రావలసియున్నది. బర్మాసుంచి వచ్చే బియ్యములో కొంత బియ్యం ఈరాష్ట్రమునకు కేటాయించినారో అధికారరీత్యా తెలియదు. గాని 55,882 టన్నులు ఉండవచ్చును."

మార్చిలో 8 లక్షల టన్నుల ధాన్యములు కొరవడునని తలంచినప్పటినుంచి, భారత ప్రభుత్వమునకు తెలిపి సర్వదర్యలను మద్రాసు ప్రభుత్వం గైకొనుచుండెననియు, ధాన్య సేకరణ చురుకుగా సాగుచున్నదనియు, మద్రాసు ప్రభుత్వం మొత్తమీద అప్రమత్తతతోనే వ్యవహరించుచున్నదనియు ఇకముందు బాగా జాగ్రత్తపడగలదనియు మంత్రిగారు తెలిపిరి.

ఆహారస్థితినిగూర్చి చర్చింపవలెనని అసెంబ్లీ సభ్యుల కోర్కె

చెన్నపట్నం, సెప్టెంబర్ 2 మద్రాసు అసెంబ్లీ యీవాళ స్పీకరు శ్రీ కె. శివషణ్ముగంపిళ్లగారి అధ్యక్షతను సమావేశమైనపుడు ప్రశ్నోత్తరములకు తరువాత చెట్టినాడురాజా ముత్తయ్యచెట్టియార్ లేచి ఆహారకొరతగూర్చి అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరములు పరియైన విధమున నివ్వని కారణమున ముఖ్యంగా దేశంలో బియ్యంకొరతగూర్చియు, బర్మాలో బియ్యం విశేషముగానున్నదనీ అబియ్యము తెప్పించుటకు ప్రభుత్వము ఎందుకు ప్రయత్నించకూడదనే విషయమునుగూర్చి రాబోవు వారమున ఒకరోజుగాని కనీసం ఒకగంటసేపైనాగాని చర్చకు అవకాశ మివ్వవలెనని కోరిరి.

సభానాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు కొన్నిసలవారు యీ దినం మధ్యాహ్నం ఆహారస్థితినిగూర్చి చర్చ గావింపనున్నారని ఆ చర్చల సారాంశము ఏమి తేలగలదో తెలిసినమీదట అవసరమైతే రాబోవు వారంలో ఆహార విషయమై చర్చకు ఒకరోజుగాని లేదా కొన్ని గంటలవ్యవధినిగాని ఒకసంగటిగూర్చి ఆలోచించవచ్చునని తెలిపిరి. ఆపైని రాజా ముత్తయ్యచెట్టిగారు తమ కోరికను ప్రస్తుతమునకు ఉపసంహరించుకొనిరి.

ప్రభుత్వ విద్యావిధానము

మద్రాసు అసెంబ్లీలో ప్రశ్నోత్తరములు

చెన్నపట్నం, సెప్టెంబర్ 1 స్పష్టమైన భాషావిధాన సందర్భమున ప్రభుత్వమునకు అనేక రాయబారములు వచ్చినవని విద్యామంత్రి, గౌ॥ కె. మాధవమీనన్ గారు నేడు మద్రాసు అసెంబ్లీ ప్రశ్నోత్తరముల సమయమున బేగంఅమీరుద్దీన్ గారికి సమాధానముగా తెలిపిరి. ఉపప్రశ్నలకు సమాధానముగా హిందీ వ్యతిరేకులు తర, తమ వర్గములవారు తమ అభిప్రాయములు తెలిపినారనియు, వివిధ విద్యాసంస్థల సంప్రదించినమీదట వారి సూచనలు ఎంతవరకు ఆచరణీయమో తెలుపవలసినదిగా విద్యాశాఖా డైరక్టరును కోరితిమనియు, సెకండ్ ఫారంలోగూడా ఈవిధానమును అమలుపరచవచ్చునని యును, మంత్రిగారు చెప్పిరి.

చూలైమిల్సు

ఎం. కన్నియప్పన్ గారికి సమాధానముగా ఈ నెల 15 వ తేదీనుంచి చూలై మిల్సు మూసివేసెదమని అధికారులకు తెలియజేయబడెనవియు, ప్రత్తిలేక మూసివేయుచున్నామని వారి వాదమనియు, బొంబాయి ఒక్సైల్ కమిషనరుకు ఈ సంగతి తెలుపగా ఈమిల్లుకు ప్రత్తిలేనపుడు జలగాంలోని భాంజేమిల్లుకు 701 బేళ్ళప్రత్తి ఎందుకు తరలించినవారో సంజాయిషీ అడగవలె ననియు కార్మిక మంత్రి సీతారామరెడ్డిగారు తెలిపిరి. ధర్మ సత్సలంగారు తమిళంలో సమాధానమును అనువదించిరి.

ప్రభుత్వంవారు దీనిని వడిపెదరా అను ఉపప్రశ్నకు మిల్లువారు ప్రభుత్వ సూచనలకు ఒప్పుకొనే స్థితిలో ఉన్నారనియు, అదేదో తేలినమీదట ఏసంగతిగాని ప్రభుత్వం విచారించెదరని సీతారామరెడ్డిగారు తమిళంలో చెప్పిరి.

శ్రీపెరంబుదూరు సహకారసంఘం

శ్రీపెరంబుదూరు ఉత్పత్తి వినియోగదార్ల సహకారసంఘ రెక్కలతికారులు వచ్చినందున విచారణ జరుగుచున్నదని ఎస్. ఎస్. వరదాచారిగారికి సమాధానముగా ఆహార మంత్రి తెలిపిరి. ఉపప్రశ్నలకు సమాధానముగా మొదటనివిలో పస్ల ఇళాఖవారిచే విచారణ జరుగలేదనియు సహకారశాఖ తనిఖీఉద్యోగులచే విచారణచేయుచున్నారనియు, విచారణ నివేదిక ప్రచురించబడుననియు, ఈ సంఘము రెండవప్రత్యేకఆధారము ప్రదర్శించలేదనియు సహకారసంఘంలో కేరంజరగదని విచారణ జరుగదరానికి తాముఅంగీకరించనుననియు, తప్పు ఉన్నచోట విచారణ జరుగుచున్నదనియు తెలిపిరి మంత్రిగారి సమాధానం తృప్తికరంగా లేనందున అరగంటచర్చ కావలెనని గౌరవ సభ్యుడు కోరగా స్పీకరు ఇప్పుడు అవసరం లేదనిరి.

గ్రామాలకు బ్యాంకింగ్ సౌకర్యాలు

గ్రామాలకు బ్యాంకింగ్ సౌకర్యముల వ్యాప్తిచేయుటకు తగు సూచనలు గావింపగా భారతప్రభుత్వంవారు ఒక సంఘమును నియమింప నవంబరులో నిర్ణయించినారనియు, వారి నివేదిక వచ్చినతరువాతి గైకొనబడుననియు ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు సహకారశాఖల మీద డిగెదరనియు, విశ్రాంతి మందిరములు వీలులేనప్పుడు, మరి అనత్యమైనప్పుడే ఈ మార్పు చేయుచుందురుగారి

చంద్రగిరి డివిజనులో తక్కావీ

చంద్రగిరి డివిజనులో పుత్తూరు, తిరుతని కాళహస్తి తాలూకాలలో వర్షాలు సరిగా పడనందున తక్కావీబుణాల వసూళ్లు 1859 ఫసలీనుంచి 1860 వరకూ వాయిదా చేయబడినవి రెవిన్యూమంత్రి పీతారామరెడ్డిగారు సాగప్పగారికి సమాధానముగా పలికిరి రైత్వారీ తాలూకాల పరిస్థితి అటులే లేదు గనుక ఆ గ్రామముల కోసర్య పర్తించెదనిరి

ఆదర్శ గృహములు

గ్రామాలలో ఆదర్శగృహముల నిర్మించు ప్రణాళిక ప్రభుత్వ ఆలోచనలోలేదని గృహనిర్మాణమంత్రి సంజీవరెడ్డిగారు సాగప్పగారికి సమాధానమిచ్చిరి చేయనలసిన కార్యము లెన్నో యున్నవనియు, కార్మికుల ఇండ్లు అంగు ఒకటనియు, తరువాతనే అవసరమని తెలిపిరి

రాయలసీమకు విశ్వకళా పరిషత్తు

చెన్నపట్నం, సెప్టెంబరు 2: రాయలసీమకు ప్రత్యేక విశ్వకళాపరిషత్తు ఏర్పరచు విషయము ప్రభుత్వ ఆలోచనలో లేదనియు, ఆర్థిక ఇబ్బందులు ఇందుకు కారణమని విద్యామంత్రి మాధవమీనన్ గారు సాగప్పగారికి సమాధానముగా నేడు అసెంబ్లీలో చెప్పిరి ఈ ఇబ్బంది తీరాక మాట ఏమనగా అప్పటిసంగతి ఇప్పుడు చెప్పలేమనిరి.

పెట్రోలురేషను ఇంకా ఉత్తర్వులు రాలేదు

చెన్నపట్నం, సెప్టెంబరు 2: పెట్రోలు రేషను రద్దుచేయుచూ ఇంకా ఉత్తర్వులు రాలేదనియు, బహుళామార్గ మధ్యము వద్ద ఉండిఉండవచ్చునని యు రవాణాశాఖమంత్రి గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ నివర్తి వారి ప్రశ్నకు సమాధానముగా తెలిపిరి

నగరాభివృద్ధి చట్టం

అసెంబ్లీలో చర్చకు మంత్రి ప్రతిపాదన

మదరాసు, సెప్టెంబర్ 2 మద్రాసు అసెంబ్లీలో నేడు నగరాభివృద్ధి ట్రస్టు చట్ట సవరణ బిల్లు జాయింటు సెలక్టుకమిటీ నివేదికను వెంటనే చర్చింపగోరుచు, శ్రీ మాధవమీనన్ గారు నగరాభివృద్ధి ట్రస్టు బోర్డు సభ్యుల సంఖ్యను 10 వరకు పెంచుటకు, అధ్యక్షుడు 10 వేల రూపాయలవరకు కంట్రాక్టుల నిచ్చుటకు అధికార మొసగుటకు యీ బిల్లు ఉద్దేశిస్తున్నదనిరి

చెట్టినాడు రాజాముత్తయ్యచెట్టిగారు నగరాభివృద్ధి ట్రస్టుబోర్డు ధనవంతులయిండ్ల నిర్మాణసమస్యలను ఆలోచించుటకు బదులు సామాన్యజనులకు గృహవసతులు కల్పించుటకు తలపెట్టినదిగాచేయుట ముఖ్యమనియు బోర్డులో వాణిజ్యసంఘముల ప్రతినిధి స్థానముం దంట అవసరమనినుడివిరి

శ్రీ కె. సీతారామరెడ్డి గారు బదులు చెప్పుచూ శ్రీ నటేశన్, ముత్తయ్యచెట్టియార్ గార్లు కోరినట్లు దక్షిణ వాణిజ్య సంఘమునకు మాత్రం ప్రాతినిధ్య మివ్వవలె నాన్యపడినది నగరములో 5 వాణిజ్య సంఘములున్నవని వాటిలో ఇండి ముస్లిం ప్రతినిధుల్ని ప్రభుత్వం యీ బోర్డుకు నామినేటు చేయదలచి యున్నదని పలికిరి బోర్డుకు ప్రభుత్వం చేసే ధనసహాయము చాలా తక్కువగా నున్నదని తెలుపబడిన విమర్శకు ప్రత్యుత్తరముగా ఢిల్లీ బోర్డుకుగాని, కలకత్తా బోర్డుకు గాని ప్రభుత్వం అసలు యేవిధమైన ధనసహాయము వాగ్దానం చేయలేదని యీప్రభుత్వం మాత్రం 2½ లక్షలవరకు బోర్డు వ్యవహారాల నిర్వహణకై నిర్వదలచినదని తెలిపిరి ఆ పైని పథకాలు బిల్లును ఆలోచనకై తీసుకొనుటకు అనుమతి నూచించిన తరువాత స్పీకరు సభను మంగళవారం ఉదయం 11 గంటల వరకు వాయిదా వేసెను

ఫ్రెంచి ఇండియా భారత దేశ సంబంధములు

—(o)—

ఫ్రెంచి కమిషనర్‌తో కేస్కార్ చర్చ

పుదుచ్చేరి సెప్టెంబరు 2 భారత ప్రభుత్వపై దేశ కార్యాలయ డిప్యూటీ మంత్రి డా॥ కేస్కర్ గారు నేడు ఫ్రెంచి ఇండియా కమిషనర్ మేజార్డుగారితో యిష్టాగోష్ఠిగా చర్చలు జరిపి ఫ్రెంచి ఇండియాపనుకు దాని చుట్టునున్న భారతి యూనియన్ భూభాగముల కను మధ్య సంబంధములను గూర్చియు, భూకట్టుమును గూర్చియు చర్చలు జరిగినని తెలియుచున్నది

మధ్యాహ్న సమయమున డా॥ కేస్కరు గారు భారత కౌన్సలేటును దర్శించి ఫ్రెంచి పార్లమెంటులో ఫ్రెంచి ఇండియా సభ్యులను లాంబర్టు సౌర్వెన్ గారికి దర్శనమిచ్చి మాట్లాడిరి పుదుచ్చేరి పరిస్థితులను, ఇతర ఫ్రెంచి భూభాగముల పరిస్థితులను తాను డా॥ కేస్కరు గారికి వివరించి చెప్పినని సౌర్వెన్ గారు తరువాత ప్రెస్ ట్రస్టువారితో చెప్పిరి "వారు తెలిపినంతవరకు ఫ్రెంచి ప్రజలు ఫ్రెంచి ఇండియాను భారతప్రభుత్వమునకు అనుకూలముగా నున్నారని నేను డా॥ కేస్కర్ గారితో చెప్పితిని' అని లాంబర్టు సౌర్వెన్ గారు చెప్పిరి ఫ్రెంచి ఇండియా భవిష్యత్తును సుహృద్భావమున పరిష్కరించుకొని ప్రస్తుతి అనిశ్చితిత్వమును అంతమొనర్చుటకు తాను డా॥ కేస్కరుతో చెప్పినని సౌర్వెన్ గారనిరి

భారత కౌన్సల్ జనరలు శ్రీ ఆర్. కె. టాండన్ గారు డా॥ కేస్కరు గౌరవార్థమునకు ఫ్రెంచి ఇండియా కమిషనరు మున్నగు అనేక ప్రముఖులు వచ్చిరి మేజార్డుగారు డా॥ కేస్కరుకు విందుచేసిరి.

కర్నూలుజిల్లాలో క్షామ సూచనలు

ధాన్యాల ఎగుమతి, సేకరణ ఆపాలని జిల్లాబోర్డు తీర్మానం

కర్నూలు, ఆగస్టు 3 "కర్నూలు జిల్లాలోని కొన్ని తాలూకాల్లో వానలుకురువక ఇప్పటివరకూ విత్తుటయే జరగలేదు. క్షామము వ్యాపించే సూచనలు కనుపిస్తున్నవి కనుక యీ జిల్లానుండి ఆహార ధాన్యాల సేకరణ చేయరాదు తక్షణమే ఆపాలి కలెక్టరు అనులు జరుపుచున్న ధాన్య సేకరణనుకూడా వెంటనే ఆపాలి" అని నిన్న బి. వి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమైన కర్నూలు జిల్లా బోర్డు తీర్మానించింది (స్వ వి)

దుంట అవసరమనినుడివిరి

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు యిట్టి ట్రస్టుబోర్డులు మదరాసు నగరమునకే గాక, రాజధానిలోగల ఇతరపెద్ద పట్టణాలకు కూడా ఏర్పాటుచేస్తే మంచిదనునని కార్పరేషనుకు యీ ట్రస్టుబోర్డుకు గల అధికారముల విషయమై ప్రభుత్వమునకు స్థిరమైనఅభిప్రాయములేకపోవడం విచారకరమని బిల్లులోని ఆటంకములవల్ల నగరాభివృద్ధి బోర్డు యేమాత్రం ప్రయోజనకరము గాను ఉపయోగమైన విధమునను వ్యవహరింపజాలదని నగరాభివృద్ధి బోర్డువారు తొందరగా పనిజరుపుకొనవలెనంటే కొన్ని అధికారాలు బోర్డుకు ఉండితీరవలెనని నుడివిరి.

శ్రీ మీనాక్షిసుందరం గారు ట్రస్టుబోర్డులో వాణిజ్యసంస్థలకు ప్రతినిధ్యము ఉండుట చాలా ముఖ్యమని దక్షిణ ఇండియా వాణిజ్యసంఘము పురాతనమైన వాణిజ్యసంస్థ అయి యున్నందున అట్టిసంస్థకు ప్రాతినిధ్యం తప్పక నివ్వవలెనని అవసరమైతే యితరవాణిజ్యసంఘాలకు కూడా ప్రాతినిధ్యమిస్తే యివ్వవచ్చునని నుడివిరి.

శ్రీ యస్ యస్. వరదాచారిగారు బొంబాయిలో నగరాభివృద్ధి స్కీములు వ్యవహారములను కార్పొరేషనుకు సంబంధించిన కొన్ని కమిటీ చూచుకొంటున్నదని ఆ విధముగా మదరాసులో కూడా ప్రత్యేకబోర్డుగాక, కార్పొరేషనుకు సంబంధించిన కమిటీకి యీ బాధ్యతి ఒప్పచెప్పి యుండవచ్చునని రిప్రభుత్వము యిట్టి ప్రత్యేకబోర్డు ఏర్పరుపనిశ్చయించి యున్నందున బోర్డు వ్యవహారములు సరళ రీతిని పాటుటకు కావలసిన అధికారము లిచ్చినపనుల పొగునట్లు చూచుట మంచిదనియు బిల్లులో గల కొన్ని అనవసరమైన షరతులను తొలగించవలెనని కోరిరి

మంత్రి మాధవమీనన్ గారు బదులు చెప్పుచూ శ్రీ నటేశన్, ముత్తయ్యచెట్టియార్ గార్లు కోరినట్లు దక్షిణ వాణిజ్య సంఘమునకు మాత్రం ప్రాతినిధ్య మివ్వవలె నాన్యపడినది నగరములో 5 వాణిజ్య సంఘములున్నవని వాటిలో ఇండి ముస్లిం ప్రతినిధుల్ని ప్రభుత్వం యీ బోర్డుకు నామినేటు చేయదలచి యున్నదని పలికిరి బోర్డుకు ప్రభుత్వం చేసే ధనసహాయము చాలా తక్కువగా నున్నదని తెలుపబడిన విమర్శకు ప్రత్యుత్తరముగా ఢిల్లీ బోర్డుకుగాని, కలకత్తా బోర్డుకు గాని ప్రభుత్వం అసలు యేవిధమైన ధనసహాయము వాగ్దానం చేయలేదని యీప్రభుత్వం మాత్రం 2½ లక్షలవరకు బోర్డు వ్యవహారాల నిర్వహణకై నివ్వదలచినదని తెలిపిరి ఆ పైని పథకాలు బిల్లును ఆలోచనకై తీసుకొనుటకు అనుమతి నూచించిన తరువాత స్పీకరు సభను మంగళవారం ఉదయం 11 గంటల వరకు వాయిదా వేసెను

రాష్ట్ర ఆహార పరిస్థితిపై కౌన్సిలులో మంత్రి వివరణ

సభ్యుని ధూర్తవిమర్శకు అధ్యక్షుని మందలింపు

చెన్నపట్నం సెప్టెంబరు 2 నేడు కొన్సిలులో ఆహారస్థితిని చర్చింపవలెనని ఆహారమంత్రి ప్రతిపాదించిరి బొల్లిని వారాయణస్వామి నాయుడుగారు తిరువరణలను ప్రతిపాదించుచు చెన్నరాష్ట్రపు లోటు ఎంతో, నిల్వలు ఎంతో తెలుసుకొని, తమప్రణాళికను నిర్వచించుకోవలె ననిరి

చెన్నరాష్ట్రమునకు 8 లక్షలటన్నులు ఈ సాలుకు కావలసి ఉండునని భారతప్రభుత్వమునకు విన్నవించి ఉంటిమనియు, అప్పుడు వారు మూడులక్షలు టన్నులే ఇవ్వగలమన్నారనియు, మరో 2½ లక్షల టన్నులు తర్వాతి ఇచ్చెదమన్నారనియు, గోధుమను, బియ్యం కలసి 5½ లక్షలు టన్నులు వారు ఇచ్చినదరనియు తెలిపిరి మనరాష్ట్రములో వర్షాలు పడనందున ఇంకా అవసరము ఎక్కువైనదనిరి

వారాయణస్వామి నాయుడుగారు జనవరిలో ధాన్యసేకరణజల్ల ఎంతసంపాదించగలమని భారతప్రభుత్వానికి తెలిపినారని అడిగారనిరి భారతప్రభుత్వంవారు ఏమంటే దానికి దూదూ బసవన్నాపలె తలఊపడమా? లేక ఏదిరించుటమా అని అడిగిరి

మంత్రిమాధవమీనన్ గారు ఈ సాలుకు 12 లక్షలు టన్నులబియ్యం, ఒకలక్ష టన్నుల జొన్నలూ సేకరించగలమని తెలిపినామనిరి క్రిందటేడు 13 16 లక్షల టన్నుల బియ్యము లక్షటన్నుల జొన్నలు సేకరించ బడినవనిరి వారాయణస్వామినాయుడుగారు అయిదు నిమిషాలలో పదిసార్లు "దూదూబసవన్న" "దూదూ బసవన్న" అని చెప్పచుండగా అధ్యక్షులవారిని మందలించిరి "మీరు సభార్హము, గౌరవము, అగు భాషను ప్రయోగించవలెను. సత్యత్తుగా ఏదైనా హామీత చెప్పదల్చుగాని అదేపనిగా పదేపదే అనుటను ఉపయోగించుట మర్యాదగాదు నేను అంగీకరించను" అని అధ్యక్షులు గట్టిగా మందలించిరి

వారాయణస్వామినాయుడుగారు 10 లక్షల టన్నులకన్న హామీ పేరిందుట కష్టమని ప్రభుత్వమిచ్చిన లెక్కలు తప్పులు అనిరి అందువల్లనే ప్రజలకి అవస్థలువచ్చి పడినవనిరి

భారత ప్రభుత్వ స్వయంపోషక ప్రణాళికతో, కంట్రోళ్లతో మద్రాసు ప్రభుత్వం తెగతెంపులు చేసుకొని వెంటనే లక్షటన్నుల ఆహారధాన్యాలు దిగుమతి చేయించుకోవలెనని వారాయణస్వామినాయుడుగారు తమ సవరణలో తెలిపిరి ఏప్రణాళికను అంగీకరించినా, శాసనసభల సంప్రదించవలెనని తమ సవరణలో వివరించిరి ఆర్ సూర్యనారాయణరావుగారు ఆరుజొన్నల బియ్యంతో ప్రజలను ఎన్నాళ్లు బ్రతికియున్నారని అడిగిరి భారత ప్రభుత్వంవారికి మనకష్టములను తెలిపి, వారిని రప్పించి శుద్ధకార్యమేనని గట్టిగా చెప్పవలెననిరి

ఆర్ సూర్యనారాయణగారు, విగ్యుత్శక్తి ఉత్పత్తిగత కొన్నేండ్లనుండి హెచ్చుచున్నను, వ్యవసాయదారులకిచ్చే విద్యుచ్ఛక్తి తగ్గుచున్నదనియు, అట్లు చేసిన పంటలు ఎక్కువ ఎట్లుకొనవలెననియు ప్రశ్నించిరి తొమ్మిది జిల్లాలలో తీవ్రతర ఉత్పత్తిధానం అనుసరించుచున్నారు, కాని రయితులకు ఎటువంటి రక్షణనపు ఎగువులుకావాలో యింకేమి కొరతలున్నాయో మంత్రులు స్వయంగా పోయి కనుక్కుంటే గాని ఏంచి ఫలితం చేకూరదు. ధాన్యసేకరణ పోనను ద్రవ్యం ప్రభుత్వ కోశములలో మూల్గుచున్నది అది రయితులకు పంచి, కొనేవారి ధర పెరగకుండా రయితులకు ఎక్కువ ముట్టేటట్లు దాన్ని పంచినచో అధికోత్పత్తికి ప్రోత్సాహం కలుగగలదని, చెప్పిరి

ఇబ్రహీంగారు రాష్ట్రమంతా ధాన్యం ఉన్నాయని సంఖ్యలు తెల్పుచున్నారు కదా, అది లోటు జిల్లాలకు అందకుండుటకు ఎవరు కారకులని ప్రశ్నించిరి కేంద్ర ప్రభుత్వంవారు రాష్ట్రప్రభుత్వంవారిని నిమ్మడం లేదనిరి సింహళంనుంచి చిన్నద్వీపం 10000 టన్ కేంద్రప్రభుత్వంనుండి సంపాదించి మనకు అమ్మకానికి మనకుఎయిపు ఇవ్వకల్గినది మదరాసు ప్రభుత్వం సకాలానికి అమాత్రం తెప్పించుకోలేకపోయెననిరి

శ్రీ మెంకే వారాయణరావుగారు, పడమట గోదావరి కొన్ని లక్షలటన్నుల ఇతర జిల్లాలకు యిచ్చినామంటే, 10 అంగుళాల కాకి అంగుళ కేసను నిర్ణయించుట అన్యాయమనిరి అదియు కాకి కనుక యిస్తూ యున్నారనియు 40% వరకు రద్దుపోతే 4 అంగుళాలే అనుచనియు, కేసను దుకాణాలు అన్నిరకాలుగా తెరచియుండెదరనియు తెలిపిరి. ఆకలి వల్ల యింకా చావులులేకున్నా మనుచున్నారు. అదనపు జిల్లాలలో 10 అంగుళాల కేసను యివ్వాలనిరి కాగా పంపేశోట ఎక్కువ పండించుటకు ప్రోత్సహించాలి కాలుదాగలకు ½ వంతు వదిలి ½ వంతు గైకొనుట ధూర్తవ్యాపారులు తీసుకుంటారు కనుక పొరపాటే పేదవాడికి ప్రాప్తిస్తుంది. కాంగ్రెసు ప్రభుత్వం స్థిరపాలన దారులకు పనముయినా మిలుకుటలు చేటం చేయాలి నూరెకరాలున్న భూస్వామికాను స్వంత పేరి చేయకుంటే రయితుకు యిచ్చేస్తారను భయం చేత, కొలదారులను తొలగించి, స్వంతపేరి ప్రారంభించి, చేతకాక తప్పక పండించు మన్నారు అది అతనికి దేశానికి గూడా నష్టమే భూమి పంపకం సరిగా జరిగేటట్లు శాసనం చేయాలి స్వరాజ్యం సమృద్ధి సిద్ధాంతం అనుసరించి, భూమిని అందరికీ సరిసమానంగా పంచుటే, కరువు పోగొట్టుటకు సాధనమనిరి

ఉప్పి సాహెబు గారు, ధాన్యసేకరణ బలవంతంగా చేయరాదు, సౌమ్యంగా విన్నవించి సంపాదించాలనిరి ప్రభుత్వం వారు ధాన్యసేకరణ విధానంలో వక్రతలువలె లాభం పొందుచున్నారు. అట్లు చేయరాదనిరి గ్రామాన్ని పోలీసులు దినమంతా చుట్టివేసి, యిండ్లలో జొరబడి ధాన్యం తీసుకొనుట ప్రజలను హింసించుట కాదని ఆర్థికమంత్రి అనుట చిత్రంగా నుందనిరి

డా॥ అ. లక్ష్మణస్వామి మొదల్యార్ గారు, యీ కాపన సభలలో తెలుపు యీ విషయం చర్చించర వలసి వచ్చుట శోచనీయం అనిరి వెంటనే గడ్డుస్థితి వాటుట ఎట్లు అని ఆలోచించాలి 1948 ఆగస్టులో 5 లక్షల టన్నులంటే చాలవన్న ప్రభుత్వం 1950 ఆగస్టులో అందుసగుంపరకతో ఘరవాలేదని నమ్మమంటే నమ్మడమెట్లాగు. కేంద్ర ప్రభుత్వంలోను, మదరాసులోను గూడ ఆహారశాఖమంత్రులు అనేకసారులు మారిరి ప్రతిక్షణమంత్రి ఏదోక్షణమంత్రి చెపుతూ ఉంటాడు ఏదో సూక్తులు చెప్పడం కన్న, సరకు తెప్పించి రేషను తగ్గించకుండా చేయుటట్లు అని ఆలోచించాలి గోధుమలు అందరు అరిగించుకోగలరా. కార్మికులకు అది వాడుకనే అవకాశం సమర్థతయుండదు 16 ఔన్సులు తినేకడుపు 8 ఔన్సులలో తృప్తి పడగల ఈ సభలో సభ్యులకు కొరవ మనం గోధుమలుయిచ్చేది. ఈ సభ్యులను చూసే కరువుకుపడు. పేదవాళ్లు చింతచిగురుపప్పుడితో రాపెడుతింటేకాని తృప్తిపుండదు బియ్యంబస్తాలు రైలుస్టేషనులో రవాణాకాక చెడిపోతున్నాయి

"ఉత్తరప్రదేశంనుండి 40000 టన్నులు తెప్పించుటకు 108 కోట్లు నష్టపోయిరి కాని మన రాష్ట్రంలో రయితులవద్ద మిగిలిధాన్యం అన్ని తక్కువధరకు బలవంతంగా తీసుకుంటున్నారు. 1951 సం॥ ఇండియా స్వయంసమృద్ధికావాలన్నారు కానిమనదరాసు ఎన్నటికి స్వయంసమృద్ధి కాదేమో యిదివరకెన్నడు లేదు కనుక ఆతరువాతకూడా దిగుమతులుండాలని కేంద్రప్రభుత్వానికి ఘోషగచెప్పినారా? 5 సం॥ లలో యీ రాష్ట్రంస్వయంసమృద్ధి కాగదని 1948 లో మంత్రి రాజనుగారు చెప్పిరి. రెండేండ్లుగడచింది, ఎంతపని జరిగింది? 51 తరువాతి 58 వరకు ఏమిచేయదలచిరి ఆహారంవిషయంలో మాత్రం ఎంగుకు స్వయంసమృద్ధిగా నుండాలికి ఇతర వస్తువులవిషయంలో ఉండకలదా?

జనరిలాగునులను రద్దుచేసిరి పాలాలు అభివృద్ధిచేయుటకు మగుపుపెట్టేవారు లేరు మిరాసిదారులు గ్రామాలకు పాలంలోనికి నలిగే చంపుతారేమోనని భయపడుదున్నారు. ప్రభుత్వం వ్యవసాయశాఖలీలపూర్తి ఏవో పెద్దకబుర్లు చెప్పి, యిలాంటి పరిస్థితులు తెచ్చిపెట్టుటకన్న నిశ్చయంగ ఘనాయం చేసిన బాగుండును పోలీసు సిబ్బందితో భయపెట్టి గ్రామస్థుల ధాన్యం తీసుకోవడం కన్న, ఆమిరికాసుండి ఎక్కువనరిచ్చి మైలో దిగుమతి చేసుకోవడంకన్న, బర్మా నుండి బియ్యం సులభంగా దిగుమతి చేసుకోరాదా? తిండి తక్కువన్నై అనేక కోరాలు వచ్చి ప్రజలు చస్తే అని ఆశలిచావులే అని పేంచుకుంటాయి. ఆకలికడుపులా కమ్యూనిస్టు ప్రచారానికి దోహదం కలగక ప్రభుత్వం వారి ఆహారవిభాగం మూసారి" అని డా॥ అ. అ. మదల్యారుగారు సూచించిరి

చర్చ యింకో నాటికి వాయిదా వేసుటకు తమకు అభ్యంతరం లేదనియు తిరిగి యీ సెలాఖరులోగా సమావేశం కావలసిన, హిందూ ధర్మదాయాలబిల్లు యీ సమావేశంలో వచ్చునో రాదో చెప్పజాలననియు, మంత్రి మాధవమీనన్ గారు తెలిపిరి.

సభ కాలనిర్ణయం లేక వాయిదా వేయబడెను.

పరిస్థితి వివరణ

మదరాసు, సెప్ 2—మదరాసు కొన్సిలుసభ్యులకు ఆహారశాఖామంత్రిగారు ఆహార పరిస్థితినిగూర్చి యీ దిగువ వివరాలు తెలుపు ప్రకటన అందజేసిరి —

ఇండియా ప్రభుత్వంవారు సెప్టెంబరులో మదరాసుకు యివ్వదలచిన కోటా పంచిరి వారు అదివరకు ఇస్తామన్న బియ్యంకోటాలో 4000 టన్నులమాత్రం యిప్పటికి వచ్చినవి. గోధుమలు 18447 టన్నులు, రాగులు 31104 టన్నులు 32440 వచ్చినవి అదివరకు ఇచ్చిన 11816 టన్నుల కాక 20000 మధ్యప్రదేశంనుండి 8000 టన్నులు ఉత్తర ప్రదేశంనుండి పంపుచున్నారు. సింహళంనుండి బర్మా బియ్యం 10000 వేడో రేవో అదివరకు రేవులో దిగుమతి అయినవి 10688 టన్నులు. బియ్యం, ప్రదేశంనుండి 8 టన్నులు యింకా రావలసియున్నవి వాటిని త్వరగా తరలించుటకు మన ఉద్యోగి కొకడు పై రాష్ట్రములలోని ప్రత్యేకపనిచేయుచున్నాడు. వంటనే 5000 టన్నులు ఇతర ప్రదేశములకు పంపుచున్నారు. ఆకలికడుపులా కమ్యూనిస్టు ప్రచారానికి దోహదం కలగక ప్రభుత్వం వారి ఆహారవిభాగం మూసారి" అని డా॥ అ. అ. మదల్యారుగారు సూచించిరి

చర్చ యింకో నాటికి వాయిదా వేసుటకు తమకు అభ్యంతరం లేదనియు తిరిగి యీ సెలాఖరులోగా సమావేశం కావలసిన, హిందూ ధర్మదాయాలబిల్లు యీ సమావేశంలో వచ్చునో రాదో చెప్పజాలననియు, మంత్రి మాధవమీనన్ గారు తెలిపిరి.

సభ కాలనిర్ణయం లేక వాయిదా వేయబడెను.

పరిస్థితి వివరణ

మదరాసు, సెప్ 2—మదరాసు కొన్సిలుసభ్యులకు ఆహారశాఖామంత్రిగారు ఆహార పరిస్థితినిగూర్చి యీ దిగువ వివరాలు తెలుపు ప్రకటన అందజేసిరి —

ఇండియా ప్రభుత్వంవారు సెప్టెంబరులో మదరాసుకు యివ్వదలచిన కోటా పంచిరి వారు అదివరకు ఇస్తామన్న బియ్యంకోటాలో 4000 టన్నులమాత్రం యిప్పటికి వచ్చినవి. గోధుమలు 18447 టన్నులు, రాగులు 31104 టన్నులు 32440 వచ్చినవి అదివరకు ఇచ్చిన 11816 టన్నుల కాక 20000 మధ్యప్రదేశంనుండి 8000 టన్నులు ఉత్తర ప్రదేశంనుండి పంపుచున్నారు. సింహళంనుండి బర్మా బియ్యం 10000 వేడో రేవో అదివరకు రేవులో దిగుమతి అయినవి 10688 టన్నులు. బియ్యం, ప్రదేశంనుండి 8 టన్నులు యింకా రావలసియున్నవి వాటిని త్వరగా తరలించుటకు మన ఉద్యోగి కొకడు పై రాష్ట్రములలోని ప్రత్యేకపనిచేయుచున్నాడు. వంటనే 5000 టన్నులు ఇతర ప్రదేశములకు పంపుచున్నారు. ఆకలికడుపులా కమ్యూనిస్టు ప్రచారానికి దోహదం కలగక ప్రభుత్వం వారి ఆహారవిభాగం మూసారి" అని డా॥ అ. అ. మదల్యారుగారు సూచించిరి

చర్చ యింకో నాటికి వాయిదా వేసుటకు తమకు అభ్యంతరం లేదనియు తిరిగి యీ సెలాఖరులోగా సమావేశం కావలసిన, హిందూ ధర్మదాయాలబిల్లు యీ సమావేశంలో వచ్చునో రాదో చెప్పజాలననియు, మంత్రి మాధవమీనన్ గారు తెలిపిరి.

ఉయ్యాల ఊగుతున్న దిబ్రూఘర్ పట్టణం

భూమాత కోపోపశమనానికి భజనలు, సంకీర్తనలు

దిబ్రూఘర్, సెప్టెంబరు 2: ఎగువ అస్సాములో ముఖ్య వాణిజ్యకేంద్రమైన దిబ్రూఘర్ నేడు భూమాత ఊపుతున్న ఉయ్యాలలా ఊగుతున్నది. భూమాత గావిస్తున్న ఈ ఉయ్యాల ఊపు అందలి పౌరులను జోకొట్టి నిద్రపుచ్చడానికిగాక వారిని సురక్షిత ప్రాంతాల

విదేశాలతో ఇండియా వ్యాపారం

దిగుమతుల ఆధిక్యతలో 12 కోట్లు తగ్గుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1 "1949-49 సం॥ లో జరిపిన విదేశీ వ్యాపారంలో ఇండియా చేసిన దిగుమతుల విలువ, తాను చేసిన ఎగుమతుల విలువకన్నా 217 కోట్ల 6వ లక్షలరూపాయలు ఉన్నది 1949-50 సం॥లో ఆ శేషం 98 కోట్ల 18 లక్షల రూపాయలకి తగ్గిపోయింది. దిగుమతుల ఆధిక్యత తగ్గిపోటానికి కారణాలు మూడు: దిగుమతులపై నిర్బంధాలను విధించటము, ఆహార దిగుమతులు తగ్గిపోవటం, ద్రవ్యమారకపు విలువను తగ్గించడమూ వల్ల ఎగుమతులు పెరగటం" అని 1949-50 సం॥లు ఇండియా విదేశీ వ్యాపారంమీద భారత ప్రభుత్వం ప్రకటించిన బులెటిన్ తెలియజేస్తున్నది.

ద్రవ్యమారకపు విలువను తగ్గించడానికి ముందు మరియు పగటున పెలకు 84 కోట్ల 40 లక్షల రూపాయల విలువగల ఎగుమతులు చేసినట్లయితే, విలువ తగ్గించిన తరువాత అది 67 కోట్ల 69 లక్షలకు పెరిగిందనీ ఆ ప్రచురణ వివరించింది. సగటున పెలవారి దిగుమతుల విలువ 61 కోట్ల 8 లక్షలనుంచి, 41 కోట్ల 58 లక్షలకు దిగిపోయింది.

డాలర్ ప్రాంతపు దిగుమతులమీద పెట్టిన నిర్బంధాలవల్ల 1948-49 లో 37 కోట్ల 80 లక్షల రూపాయలుగానున్న దిగుమతుల ఆధిక్యత 1949-50 లో 18 లక్షలకు దిగిపోయింది. పరంబరునుంచి అసలు డాలరుప్రాంతాలకు ఇండియా ఇవ్వవలసిరాలేదు. 1949-50 సం॥ లో భూ, జలమార్గాలద్వారా ఇండియా చేసిన దిగుమతుల విలువ 802 కోట్ల 57 లక్షల ఎగుమతుల తరిగి ఎగుమతుల విలువ 509 కోట్ల 89 లక్షలు మండిజనుము, ఆహార పదార్థాల్లో దిగుమతుల తగ్గుదల 69 కోట్ల రూపాయలు

దూదే, నూలుపుడ్డల తేయాకులే, పశుసంబంధ ద్రవ్యాలు, తోళ్లు, నూనెగింజల ఎగుమతులు పెరగటంవల్ల మొత్తం ఎగుమతుల విలువ కిందటి సం॥ కన్నా 49 కోట్ల 81 లక్షలు పెరిగింది. కిందటి నూలుపుడ్డల ఎగుమతులు 80 కోట్లు, తేయాకు ఎగుమతులు 8½ కోట్లు పెరిగినవి. జూను, జులైనెలల ఎగుమతుల మాత్రం 1949-49 లో 172 కోట్ల 21 లక్షలు ఉన్నవి కాస్తా ఈ ఏడాది 143 కోట్ల 19 లక్షలకు దిగిపోయినవి

ఇండియానుంచి అందరికన్నా ఎక్కువ సరుకులు కొన్నదీ, ఎక్కువ సరుకు అమ్మినదీ కూడా బ్రిటన్ తరవాత అమెరికా, పాకిస్థాన్‌లు మాత్రమే.

జనుము కరవు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1. ప్రస్తుతం ఉన్న జనుము, జనుముపరుకుల కంట్రోళ్ళను ఇంకా కచ్చితంగా అమలు జరపటానికి భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది ఈ కంట్రోళ్లు త్వరలో ఎత్తివేయబడుతవని ఇటీవల వ్యాపరిస్తున్న వార్తలు నిరాధారమని అధికార రీత్యా ప్రకటించబడింది ప్రస్తుతపు జనుము ధరలు పరవంగానే ఉన్నవనీ, కొబట్టి వాటిని హెచ్చించటం జరగదనీ భారత ప్రభుత్వం భావిస్తున్నట్లూ తెలుస్తున్నది

వల్లమిరియాలపై ఎగుమతి సుంకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1 వల్లమిరియాల ఎగుమతిమీద పౌండుకూ 120 రూపాయలకన్నా మించరాదని భారత ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

భారత వాణిజ్య పారిశ్రామిక ఫెడరేషన్ సమావేశం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 1 భారత వాణిజ్య పారిశ్రామిక మండలుల ఫెడరేషన్ కార్యవర్గం నేటినుండి రెండురోజుల పాటు సమావేశాన్ని కులదీనాథ్ కిలాచందు అధ్యక్షతన ప్రారంభించింది. డా॥ డి. బిర్లా, శ్రీరాం, కె. శాలవ్, ఎం ఎ మాస్టర్, ఆర్. ఆర్. గుప్తా, కపూడియా, ఆర్ జె పరయా, జి డి. పోపాలు మొదలైనవారు పాల్గొన్నారు

వివిధ కంట్రోళ్ళ నిర్వహణనుగురించి, దిగుమతి కంట్రోళ్లు విచారణ సంఘం అధికారాలనుగురించి, సమావేశం నేడు చర్చించింది అధికోత్పత్తి కార్మిక గృహనిర్మాణం మొదలయిన సమస్యలను గురించి రేపు చర్చిస్తుంది

అమ్మవరం ప్రాంతాల వర్షాలు

ధర్మవరము, ఆగస్టు 80 గత వారములో వచ్చిన వానలవలన ఈ యూరి చెరువు నిండి పరదలు పారినవి. ఈ తాలూకా కుంటిగుడ్డి, గొట్లూరు, జాగనముద్రము, గుట్టూరు మున్నగు చెరువుల కూడ నిండినవి. ఇందువలన మాగాణి, పెట్టపెద్దు, ఇళ్ళకు గాలి ఇబ్బందులు యూళ్ళల్లోనవి. గత బుధ గురువారములలో 7 దినముల వాన పడినది.

కలరా

గత వారములో అంగిపట్లు కనబడినట్లు కనబడినట్లు సరుల మొత్తం నిన్న పాడుగూనినది. ఈ రెండు రోజులలో 6 గురు గతించినట్లు తెలిసినది ఇప్పటికిని పోలీసవారు చాలమంది శీఘ్రకాలయులలోనే తనిఖీలు చేస్తున్నారు. ఆరోగ్య శాఖవారు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇరవటకోట పండే మద్దిగ్రామంలోకూడ గతవారమున 7 మంది పోయి 4 గురు గతించినట్లు వార్తలు వచ్చినవి.

ఇరవటకోటలో కళ్యకోపరకేశ్వర్ పత్రమున సంస్కృత పండితుడు, విద్వాన్ శిరోమణి, శ్రీ. శ్రీనివాసాచార్యులుగారు కారణ దినములుండి నిరాటపర్వ కాలక్షేపము చేయుచున్నారు.

సికియాంగ్ రాష్ట్రం ఎవరి అధీనంలో ఉండాలి?

రష్యా, చైనాల ఉబలాటం-ప్రజల అభిలాష

న్యూఢిల్లీ, ఆగస్టు 31 సికియాంగ్ ప్రజలు రష్యన్ కామ్యూనిజానికాని, చైనా అధిపత్యాన్నిగాని కోరుకోవడం లేదు వారు స్వతంత్రంగా వుండాలని కోరుకుంటున్నారు. అని ఫ్రాంక్ కెస్పాఫ్ అనే ఆయన చెబుతున్నారు

కెస్పాఫ్ ఇన్నర్ మంగోలియానుండి సికియాంగ్, టిబెట్ లమీదుగా ఇండియాకు ఈ మధ్యనే చేరుకున్నారు. ఆయన వయస్సు 28 ఏండ్లు

ఈ సికియాంగ్ రాష్ట్రం ఎవరి ఆధీనంలో వుండాలనే విషయంలో రష్యన్‌లకు, చైనా కమ్యూనిస్టులకు ఎప్పుడూ కీచులాటలు జరుగుతూనే వుంటున్నాయని, ఏమైనా ఈ రెండు వర్గాలవారు గూడా దాన్ని స్వతంత్రంగా వుంచడానికి అనుమతించరని తేలదని ఆయన చెప్పారు. సికియాంగ్ ప్రజలలో చాలామంది తుర్కీ భాష మాట్లాడతారు వార్కి గనుక స్వాతంత్ర్యాన్ని ఇచ్చివట్లయితే, రష్యాలోగూడా ఇటువంటి అల్లరి బయలు దేరుతుందని రష్యా భావిస్తున్నది అని ఆయన చెప్పారు.

కెస్పాఫ్ మంగోలియాభాషను నేర్చుకొన్నాడు చైనా వచ్చారు త్వరలో కెలిఫోర్నియా రాష్ట్రంలో లోడి అనే పట్టణంలోవున్న తన స్వగృహానికి చేరుకోవాలని ఆశిస్తున్నారు

పండిట్ నెహ్రూనుగూర్చి సికియాంగ్ ప్రజలకు ఏమన్నా తెలుసునా అని ప్రతికా విలేకరులు కెస్పాఫ్‌ను ప్రశ్నించారు ఆ సంగతిని తాను విశదంగా చెప్పలేనని ఆయన అన్నారు కాని భారతదేశం స్వతంత్రతను పొందిన విషయం తెలిసి వారు చాలా సంతోషించారని ఆయన వెల్లడి చేశారు

85 మైళ్ళు పైకి వెళ్లిన రాకెట్ పిరంగి

న్యూమెక్సికోలో ప్రయోగములు

వైట్ సాండ్సు(న్యూమెక్సికో) ఆగస్టు 31 ఒక బ్రహ్మాండమైన రాకెట్, — ప్రపంచములో నిదివరకు కన్నదూ వినిని ఎక్కువంత పెద్ద రాకెట్ — నేడు వైట్ సాండ్సు అయుధ పరీక్ష స్థలముపై 85 మైళ్ల దూరము ప్రయాణగర్జనము గావించెను జర్మనుల రాకెట్ ప్రయోగ యంత్రములంటే పాల్గొనేట్లు పెద్దదైన యంత్రమును ప్రయోగించి పరిశీలనలను పరిశీలించుటయే ఈ రాకెట్ ప్రయోగ లక్ష్యమని అయుధ పరీక్షాస్థలాధికారి కర్నల్ ఎడ్డీ గారు చెప్పిరి

మారువేషంలోవున్న పాకిస్థాన్ ముస్లిం అరెస్టు

లూధియానా, సెప్టెంబరు 1. పిక్కూపూదిరిగా మారువేషం వేసుకొని సంచరిస్తున్న ఘులాం రసూల్ అనే పాకిస్థానీ ముస్లిమును పోలీసులు నేడు అరెస్టు చేశారు. ఇతడి నివాస స్థలం ముల్తాన్ పట్టణం.

మనస్వార్ రైల్వే స్టేషను ఉద్యోగులకు శిక్షలు

జలంధర్, సెప్టెంబరు 1. అమృతసర్ సమీపంలోని మజ్వాన్ స్టేషనకు చెందిన అసిస్టెంటు స్టేషనుమాస్టరు మదన్‌లాలుకూ పాయింట్సుమన్ సీతారాం, స్థానిక పోలీసుటెలిగ్రాఫ్ కార్యాలయం 101వ నెంబరు గ్రామంచెరిగూడు నెలలు కఠినశిక్ష, మూడేసి వందలరూపాయల జరిమానా విధించారు

స్టేషనులోనుంచి గుడ్సుబండి పూర్తిగా పల్టీకొట్టి పూర్వమే ముద్దాయిలు స్టేషనులోకి వారెంజను బండిని రానిచ్చారని అభియోగం బండిని రానిచ్చారని అభియోగించబడింది

వారెంజను బండి డ్రైవరు ప్రేమ్ నేడు గాని గుడ్సుబండి వాగనుఒకటి దెబ్బతిన్నది గుడ్సుబండిగార్డు విడిచిపుచ్చబడ్డాడు

కార్మిక గృహనిర్మాణ పథకాలు, జగ్జీవన్‌రాం వివరణ

భాగ్యనగరం, సెప్టెంబర్ 1: భారత ప్రభుత్వం కార్మికగృహ నిర్మాణ పథకాలను రద్దు చేయుటానికి కారణం కట్టిన ఇళ్ళలో ఎక్కువ భాగం ఖాళీగా ఉండటమేనని కేంద్ర కార్మిక మంత్రి జగ్జీవన్‌రాం నేడిక్కడ జోస్యగనని కార్మిక శ్రేయోనిధి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పుకొచ్చారు.

"జాస్తగని కార్మికులలో సంకటిన రెండుగదులఇళ్లు 1600 లలోనూ చాలాభాగం ఖాళీగానే ఉన్నవి కిటికీ కట్టడానికి 56 లక్షలు అయింది కెలకు 8 రూపాయలు అద్దెకు పెట్టగా వాటిలో 150 ఇళ్లుమాత్రమే నిండినవి. అందువల్ల అటువంటి ఇళ్ళను 50 శాతం కట్టాలని పథకాలు వదులుకోబడినవి మిగిలిన ఇళ్లలోకి కార్మికులు వచ్చేటట్లయితే అద్దెను కెలకు రెండు రూపాయలకు తగ్గించటానికి సిద్ధంగా ఉన్నాము" అని ఆయన వివరించారు

కొత్తసినిమాహాలు ప్రారంభోత్సవం

హామర్లకోట - పెద్దాపురం సోమరాజా టాకీస్ ప్రొప్రయిటర్లు నుప్పన చివరకయ్య గారు వారి పోదాలు యీ గ్రామంలో అధునాతన పరికరములతో ఒక సినిమాహాలు కట్టించారు. దానికి "శ్రీ వీరాంజనేయ" అని పేరుపెట్టారు. హైకోర్టు న్యాయమూర్తి పి. చంద్రారెడ్డి గారు ఆగస్టు 27 న దానికి ప్రారంభోత్సవము చేశారు.

మోటారు కార్మికులకు సీతారాంనాయుడు హితవు

కృష్ణాజిల్లా సభలో ప్రసంగం

బందరు, ఆగస్టు 80 తెలివాడ వాస్తవ్యుడు రాంపిళ్ళ వయ్యగారు అప్పలస్వామిగారి అధ్యక్షతను కృష్ణాజిల్లా మోటారు వర్కర్ల సమావేశం బుట్టాయపేట హాలులో నిన్న రాత్రి జరిగెను ముదాసురావు మోటారు వర్కర్ల ఫెడరేషన్ అధ్యక్షుడు యం సీతారాం నాయుడుగారు ఉపన్యసించుచూ, మోటారు వర్కర్లు ట్రాఫిక్ రూల్సును, మోటారు పర్మిట్ రూల్సును ఖచ్చితముగా అమలుచేయు వంటి వరకు వర్కర్లకు మోక్షము లేదనిరి వర్కర్లు ఏ పరిస్థితులలోను ఓవరులోడ్ చేయరాదని హెచ్చరించిరి వర్కర్లు ప్రయాణీకుల పట్ల గౌరవ మర్యాదలతో ప్రవర్తించవలెనని ప్రజాబాహుళ్యపు మన్ననల పొందజాలరని మనిరి మహాత్ముని పత్యహింసామార్గముల వలంబించి ప్రభుత్వమునకు సర్వతోముఖముగ తోడ్పడవలెనని హెచ్చరించిరి

సోషలిస్టుల సభ

హిందూపురం పంచాయతీ అధ్యక్షుడు, లంకపల్లి వెంకట్రామయ్య అధ్యక్షతను బందరు సోషలిస్టులు కొలనిగూడెం అంజనేయస్వామి ఆలయంలో సమావేశమైరి పి. లక్ష్మీనారాయణగారు ఆహారపదార్థాల స్వాతంత్ర్యపు ఉపన్యసించుచూ ప్రస్తుతము వారం రోజులకిమ్మట మన్న నియ్యం కాలుకు రోజులకైన చాలడం లేదనిరి మితకాలములు వారిని సంఘాలుగా ఏర్పడి ఫీల్డు లేబరు అర్బిట్రేషనులో చేరవలెనని హెచ్చరించిరి మదరాసు ప్రభుత్వమువారి బంజరుభూముల పంపకపు విధానము సక్రమముగా లేదనీ, భూమిలేని వారందరూ భూమి పంపకముకొరకు ఆందోళన చేయాలనిరి

అశోకచక్రం విశిష్టత

పెద్దాడ రామస్వామిగారి ప్రసంగం

కాకినాడ, ఆగస్టు 80: పెద్దాడ రామస్వామిగారు తమ అధ్యక్షతను నిన్న నిక్కడ జరిగిన బహిరంగసభలో జాతీయ పతాక చరిత్ర సంక్షిప్తముగా చెప్పి, ప్రస్తుత స్వరూపం నిశ్చితము వల్లడిస్తూ ఉపన్యసించిరి ఆర్యుల ఉన్నతాదర్శాలను వల్లడిచేసేందుకే ఆశోక చక్రము, త్రివర్ణరిందబడినది పెర్షియనులు, అస్సీరియనులు, తుర్కిస్థానులు, గ్రీకులు ఉన్నతి భావాలనుకూడా యీచక్రము చాటుచు జాతీయపతాకను పవిత్ర చిహ్నంగా ఉపయోగపడుచుకోవలెన

కోపల్లె శివకామేశ్వరరావుగారు, శాస్త్రి మతిము, ఆశోకునికంటె హర్షుడుయీధర్మచక్రము ప్రాచీనమైన దినియు, బ్రాహ్మణులులోనూ ఉపనిషత్తులలోనూదినినిగురించి ఉదాహరింపబడినదనియు, దాని 24 ఊచలు గాయత్రి అర్థమునకు సంబంధించి యున్నవనియు చెప్పి అధ్యాత్మిక జీవితంలో మూడు ఘటాలకు సంబంధించిన పతాకం మూడు రంగులూనని స్పష్టీకరించి పతాకదర్శం, ధర్మము రెండు కూడ బ్రహ్మాతోటి ఐక్యమయ్యేవే అనిరి.

మార్టేరులో హిందీ మహాసభ

మార్టేరులో, ఆగస్టు 30 తిరుగుతాలూకా మార్టేరు గ్రామములో 29 వ తేదీ సాయంత్రం హిందీ ప్రేమీమండలివారి ఆధిపత్యమున రాజభాష 'హిందీ' అవశ్యకతను గురించి, దానిపట మద్రాసు ప్రభుత్వము చూపుచున్న వైఖరి గురించి చాగంటి సోమేశ్వర రావుగారి అధ్యక్షతన సభ జరిగెను

ప్రభుత్వము కళాశాలల్లో భారతరాజ భాష హిందీని బలవంతంగా నిర్బంధించుట మద్రాసు శాస్త్రులూ జరుగుచున్న హిందీ ప్రచారోద్యమానికి తీవ్రమని అవకాశము కలుగకేయు చున్నదని, అది రాజ్యాంగ పరిషత్తు తీర్మానానికి వ్యతిరేకమని, కొందటి ఘోరసుండి స్కూలు ఫైనలువరకు హిందీని నిర్బంధపరచు విషయముగాజేసి వారమునకు ప్రతి క్లాసుకు కనీసము నాలుగుపీరియడ్లు హిందీబోధనకు ప్రత్యేకింప వలెనని ప్రభుత్వము కోరుదూతీర్మానమును చేసి దానిని గ్రామస్థుల సంతకములతో రాష్ట్ర విద్యామంత్రి, భారతవిద్యామంత్రి గార్లకు, దానికి సంబంధించిన తదితర అధికారులకు పంపుటకు తీర్మానింపబడెను. (స్వ వి)

పంచాయితీ కోర్టు ఎన్నికలలో తగాదాలు ఎన్నికల రద్దు

విజయనగరం, ఆగస్టు 30 శ్రీరాం పంచాయితీ కోర్టు ఎన్నికలలో గెలిచినవారూ, ఓటమిచెందిన వారూ వివాదపడి కోర్టు కెక్కగా ఫలితంగా ఆ ఎన్నికలు రద్దు అయాయి. 1949 ఆగస్టు 24-వ అప్పటి ఆర్. డి ఓ జాగోజీ రావు గారి అధ్యక్షతన జరిగిన పంచాయితీ కోర్టు ఎన్నికలలో పిళ్ళా రంగనాయకులూ, మరి 11 గురు పర్యుయా ఎన్నికోబడ్డారు ఆ ఎన్నికలలో ఓటమి చెందిన వొమ్మి అప్పలస్వామి, మరి 4 గురు అభ్యర్థులు కలసి ఎన్నికలఅక్రమంగా జరిగాయని పంచాయితీకోర్టు ఎలక్షన్ రూల్సు 18 (ఎ) క్రింద కోర్టులో కేసు వేశారు. ఎన్నికలలో ఓటర్లుకాని ఇతర గ్రామాలవారు ఆ కేసులు పాల్గొన్నారని, ఎన్నికలు స్థానిక కాపీదారు అధ్యక్షతన జరుగక పక్షపాతమనీ, ఆర్ డి ఓ జాగోజీ గారి అధ్యక్షతన ఎన్నికలు రద్దు చేయవలెనని అర్జీ దాఖలు కావించిరి దీనిపై విచారణ జరిపి లోగడ జరిగిన పంచాయితీకోర్టు ఎన్నికలు చెల్లకోరని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్ తిరుమలరావు గారు వేసిన తీర్పు చెప్పారు కాపులు తరఫున గుండాల బదరీ నారాయణమూర్తి, ప్రతివాదుల తరఫున ఉదయగిరి వీరాంధ్రస్వామిగారు వాదించారు. (స్వ వి.)

నర్సరావుపేటలో క్రి. లా. ఆ. చట్టంక్రింద అరెస్టులు

2 నెలల తర్వాత జామీనుపై విడుదల

నర్సరావుపేట, ఆగస్టు 31: స్థానిక పోలీసువారు యీ పట్టణ వాస్తవ్యులు వెంకటేశ్వర్లు (పచారీ వర్తకుడు), యస్ మస్తాన్ (మోటార్ డ్రైవరు), యస్ కోటేశ్వరరావు (దర్జీ), యస్ రామయ్య (భూస్వాము), యస్ రామచంద్రారెడ్డి, శ్రీ రాములుగార్లను క్రిమినల్ లా అమెండుమెంటు 17 (1) సెక్షన్ క్రింద కుట్రకు 2 మాసములక్రితము అరెస్టుచేసిరి వారిని ఈ వారములో జామీనుమీద విడుదలచేసిరి వారిపై పోలీసువారు క్రిమినల్ కేసులు కొద్దికాలములో పెట్టగలరని తెలియుచున్నది.

వే. జా సంఘ తీర్మానాలు

ఇటీవల ఇక్కడ జరిగిన గుంటూరు జిల్లా వెనకబడిన జాతుల ప్రథమ మహాసభలో ఈ దిగువ ముఖ్య తీర్మానములు చేసిరి:

కమ్యూనల్ జీ ఓ ను ప్రభుత్వము వారు యేదోవిధముగా అమలుపరుగుచుచున్నవి వెనకబడిన జాతులకు కొన్నిచోటులయందును, జాతీయ సంస్థలయందును యెక్కువ ప్రాతినిధ్యము యివ్వవలెను. ఆహారములపై కంట్రోళ్లను తొలగించవలెను. వెనకబడిన జాతులకు బహుముందిని పోటర్లు జాబితాలో చేర్చలేగు కావున వారందరి పేర్లను జాబితాలో చర్చువరకు యెన్నికలు నిలుపవలెను.

రాబోవు సంవత్సరమునకు టి వి కోటేశ్వర రావుగారు అధ్యక్షులుగ, ఎ ఆదివారాయణగారు కార్యదర్శిగ, మరికొందరు కార్యవర్గ సభ్యులు గ యెన్నుకొనబడిరి

నర్సారావుపేట తాలూకా వెనకబడిన జాతుల సంఘమునకు టి కోటేశ్వరరావుగారు అధ్యక్షులుగ, టి వెంకటప్పయ్య ఉపాధ్యక్షులుగ, కె. కోటివీరయ్యగారు కార్యదర్శిగ యెన్నుకొనబడిరి

బందరులో 5 గురు కర్నూలుజిల్లావారి అరెస్టు

బందరు, ఆగస్టు 30 కర్నూలుజిల్లాకు చెందిన 5 గురు వ్యక్తులవారు ఈవూరిలో అనుమానపరిస్థితులలో తిరుగుచుండగా, బందరు రాబర్టుపేట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు కృష్ణమూర్తి రాయుడుగారు వారిని అరెస్టు చేసిరి. వారుచెప్పిన ప్రకారం చోరీచేసిన బాపకు రెండుబంగారు గొలుసులు యిచ్చుటకు మచిలీపట్టణ రత్నపుల అమ్మవలసినది స్వాధీనము చేసుకొనిరి. (స్వ వి)

తప్పుడుత్రాసు వాడినందుకు 25 రూ జుల్మానా

జగ్గయ్యపేట, ఆగస్టు 28 ముసిగాల కాపురస్థుడుకుక్కడపు పర్వతరాయనవాడిన త్రాసులో ఒకరులు నేడా వున్నందుకు జగ్గయ్యపేట సబ్ - మేజిస్ట్రేటుగారు 25 రూ జరిమానా వేశారు పాలలోనీళ్లు కలిపినందుకు జయంతిపురం కాపురస్తులు అవుల వీరమ్మకు 45/రూ రాయయ్యకు 30 రూ మేజిస్ట్రేటు గారు జరిమానా వేశారు. (స్వ వి)

మద్యనిషేధనేరాలు: శిక్షలు

బందరులో

బందరు, ఆగస్టు 30 దొంగసారాకాచినందుకు ప్రాహిబిషన్ చట్టంక్రింద బందరు వాస్తవ్యుడు మన్నెవీరయ్యకు, పామర్రు అడిషనల్ సెకండుక్లాసు మేజిస్ట్రేటుగారు 2 మాసాల కఠిన శిక్ష విధించారు చామర్రు కోట పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ బాయనందరావుగారు ఆవూరి ప్రాహిబిషనుగార్లు పడాల నరసింహారావు పడాలు అనబడు యీనెల 16 తేదీని అరెస్టు చేశారు. (స్వ వి.)

పేటూరి ప్రభాకరశాస్త్రిగారి సంతాప సభలు

రాజమండ్రి సంకీర్తనాచార్యుని పరిషద్వర్యులు శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు

"శ్రీ పేటూరి ప్రభాకర శాస్త్రిగారి మరణ వార్త విని నిర్నిరోధుడ నయిపోయాను మనకంటికి పండితులు వ్యాగ, గారి అంతిటి దరిద్రపరిశోధకులు లేగ అంతిటి రచయితలున్నారు గాని అంతిటి కవులు బహుతక్కువ. అంతటి ఉత్సాహవంతులున్నారు గాని, అంతి పరిశ్రమ చేసినవారు మరితక్కువ శ్రీ చెళ్లపిళ్ళ వెంకటశాస్త్రి గారూ, శ్రీ జువంచి శేషాద్రి శర్మగారూ మరణ పదించిన తొద్ది కాలానికే ప్రభాకరశాస్త్రి గారున్నూ పరమపదించడం మనజాతి దౌర్భాగ్యం చరిత్ర నిర్మించిన పండిత కవులు పరిమ పడిస్తున్నారు, మళ్ళీ అలాంటివారు తయారుకావడంమాత్రం కనబడదు శాస్త్రులనిపించుకుంటున్నవారూ, యువకులూ స్థిరించవలసిన విషయం యిది ప్రభాకరశాస్త్రిగారు బహుముఖ్యులు. వారి అకాలమృతికి విచారిస్తూనే వారికి పాయుష్యాన్ని ప్రసాదించమని ఈశ్వరుణ్ణి ప్రార్థిస్తున్నాను"

కాకినాడ

30-వ తేది సాయంత్రం "యువసాహితి" యూనియన్ స్థానిక స్వర్గీయ పేటూరిప్రభాకర శాస్త్రిగారి సంతాపసభ జరిగినది నిడదవోలు మృత్యుంజయరావుగారు అధ్యక్షత వహించారు. వాణీదేవి శ్రీ బోగిపంతులు, టి వి శివరావు, శోభన సత్యనారాయణ మూర్తి, పి. యస్ పి దీక్షితులుగారలు సభలో మాట్లాడుతూ శ్రీ శాస్త్రిగారిరచనలు, భాషా విశారదునికి పాపితీపు పుట్టుకలు, ప్రసిద్ధ పండితులు, యువకులు ఆయనను ఆదరంగా పెటుకొని మన అజ్ఞాత సాహిత్యమును బయటపరుతికి ప్రయత్నమునకు మాపబలెనని ఉపన్యాసములు జరిగాయి

వాల్తేరు

పేటూరి ప్రభాకరశాస్త్రిగారు స్వర్గస్థులైనట్లు తెలిసినవెంటనే నిర్వహకులు పరిషత్ ఆంధ్రభాషా సమితి యాజమాన్యమున 31 వ తేదీనాడు స్మారక సభ జరుపబడినది దువ్వూరి వెంకటరమణశాస్త్రిగారు ప్రభాకర శాస్త్రిగారి జీవితము, వారి ప్రతిభామూర్తి మాట్లాడిరి. శాస్త్రిగారి మరణమునకు సంతాపమునుతెలిపుచు తీర్మానము ఆమోదించి తరవాత కార్యదర్శి పైడి నుట్టి వెంకట సత్యనారాయణమూర్తి గారు సంతాప తీర్మానమును, సభికులు ఏకగ్రీవముగా తీర్మానమునకు సమ్మతించిరి

మునుగంటి వెంకటరావు గారికి 'గాయక సమ్రాట్' బిరుదు

కాకినాడ, ఆగస్టు 30: సంగీతవిద్వాంసులు మునుగంటి వెంకట్రావు పంతులు గారికి ఈవూరిపౌరులు సువర్ణఘంటాలంకారం 'గాయక సమ్రాట్' బిరుదము ప్రదానము చేసిరి గాయకసార్వభౌమ పాలపల్లి రామకృష్ణయ్య పంతులు గారు అధ్యక్షులవహించిరి అధ్యక్షుడు వెంకట్రావు పంతులు గారిని సమ్మానించుటకు మన జాతిమొత్తమునకే గౌరవప్రదమనియు, సాంప్రదాయ సంగీతమును భావస్ఫూర్తిగా, అతి మనోరంజకముగా ప్రదర్శన చేయగలుగుటలో విద్వాంసులనియు, తండ్రి శ్రీ రాములు పంతులుగారు స్థాపించిన పాఠశాలయు జయప్రదముగా నిర్వహించుచు తమ వంశకులను స్వంత ఆస్తిలోనుంచి ఏర్పాటుగావించి, తమ జీవితమును అంకితము చేసుకొనిన ధన్యులనియు నుడివిరి.

సమ్మట పంతులు గారు సువర్ణ ఘంటాలంకారమును వెంకట్రావుపంతులు గారి హస్తమున కలంకరించిరి తిరువాతి "గాయక సమ్రాట్" అను బిరుదమును ఒసగిరి అనేక పారసంగీత సంస్థలచే సమ్మాన పత్రములు, పెట్టుకుంటి కవులచే అభినందన పద్యములును పఠింపబడినవి.

వెంకట్రావు పంతులు గారు సమాధానమిచ్చుచు సమ్మానము తలపెట్టిన పౌరులకు జనులకు, సంస్థలకు తమ కృతజ్ఞతను వెల్లడించిరి తిరువాతి పాటకచేరి చేసిరి (స్వ వి)

మాగాపు సత్యానందరాయ కవికి సన్మానము

పెద్దాపురం, ఆగస్టు 30 స్థానిక పౌరసభ పరవారు ఆగస్టు 31 వ మాగాపు సత్యానందరాయకవికి సన్మానము చేసిరి. కోకిలపల్లి రామలింగాచారి గారు సభాధ్యక్షత వహించిరి. వేదుల సత్యనారాయణశాస్త్రిగారు ప్రారంభోపన్యాసము చేసిరి పద్మశ్రీ వంగరాయణగారు సంస్కృతాంధ్ర కవి పండిత కవులు పరిచయ పద్యరచనచేశారు "పంచవటి" పద్యకావ్యమును ఆంధ్ర పద్యకావ్యముగా అనువదించిరి అద్భుతదత అర్థరీతిని స్వాతంత్ర్యభావ ప్రకటనము గావించిరి. వీరు హిందీభాషలోని కొప్పు పదులను, నాటకములను కూడ కొన్నిటిని ఆంధ్రీకరించి యున్నారు యక్కల పీరరాజుగారు కవిగారిని పుష్పమాలాలంకృతులు చేసిరి కవిగారు తమ "పంచవటి" కావ్యాంధ్రానువాదపు కృతి పఠించిరి. జాతీయగడ్డ కింగ్ కోళ్ళేశ్వర్లు, భాగవతి గారిపాదం, దెళ్ల పిళ్ల సత్యనారాయణ, శ్రీనాథిట్ల విశ్వనాథశర్మ, బందారు తిమ్మయ్యగారు పందరిటి కావ్యానువాద విశిష్టతను సూచించిరి. అల్లంరాజు లక్ష్మీపతి, మద్దుకూపంతుల వేంకటపరమయ్యగార్లు "కవిపరిషత్ పద్యాలు" పఠించిరి కవిగారికి అర్జునాట పద్యములు బహుమానింపబడెను.

పత్తేనపల్లి

పత్తేనపల్లి తాలూకా ప్రతికారదయితల సంఘ కార్యవర్గ సమావేశము 31 వ తేది పాయంకాలము శ్రీ వీరయ్య చౌదరిగారి భవనములో కొప్పరావూరి రామలింగారి అధ్యక్షతన శ్రీ పంచ పగూ పేళ్లమీ పేటూరి ప్రభాకర శాస్త్రిగారి మరణమునకు సంతాపమును తెలియజేస్తూ వారి ఆత్మశాంతికి ప్రార్థన చేయబడినది పట్టణ కాంగ్రెస్ కార్యాలయ కొప్పరావూరి వెంకట్రామయ్య గారి కృతజ్ఞతాభివందనములతో సమావేశం ముగింపబడినది

పత్తేనపల్లి హైస్కూలులో ఉపాధ్యాయులు విద్యార్థులు, పేటూరి ప్రభాకర శాస్త్రిగారి ఆత్మశాంతికి తమ సంతాపమును తెలియజేసిరి ఫిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు శాస్త్రిగారి ఆంధ్రవాఙ్మయ సేవను కొనియాడిరి. (స్వ వి)

గుంటూరు

స్వర్గీయులైన పేటూరి ప్రభాకరశాస్త్రి గారి ఆత్మశాంతికి ప్రార్థనలు చేస్తూ గుంటూరు హిందూకళాశాల ప్రాచ్యభాషా పరిషత్తు వారి యాజమాన్యాన ఏకాదశప్యాంతులు హాలులో గొప్పసభ జరిగింది ఈ సభలో హిందూకళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు సభకు పిల్లలుమట్టి వంకట పాలుగంతిరావుగారు అధ్యక్షులు వహించారు పెద్దిభొట్ల రామచంద్రశాస్త్రి, వారి లాల సోమయాజులు, పీరుగంటి నీలకంఠశాస్త్రి, పాలపర్తి రామప్రసాదుగార్లు ఉపన్యసించారు. చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారిని కోల్పోయిన దుఃఖమునండి కోలుకోకముందే ఈ సుప్రసిద్ధ విద్వాంసుని కోల్పోయిన ఆంధ్రులు దురదృష్టవంతులనీ, యువకులు ఆయనను ఆదరంగా పెటుకొని మన అజ్ఞాత సాహిత్యమును బయటపరుతికి ప్రయత్నమునకు మాపబలెనని ఉపన్యాసములు జరిగాయి

తరువాత శాస్త్రిగారి కుటుంబమునకు సానుభూతి తెలుపుతూ, పరమేశ్వరుడు వారి ఆత్మకు శాంతి కొనసగాలనని ప్రార్థించారు.

పాలపర్తి రామప్రసాదుగారి వందనములతో సభ ముగిసింది (స్వ వి)

బందరు

మచ్చూరి కృష్ణరాయ జాట్యమండలి (కాపవేలి) పర్యుషణ 31 వ తేదీన సమావేశమై ప్రఖ్యాతి ఆంధ్రచారిత్రక పరిశోధకులూ కళా ప్రవర్తకులూ, లాఙ్మయులూ అయిన పేటూరి ప్రభాకరశాస్త్రిగారి నిర్యాణమునకు భాష్పాంజలి అర్పించారు శ్రీ శాస్త్రిగారి మృతితో తీరూ, తెన్నూ, లేని ఆంధ్రజాతికరంగనుపారి పరిశోధ లను అంగీకరించు భాగ్యము కోల్పోయినదని, శాస్త్రిగారి మరణము, ఆంధ్రజాతికరంగనుపకు తీరని లోటు అని తీర్మానము చేసిరి

మదనపల్లి

స్థానిక ధియసాఫికల్ హైస్కూలు ఆంధ్రసారస్వత పరిషత్తు యాజమాన్యమున 8 వ తేది సాయంత్రం పేటూరి ప్రభాకర శాస్త్రిగారి నిర్యాణము నకు సంతాపమును తెలిబుచ్చుటకై ఆంధ్ర శ్రేయోకర్మగారి అధ్యక్షత

ఈ యేటి ఉత్తమ చిత్రం
జీవితం
AVM వారి కానుక

కావలెను

గొప్పరకం అందమైన సచిత్ర మగు క్యాలెండర్లకు ఆర్డర్లను సంపాదించటానికి ఏజంట్లు కావాలి National Calendar Manufacturing Co Howrah.

అమ్మకము

ఆయిల్ ఇంజన్లు

బ్రిటన్‌లో రీకండిషన్ చేయబడి వరావరి దిగుమతి చేయబడినవి

లిస్టులు: 3½ హెచ్ పి & 5/6 హెచ్ పి

రకములు: 1 HR. 1 XHR. 1 YHR: 3 XME. 3 M (హారిజంటల్)

క్రాంక్: OE 117, HDE. 5,

క్లాక్‌స్టోన్: టైప్ O P H

పెట్టెలు: "S" టైప్

త్వరలో కన్‌సైన్‌మెంట్లు వచ్చుచున్నవి

మేము పార్వాడ్ ఆర్డర్లను అంగీకరించెదము

వివరములకు:

ఇండోలంకా ట్రేడర్సు,
38 లింగివెల్ట్ వీధి. పో. బా నం 1711
మదరాసు

సపత్ లోషన్

SAPAT LOTION

తామర, గజ్జి, ఎగ్జిమా మున్నగు చర్మవ్యాధులకు అమోఘమైనది. ప్రతి బోటి అమ్మబడును

SAPAT & CO
113, Cavel St (98)
BOMBAY 2

నెలకు రు 500/- సంపాదించండి
ఏజంట్లు కావలెను

మా ఫ్యాన్సీ తోలు షూటు కేసులు, హోల్డాల్సు, చెప్పులు, బూట్సులు, పొదరతులు అమ్ముటకు ప్రతిపట్టణంలోను నగరంలోను నెలకు రు 250/- తక్కువ కాదు వెంటనే ఏజంట్లు కావలెను. ఏజన్సీదారులకు, కాంట్రాక్టులకు వ్రాయండి.

WEST END TRADERS (A P M)
Post Box 839, KANPUR.

విజయ సింధూరము
రసాయన
స్లీహజ్వరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హిందూపురము-పురూరు

ముంగళగిరి చందాదార్లకు విజ్ఞప్తి

ముంగళగిరి (గుంటూరుజిల్లా)లో శ్రీ కాళంది వెంకటరత్నంగారు 1-9-50 నుండి న్యూస్ వెండరుగా లేరు గావున చందాదార్లు చందా పైకమును తిన్నగా ఆంధ్రపత్రిక కార్యాలయము (మద్రాసు)నకు పంపవలసినదిగా కోరుచున్నాము. మా చందాదార్లకు ఆంధ్రపత్రికలను ప్రతిదినము సకాలములో అందచేయుటకు ఏర్పాటులు చేయుడమైనది

మే నే జరు,
ఆంధ్రపత్రిక

ప్రకటన

వరంగలులో (సైదాం సంస్థానము) మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతిబాధ్యతపై విక్రయించుటకు శ్రీ కాకేశ్వరశాస్త్రిగారి స్థానే శ్రీ ఎం ఎస్ ఆచార్య గారిని 1-9-50 తేదీనుండి నియమించడమైనది

* * *

చీరాలలో (గుంటూరుజిల్లా)మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతిబాధ్యతపై విక్రయించుటకు శ్రీ కాకాళ్ళకృష్ణయ్యగారి స్థానే ఆరవపల్లి చిన కోటేశ్వరరావుగారిని 1-9-50 నుండి నియమించడమైనది

* * *

పైరలో (సైదాం సంస్థానం)మా ఆంధ్ర దైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతిబాధ్యతపై విక్రయించుటకు శ్రీ పోలా రాములుగారిని 1-9-50 నుండి నియమించడమైనది

మే నే జరు,
ఆంధ్రపత్రిక, మద్రాసు.

'గుంటూరు జిల్లా నుంచి ఇక ధాన్యం ఎగుమతి జరగదు'

జిల్లా ఆహారసంఘ సమావేశంలో కలెక్టరుగారి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, సెప్టెంబరు 1. ఈ జిల్లా ఆహారసంఘ సమావేశాన్ని జిల్లాకలెక్టరు ఎబి అరుల్ దాసుగారి అధ్యక్షతను జరిగింది. ప్రధానంగా కలెక్టరుగారు కామిమధ్య ఆహార మంత్రితో సవిపిన సంప్రదింపుల ఫలితంగా యిక ఆహారధాన్యములు మనజిల్లానుండి ఇతర జిల్లాలకు పంపనక్కర లేదనియు, దీనికి మంత్రిగారు అంగీకరించినారనియు తెలిపిరి దీనికి సభ్యులు సంతసము వెలిబుచ్చిరి యం ఎ నలాంగారు యిప్పటి ప్రాత్యూరు మెంటు విధానానికి బదులు ఇంకే విధానాన్నయినా జిల్లాకలెక్టరులు సూచించినట్లయితే ప్రభుత్వము క్షుణ్ణంగా పరిశీలిస్తుందనియు, అందువల్ల గ్రామాల్లో యిన్ని బస్తాల ధాన్యము కే దాని కన్న రెండు మూడు యకరాలుగల రైతులను వదలి వేసి, గ్రామానికి యిన్ని యకరాలలో పండే ధాన్యము అని అందవాటేస్తే సులభమా అని ఆలోచించవలసిందని కోరిరి కలెక్టరుగారు అధికారులకు యీ పద్ధతిపై లెక్కలు తయారు చేసి చూడవలయునని చెప్పి ఆ లెక్కలనుబట్టి, యీ పూరి సమావేశంలో ఆలోచించ వచ్చునని చెప్పిరి. మంతెన వెంకటరాజుగారు ప్రాత్యూరు మెంటు వుద్యోగులు కొన్నికొన్నిచోట్ల చాలాదారుణంగా వ్యవహరిస్తున్నారనియు, తమకుస్వయముగా అనేక విషయములు తెలుసునని యు, చిన్న కౌరు రయితులపట్ల పీడించి ధాన్యమువసూలు చేయుచున్నారుగాని, పెద్ద పెద్ద భూస్వాములు తిప్పించుక పోతున్నారని తెల్పి యీ విషయాన్ని సవరించి సక్రమంగా వ్యవహరించేట్లు చేయవలసిందని చెప్పిరి పది యకరములకన్న తక్కువున్న రయితును వదలి పెట్టే కొనుంటుందనిరి

తరువాత జిల్లాసప్లయి ఆఫీసరు జి సింహాద్రిగారు జిల్లాలో ఆహారపరిస్థితిని సింహావలోకనం చేస్తూ ఒక రిపార్టుచదివిరి సభవారు ఆ రిపోర్టునంగీకరించిరి. గుంటూరుజిల్లాకు నెలకు 4500 టన్నుల బియ్యం కావలెను. ఇప్పుడు మిల్లర్లు, హోలుసేలర్ల వద్దనున్న బియ్యాలు సుమారు నెలా పదిహేను రోజులకువస్తుంది. జిల్లానుండి యెగుమతికి నిర్ణయింపబడిన 40 702 టన్నులబియ్యం యిప్పటికప్పుడే 35758 టన్నులు యెగుమతి చేయబడెను అనగా ఈ జిల్లా లో ప్రాత్యూరు మెంటుకుగాను 30,000 టన్నుల బియ్యం నిర్ణయింపబడెను, అందుకుగాను ఆగస్టు 26 తేదీకి 70,082 టన్నులు ప్రాత్యూరయింది. తెనాలి తాలూకాలో ప్రాత్యూరుమెంటు చురుకుగా సాగింపబడుతున్నది దాని ఫలితంగా గతమాసంలో 2248 టన్నులు మాత్రమే ప్రాత్యూరుకాగా ఆగస్టు 26 కి 8,893 టన్నులు ప్రాత్యూరయిందని గోధుమస్టాకులు తృప్తికరంగా నేయున్నవి. కనుక యికనుండి 12 ఔన్సులలో 6 ఔన్సులు గోధుమ యిచ్చుటకు యిబ్బందేమియు లేదు అని అందులో తెలిపిరి గ్రామాల్లో కూడ కావాలంటే గోధుమ యిచ్చుటకు యిబ్బంది మియ లేదన్నారు.

వరదబాధానివారణ సంఘ సమావేశం

గుంటూరుజిల్లా వరదబాధ నివారణసంఘ సమావేశం నిన్న జిల్లాకలెక్టరుగారి అధ్యక్షతను జరిగింది. గత సమావేశాల్లో జిల్లాలో వరదవల్ల నష్టమయిన గ్రామాదులలో, తెనాలి తాలూకా పెదకొండూరులోను, ఒంగోలు తాలూకా రావివారిపాలెంలోను, గుంటూరు తాలూకా చేతిపూడిలోను ఆదర్శగ్రామనిర్మాణం జరుగుటను గూర్చి నివేదించబడిన అంశముపై చర్చ జరిగింది. ఈవిషయమై ఒంగోలు, బాపట్ల, తెనాలి తాలూకాలకు చెందిన డిప్యూటీ రిజిస్ట్రారుగారు, ఈ కాలనీల నిర్మాణానికిగాను మదరాసు క్షామనివారణ సంఘంవారిచ్చిన 8 లక్షల రూపాయాలుంన్నవనియు, యిప్పుడు ప్రస్తుతము తెనాలి తాలూకాలోని పెదకొండూరు గ్రామం విషయమై ప్లానులు తయారుచేసి ప్రభుత్వమునకు పంపబడినవనియు, ప్రభుత్వమువారు అంగీకరించినయెడల, కాబట్టి ఆ ప్రకారం పెదకొండూరు గ్రామంలో కార్యక్రమం జరిగిస్తుంటే, యితర గ్రామాల్లో కూడ అదే ప్రకారం కార్యక్రమం పూర్తిచేయవచ్చని సుబ్బిరి పెదకొండూరు 222 కుటుంబాలకు గృహములు నిర్మించవలె అందులో 48 కుటుంబములు కడు బీదకుటుంబములు. గృహమునకు రెండెంటా చొప్పున 20 యకరముల స్థలములో యీ ఆదర్శ కాలనీల నిర్మాణం జరుగవలయును ఇందులో గ్రామఅవసరములకు కొంత ఖాళీగా వుంచవలయును బీదకుటుంబములకు, యింటి స్థలము పుచితముగాను, కట్టుబడి ఖర్చులో సగం ఖర్చు పుచితంగాను, మిగతా సగం ప్రభుత్వమునుండి ఋణంగా యిచ్చి 20 సంవత్సరములలో సంవత్సర వాయిదా ప్రకారం అప్పు చెల్లించవలెను. అని తీర్మానింపబడింది ఇతర గృహముల విషయంలో, సహకారసంఘాలు లేర్పరచి కార్యక్రమం సాగించవలయునని తీర్మానింపబడింది.

"పశువులకైనా పనికిరాని బియ్యం"

ప్రొద్దుటూరులో ప్రజలకు ఇస్తున్నారని సోషలిస్టు నాయకుడు చక్రధర్ ఆరోపణ

ప్రొద్దుటూరు ఆగస్టు 31. భారత సోషలిస్టు పార్టీ నాయకుడు అయినంపూడి చక్రధర్ గారు ఆహార పరిస్థితి పరిశీలించే నిమిత్తం కడప జిల్లాలో పర్యటన చేస్తూ యీ పూరు 28 వ తేదీ రాత్రి వచ్చారు, మొన్న ఆదివారం యీ పటణంలోని హరిజనవాడలకు వెళ్లి వారు ఆహార పదార్థాలు ఎలా తెచ్చుకుంటున్నారో దర్యాప్తు చేశారు రేషన్ డిపోలకు వెళ్లి అక్కడి ప్రజలకిచ్చే బియ్యం చూశారు. దీనిలో కూడ కడప జిల్లా సోషలిస్టు పార్టీ నాయకులు డాక్టరు టి బి శ్రీనివాస రాఘవాచార్యులు, రత్నసభాపతి, బి యస్ ఆచార్య గార్లు కూడా వచ్చారు.

మొన్న సాయంకాలం బస్సుస్టాండులో ప్రొద్దుటూరు సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు, బి యస్ ఆచార్య గారి అధ్యక్షతతో బహిరంగసభ జరిగింది అధ్యక్షుడు చక్రధర్ గారిని సభికులకు పరిచయం చేశారు తరువాత అయినంపూడి చక్రధర్ గారు, మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వం పల్లెటేశంలో ఏర్పడిన అనర్థాలను వివరిస్తూ ఆయన ఇంకా ఇలా చెప్పారు. దేశంలో ఆహార కొరత లేదేర్పడు తుందని, బియ్యం బయిరా ఆహార పదార్థాలు సేకరించి ప్రజలు కష్టపడకుండా చేయవలసిందని 6 మాసములు నుంచి సోషలిస్టు పార్టీ ప్రభుత్వాన్ని అర్థిస్తూ ఉంది కాని ప్రభుత్వం ఏమీ చర్యతీసికోలేదు అన్నారు

"ఈ వూరిలోయిచ్చే బియ్యం పశువులు కూడా తినవు. పగం బియ్యము, మిగతా ఔన్సులు గోధుమలు, పిండిమైగా రాయిస్తారు ఈ పగం బియ్యమైనా అంతా మంచిదికాదు. హరిజన వాడలో శాంతియుండి లేదను కొన్నారులు నేను చూశాను. బాల్లో 7 వారాలనుంచి లేదనులు తీసికోటంలేదు ఇవి చెల్లవు ఇటువంటి బియ్యం సరఫరా చేయబడ్డని అందోళన చేయాలి ఇందుకు ప్రజానీకం సహకారంచేసి యిట్టి అక్రమాలు జరగకుండా చూడాలి" అని కూడా చక్రధర్ అన్నారు (స్వ వి)

పిఠాపురం తాలూకాలో బియ్యం కొరత

ప్రభుత్వ ప్రకటన

మదరాసు, ఆగస్టు 31: తూర్పుగోదావరి జిల్లాలో పిఠాపురం తాలూకాయందు 40 గ్రామాలలో ఆహారంలేక ప్రజలు మాడిపోతున్నారని, కొందరు అకలితో చనిపోయారని కొన్ని పత్రికలలో పడిన వార్తల నమసరించి, జిల్లాకలెక్టరు విచారించగా, అనాట తిండిగింజలు కొరతలేనేలేవని, కొరత గూర్చిపడిన వార్తలను, రెండురేషను దుకాణాలు తొలగించి, తనవి రెండుదుకాణాలు పెట్టింద ప్రయత్నించుచున్న ముమ్మిడివరం గ్రామనివాసి ఒకవ్యక్తి కారకుడని, ప్రభుత్వం వారు ప్రకటించుచున్నారు. అకలి చావులవార్తలుకూడ కల్పితమే 60 సం॥ లకు పై బడిన వాడ కడు నిరోధవాలతోను, యింకొకడు వెర్రితో, చనిపోయిరని ప్రభుత్వంవారు తెల్పుచున్నారు. ప్రస్తుత పరిస్థితులలో యిట్టి కృత్రిమ వార్తలను ప్రభుత్వం వారెంతయు గర్హించుచున్నారు

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశము సెప్టెంబరు 6-వ విజయవాడలోని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం మేడమీద జరుగును.

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు ఎన్నికల న్యాయస్థానం కార్యాలయం సెప్టెంబరు 1-నుంచి బందరునుంచి గుడివాడలో గారీకంకర పురానికి మార్చబడినది.

పత్రికాప్రతినిధులకు ప్రవేశ నిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెం 2 కాంగ్రెసు అధ్యక్ష ఎన్నిక ఫలిత వర్తమానాన్ని తెలుసుకోవడానికి పత్రికా ప్రతినిధులు అనేకమంది నేడు ఏ, ఐ సి సి. కార్యాలయం భవనంచుట్టూ చేరారు నేడు జరిగే వోట్లలెక్కింపుకు ఇందులో ఏగెవరూ హాజరుకాకూడదని రిటర్నింగు అధికారి కళా వెంకట్రావుగారు అందరికీ సమర్యాదగా తెలుపలికి పంపివేశారు. పత్రికా ప్రతినిధులు హాజరుకావడానికి వ్యక్తిగతంగా తగినవిధమైన అభ్యంతరమూలేదనీ బలే అభ్యర్థనలు ఉభయులు (టాండన్, కృపలానీగారలు) చేటి లెక్కింపు సమయంలో పత్రికలవారిని రానివ్వవద్దని తెలిపి ఫోనుద్వారా తెదను కోరవలసిన్నట్లు దాన్ని పాటించవలసి వస్తున్నదనీ, వెంకట్రావుగారు విలేఖరులకు వచ్చు చెప్పారు.

నూజివీడు తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుని అరెస్టు

ముక్కొల్లుపాడు కొట్లాట సందర్భంలో మరి 4 గురు కూడా అరెస్టు

నూజివీడు, సెప్టెంబర్ 2. నూజివీడు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు పర్వతనేని వెంకటసుబ్బయ్యగారిని, మరి నలుగురిని గత సాయంత్రం నూజివీడు పోలీసులు అరెస్టుచేశారు. ముక్కొల్లుపాడు గ్రామంలో జరిగినదని చెప్పబడే కొట్లాట సందర్భంలో ఈ అరెస్టులు జరిగాయి

ఈ కొట్లాటలో ఆగ్రామంలోని పెద్ద రైతుల్లో ఒకరైన కలగర వెంకటసుబ్బారావుగారు, మరికొందరు గాయపడ్డారని, వారిని ఇక్కడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్సకు చేర్చారనీ తెలుస్తున్నది ఈవిషయంలో పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

తాలూకా, ఫిర్కాసప్లయి అధికార్లపై "సెర్చివారంటు"

కంభం ఆగస్టు 31: కంభం తాలూకా గన్నేపల్లి కొప్పురస్తుడు పెరుమాల వెంకట్రామయ్య, మార్కాపురం ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో తాలూకాసప్లయి అధికారి రామారావు, ఆయన వెంబడి ఉన్న గిద్దలూరు ఆర్థవీడు ఫిర్కాసప్లయి అధికార్లు, రంగనాయకులు, రామబ్రహ్మంగార్లమీద సెర్చివారంటుకు గాను పిటిషన్ దాఖలు చేసినారు పెనుపై అధికార్లు వెంకట్రామయ్య గారి యింట్లోకి ఆగస్టు 28 వ తారీఖు రాత్రి 10 గంటలకు బలవంతముగా ప్రవేశించి, పెట్టిలో వున్న పుస్తకములను, యితరవస్తువులను మూటగట్టుకొని వెళ్లిరట. వాది కోర్టులో దాఖలుచేసిన కొన్నపిర్యాదు ప్రకారం 30 తులాల బంగారం 8,200, రూపాయలు. మరియు విలువైన కాగితములు ఆ పెట్టెలో వున్నవని, వెంటనే తాలూకాసప్లయి అధికారికి సెర్చివారంటు యిప్పించవలసినదని కోర్టువారిని కోరెను. కోర్టువారు సెర్చివారంటుకు అనుజ్ఞయిచ్చుచు కంభం సబిన్స్పెక్టరు శ్రీకాశీపతి నాయుడు గారికి అధికారమిచ్చిరి (స్వ. వి)

గుంటూరుజిల్లా పొగాకు మార్కెటింగ్ కమిటీ ఎన్నికలు

సెప్టెంబరు 1 ఈ జిల్లా పొగాకుమార్కెటింగు కమిటీకి ఎన్నికలు గతనెల 28న జరిగినవి. నిన్న సాయంత్రం రిటర్నింగు ఆఫీసరు డి రామచంద్రరావు నాయుడుగారు ఫలితములను ప్రకటించిరి వ్యాపారస్థుల నియోజకవర్గమునకు జిల్లా కంతికి 8 స్థానములు. ఈ మూడు స్థానములకు కోటపాటి అప్పలదాసు, కల్లూరిపిరయ్య, గోపాల పిరరాఘవయ్య గార్లును, కలూరి పోమయ్య, బాదన వెంకటసుబ్బయ్య, కొవరుళ్ళ సత్యనారాయణ గారును వోటీచేసిరి. మొంటి ముగ్గురు గెలిచిరి ఉత్పత్తిదార్ల నియోజకవర్గమునకు గుంటూరు తాలూకా స్థానమునకు తీవ్రపోటీ జరిగినది అలూరి కోటయ్యగారు 175 ఓట్ల శేషంతో, రావుల సుబ్బారావుగారిని ఓడించిరి నత్తెనపల్లి పర్వరావుపేట స్థానములకు మేదర మిట్ల గోశయ్య, ముద్దన హనుమయ్య గార్లు వోటులేకుండా ఎన్నికైరి. బంగోలు స్థానమునకు ఎన్నికలు అవసరమయినవని తెలుస్తున్నది. గుంటూరు తాలూకా స్థానములకు మొదట్లో కోర్టులో ఎన్నికలు ప్రకటింపకుండా యిన్నంక్షమ తీసుకోబడి చివరకు, ఎన్నిక ఫలితముల ప్రకటింపబడబోవు సమయమునకు ఉపసంహరించుకో బడినది.

కాంగ్రెసు పంచాయితీ దారు అపహరణం

జమ్మలమడుగు తాలూకా కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

ప్రొద్దుటూరు, ఆగస్టు 31 జమ్మలమడుగు తాలూకా కాంగ్రెసు కార్యదర్శి యం దిబ్బారెడ్డిగారిల్లా ప్రకటిస్తున్నారు: ఈ తాలూకా ధన్నవాడ గ్రామకాపరస్థుడు, పదిరాల ప్రాథమిక కాంగ్రెసు పంచాయితీదారు అయిన చిలకల జానారాయణ అనే వ్యక్తిని ఆగస్టు 21 వ తేదీరాత్రి కొందరు రౌడీల నాయంలో దౌర్జన్య పూర్వకంగా లారీలోతీసుకొని పోయినట్లు అతని తమ్ముడు నడిపి జానారాయణ తాలూకా కాంగ్రెసుకు తెలియజేసినాడు ఈ విషయమై అతడు చిన్నకొత్తపల్లి పోలీసు స్టేషనులో వ్రాతమూలం రిపోర్టు యిచ్చినాడు జిల్లా సూపర్నింటెండెంటుగారికి కూడా రెండు సార్లు తంతియిచ్చినాడు. కాని యింతవరకు పోలీసువారు యేలాటి చర్య తీసుకొనలేదు యిప్పటికైనా అధికారులు సత్వర చర్య తీసికొనవలెనని విజ్ఞప్తి చేయుచున్నాను.

రొద్దం ఫిర్కాలో అతివృష్టి

2, 3 లక్షల రూ.ల నష్టం

అనంతపురం, ఆగస్టు 31 పెనుకొండ తాలూకా రొద్దం ఫిర్కాలో ఆగస్టు 24 రాత్రి 8 దుక్కుల వర్షమురిసింది. చెరువులు, కుంటలు, తెగినవి ఇండ్లుకూలి, పొలాలు చెడినవి గడ్డివాములు పశువులు, గొర్రెలు, ప్రవాహములో కొట్టుకొని పోయినట్లు వార్త సుమారు రెండు మూడు అడుగుల వర్షముండునని ఊహింపబడుచున్నది ఇండ్లుకట్టుకొనుటకు, పేద్యపు పశువులకు పశువులు కొనుటకు, ప్రభుత్వమువారు మరి ప్రజా సంఘములను ఆదుకొనవలెనని అర్థించుచున్నారు. రొద్దం ఫిర్కా కాంగ్రెసు అధ్యక్షుడు తన వివరములు పేర్కొంటూ 1180 ఎకరముల పొగుధూమి, 1800 ఎకరాల వీడుధూమి, 71 ఇండ్లు 63 గడ్డివాములు 7 ఎద్దుల బండ్లు, 57 కపిలజావులు, 250 గొర్రెలు, 6 చెరువులు, 10 కల దూపాయల విలువగల పరికరములు నష్టమైనవి.

గాంధీ అహింసామార్గ ప్రాశస్త్యం: ఆచార్య భన్సాలీ ఉద్బోధ

వరంగల్ జిల్లాగ్రామాల్లో పర్యటన

ఖమ్మంమెట్టు, సెప్టెంబరు 1: ఆచార్య భాన్సాలీ గారు ఆగస్టు 28 నుంచి సెప్టెంబరు 1 వరకు ఊటుకూరి నరసింహారావు, బొమ్మకంటి సత్యనారాయణ రావు, మామునూరి నాగభూషణరావు, కొలిపాక వెంకటకవన్, వెంకటరావు, తిరుమలరావు, జంగా నరసయ్య, పుష్పబిసిన్ గారలతో వరంగల్ జిల్లాలోని కర్లాల ప్రాంతమైన అడవిలోని దరిదాపు 20 గ్రామాలు కేపుమీద ఎడ్లబండ్లమీద, కాలినడకన పర్యటన గావించారు ప్రతిచోటా వేలకొలది ప్రజలు శ్రీభన్సాలీ గారి సందేశం వినుటకు వచ్చారు.

కల్లూరు, పత్‌పల్లి, కాకర్ల, రుద్రాక్షపల్లి, కొర్లగూడెం, లంకపల్లి, పెనుబల్లి, లింగగూడెం, అయ్యవపల్లి. కుండ్రుగొండి, కొత్తగూడెం, వైరా, ముష్టిపల్లి గ్రామాలలో పెద్ద పెద్ద బహిరంగ సభలు జరిగినవి.

శ్రీభన్సాలీ గారు తాము చూచినది విన్నది రికార్డు చేయుచున్నారని, శ్రీంది పంచకం తెలంగాణా కల్లోల ప్రాంతీయులకు ఉపన్యాసాల ద్వారా ఇచ్చారు. ఈ నాడు మనఎదుట మూడు మార్గములు కనుపించుచున్నవి మొంటి మార్గము మహాత్మా గాంధీ గారు చూపించిన అహింసా మార్గము. అనగా ఇతరులను చంపకుండా, ఇతరులు మనలను హింసించ వచ్చినప్పుడు వీరికి బాధ్యులకు పరుగెత్తి పోకుండా మనకు మనమే ప్రాణత్యాగాలకు సిద్ధపడుట. ఇది వీరులు నడచే మార్గము ఈ మార్గంలో నడచేవారు ఇతరులను హింసింపరు ఎవరైనా చంపటానికి వచ్చినప్పుడు వచ్చి పోరూ వుంటారు. రెండవమార్గం హింసతో కూడుకున్నది తిమను చంపటానికి ఇతరులుతిలపడినప్పుడు వారల నెదిరించే మార్గము. ఈ మార్గమున నడచువారు మిన్నువిరిగి మీదపడినను బొందిలో ప్రాణాలున్నంత వరకూ, ఇతరులు తిమపై చేసే హింసను ప్రతిఘటిస్తూ వుంటారు. ఇక మిగిలినది మూడవ మార్గం ఇదిపారిపోయేది పై మూడు మార్గాలలో మొదటి మార్గాన్నే మహాత్మా గాంధీ గారు మనకు చూపించారు అందుకు కారణం రెండవమార్గం హింసతో కూడుకొని వుండటమే మూడవ మార్గాన్ని గురించి కలలో కూడా ఎవ్వరూ ఆలోచించ కూడదు మహాత్మా గాంధీ గారి సిద్ధాంతములపై అచల విశ్వాసముతో నిలువ బడటం మన అందరిధర్మం

మనలో ఇటువంటి శక్తి, ఆత్మవిశ్వాసం, స్థితి ప్రజ్ఞ లేనప్పుడు రెండవ మార్గమే శరణ్యము. అన్నిటి కంటే మొదటి మార్గమే సర్వోత్తమ మైనది.

రైలుమార్గ విధ్వంసానికి ప్రయత్నం

కారేపల్లి సింగరేణిమధ్య సంఘటన

సికింద్రాబాద్ సెప్టెంబరు 2. వరంగల్ జిల్లాలో సింగరేణి, కారేపల్లి మధ్యగల నెల 24 రైలుమార్గాన్ని విధ్వంసం చేయటానికి ప్రయత్నం జరిగిందని తెలియవచ్చింది. ఇది పశాలంలో కనుగొనబడటంవల్ల ప్రమాదమే మీ సంభవించలేదు. రైల్వేపోలీసులు అధికార్లు అక్కడకు వెళ్లి మాకాలు ఇంతవరకు ఎవరూ అరెస్టుచేయబడలేదు రైల్వే పోలీసుల దర్యాప్తు జరుగుతున్నది.

ఇద్దరు రైతులహత్య

వరంగల్ జిల్లా అరేకుంటాం గ్రామరైతులు, పట్టే అప్పయ్య, కోటయ్య అనువారు గత నెల 18 వ దుండగులచే హత్యచేయబడినారని వార్తవచ్చింది. ప్రభుత్వాధికార్లు అక్కడకు వెళ్లి పరిస్థితులు పరిశీలించివచ్చారు

హైదరాబాద్‌లో గృహనిర్మాణ ప్రణాళికలకే ఇనుము సిమెంటు సప్లయి

సికింద్రాబాద్ సెప్టెంబరు 1: పెద్దపెద్ద భవనాల నిర్మాణానికి, సినిమాహాలు వంటకట్టడములకు తిరిగి ప్రకటన జరుగువరకు ఇనుము గాని, సిమెంటుగాని యివ్వబడదని నేడు తెలియజేయబడింది. గృహనిర్మాణ ప్రణాళికలకు, ముఖ్యంగా మధ్యతరగతి గృహములకు ప్రాధాన్యం యివ్వబడుతుంది. నివాసము, పూరుగుండే భవనాలకు ద్వితీయ ప్రాధాన్యమివ్వబడుతుంది. ఇనుము, సిమెంటు యిచ్చే భూప్రమాణం 800 చదరపు అడుగులకు మించియుండరాదు.

వరంగల్‌లో సోషలిసుల అరెస్టు

వరంగల్, సెప్టెంబర్ 1: సింగారాం, నారాయణ, గోపర్సన్, అయిలయ్య, అనే సోషలిసు కార్యకర్తలను, మరి ముగ్గురను, నేడు పోలీసులు అరెస్టుచేశారు నగరంలో అమలులోనున్న 144 వ సెక్షన్ ధిక్కరిస్తూ ముగ్గురు ముగ్గురుగా, వీరు ప్రదర్శనలు జరుపుటవలన యీ అరెస్టులు జరిగినవి. 'పోషిస్టుపార్టీ జిందాబాద్', "ఎక్కువ బియ్యం కావాలంటూ" వీరు నినాదాలు చేశారు.

పెట్రోలు రేషనింగు

మైసూరు, బొంబాయిలలో మాదిరిగానే హైదరాబాద్ సంస్థానంలోకూడ పెట్రోలు రేషనింగు సెప్టెంబరు 1 నుండి రద్దుచేయబడుతుందా అని అడుగగా ప్రభుత్వ ఉన్నతాధికార ప్రతినిధి ఒకరు కేంద్రప్రభుత్వం నుండి యింతవరకు యీవిషయంలో ఎట్టి ఉత్తరవులు రాలేదన్నారు.

ప్రకటన

సెప్టెంబరు 4 వ తేది సోమవారం కృష్ణాష్టమి యగుటచే మా కార్యాలయమునకు సెలవు, అందువల్ల రేపు తేదీగల పత్రిక అనుబంధముగా వెలువడును.

మే నే జరు.

ఒరిస్సాలో మీ ప్రకటనలు

ఒరిస్సాలో మీ ప్రకటనలకు మాతో సంప్రదించండి.
ఒరిస్సా ప్రెస్ & పబ్లిసిటీ స్వీకేస్,
కటక్ 1.

మీ చర్మమునకు సరియైన రక్షణ

NEEM SOAP
A MEDICINAL TOILET SOAP

క్రిములతో కూడిన దుమ్ము, దహించుకొనిపోవు వేడి, మీ చర్మమునకు శత్రువులు. బోసపొ వేప సబ్బుతో మీ చర్మమునకు సరియైన రక్షణ యివ్వండి ఇది పొవడ గుణముగల సబ్బు. మీ చర్మమును మృదువుగాను అందముగాను వుంచి, ఈ రోజుల్లో అతిసాధారణమైన పగుళ్ల జబ్బులు రాకుండ చేయును.

నీం(వేప)
పొవడ గుణము గల
టాయిలెట్ సబ్బు

బాంబే సోప్ ఫ్యాక్టరీ, బొంబాయి
స్థాపితము 1904.
ఏజంట్లు: బైహిందీ ఏజన్సీస్, 3/9, వంతడుపేట. తి. టి. మదరాసు.
NAS. 492

మీరు మెక్లీన్‌తో నేడు పళ్లు తోముకున్నారా?

"నేను పళ్లతరబడిని మెక్లీన్స్ వాడుతున్నాను నా నిత్యకృత్యాలు దీని తోనే ప్రారంభిస్తున్నవి"

వోటిని పరిమళరహిత మొనర్చి దుర్వాసనను నివారిస్తుంది
అమ్లాలను విరిచివేసి మీ ఇనుగుళ్లను సంరక్షిస్తుంది
పళ్లమీది మరకలను తొలగింది వాటిని ధవళతర మొనర్చుతుంది

అనుకరింపశక్యంకాని ప్రత్యేక సూత్రం, ప్రకారం తయారైన "మెక్లీన్స్ టూత్ పేస్టు" జగద్విఖ్యాతి గాంచినది దీని కాశగాలు అది నిత్యపరిశుభ్రమైనది కంటిమీది మరకలు తొలగించుటలోను, నోటిని శుభ్రపరచుటలోను శక్తివంతంగా పనిచేస్తుంది. వాడినపుడు అమ్లధారమైనది, పరిమళభరితమైనది.

కోట్లకొలది ప్రజలు అలవాటుగా నిత్యం మెక్లీన్స్‌తో దంతధావనచేస్తూ తమ నిత్యకృత్యాలను ప్రారంభిస్తున్నారు.

నేడే మెక్లీన్స్ వాడండి

MACLEANS PEROXIDE TOOTH PASTE

Edited, Printed & Published by S Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras